2-8Pg1exHMNWJQE Final.qxd:2-8Pg1exHMNWJQE Final.qxd 01/01/01 7:50 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM



ఒలింపిక్స్‌లో మూడో కాంస్యం ఆట లో

గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Ongole, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

2-8-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 184 పేజీలు: 12 వెల: 6.50

## ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు 'సుప్రీం' ఓకే



### ఉపకులాల వర్గీకరణ రాష్ట్రాలే చేసుకోవచ్చన్న ధర్మాసనం

### ఏడుగురు సభ్యుల ధర్మాసనంలో ఆరుగురు జడ్జిల మెజార్టీ తీర్పు

### రాజ్యాంగ విరుద్ధమని వ్యతిరేకించిన జస్టిస్ బేలా త్రివేది

**న్యూఢిల్లీ,ఆగస్టు 1:** ఎస్సీ,ఎస్టీ వర్గీకరణను సుప్రీం ధర్మాసనం ఆమోదించింది. చీఫ్ జస్టిస్ వైవిచంద్రచూడ్ అధ్యక్షతన ఉన్న ఏడుగురు సభ్యుల ధర్మాసనంలో మెజార్టీ న్యాయమూర్తుల అభిప్రాయంతో వర్గీకరణ చేసుకోవచ్చని ఆమోదం తెలిపింది. ఎస్సీ ఎస్టీ కులాల్లో ఉప వర్గీకరణను రాష్ట్రాలు చేసుకోవచ్చని సూచించింది. రిజర్వుడు కేటగిరీలోనే ప్రాధాన్యత ఉన్న ఉప కులాలకు కూడా ప్రాధాన్యం ఇచ్చే అంశం రాష్ట్రాలు చేసుకోవచ్చని సూచించింది. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఉపవర్గీకరణ కూడా అవసరమేనని అభిప్రాయపడింది. 6ః1 మెజార్టీ తీర్పుతో ఇపుడు మాదిగరిజర్వేషన్ పోరాటసమితి పోరాటానికి న్యాయం జరిగినట్లు ఆ వర్గం భావిస్తోంది. రాష్ట్రాలు ఎస్సీ, ఎస్టీ కులాల్లో అత్యంత వెనుకబడిన కులాలకు ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు కల్పించే వీలు కలుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి 2004లో ఐదుగురుసభ్యుల ధర్మాసనం ఇచ్చిన తీర్పును ప్రస్తుత ధర్మాసనం పక్కనపెట్టింది. ఆనాడు ఇవి చిన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య జరిగిన కేసులో ఉప వర్గీకరణను కొట్టివేసింది. ఎస్సీ ఎస్టీలు ఒక ప్రత్యేక వర్గానికి చెందినవారని వారికి కేటాయించిన రిజర్వేషన్లలో వర్గీకరణ చెల్లదని కొట్టివేసింది.

అయితే ఆ తీర్పును ప్రస్తుత విస్తృత ధర్మాసనం పక్కనపెట్టింది. ఇదిలా ఉంటే ఎస్సీ కోటా రిజర్వేషన్లలో 50శాతం వాల్మీకి, మజహబీ, సిక్కు సామాజికవర్గాలకు తొలిప్రాధాన్యంగా ప్రత్యేకిస్తూ 2006లో పంజాబ్‌ప్రభుత్వం చట్టంతెచ్చింది. ఎస్సీ రిజర్వేషన్ల ఉపవర్గీకరణ చెల్లదని పంజాబ్ హరియాణా హైకోర్టు 2010లో తీర్పుచెప్పింది. 2004లో వెలువరించిన తీర్పును ఉల్లంఘించేలా పంజాబ్‌చట్టం ఉందని హైకోర్టు పేర్కొంది. షెడ్యూల్డు కులాల జాబితాలోకి ఏదైనా సామాజికవర్గం చేరాలన్నా, తొలగించాలన్నా పార్లమెంటుకు మాత్రమే అధికారం ఉంటుందని, అసెంబ్లీలకు కాదని సుప్రీంకోర్టు 2004లో తీర్పుచెప్పింది. దాన్నే పంజాబ్ హరియానా హైకోర్టు తన తీర్పులో ప్రస్తావించింది. ప్రస్తుత ధర్మాసనంపై సిజెఐ జస్టిస్ చంద్రచూడ్‌తోపాటు బిఆర్ గవాయి, విక్రమ్‌నాథ్, బేలా ఎం త్రివేది, పంకజ్ మిత్తల్, మనోజ్‌మిశ్రా, సతీష్‌చంద్ర శర్మలుంటే వారిలో జస్టిస్ బేలా త్రివేది ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో ఉపకులాల వర్గీకరణ రాజ్యాంగ >>2

## ఎపిని నెం.1 చేస్తా

### సీమలో కరవు లేకుండా చేయడమే లక్ష్యం

### కరవును దూరం చేసే ప్రణాళికలున్నాయి..

### అమెరికా స్థాయిలో పిల్లలు చదువుకోవాలి

### సామాజిక న్యాయం టిడిపి సిద్ధాంతం: సిఎం చంద్రబాబు



గురువారం సుండిపెంటలో జరిగిన ప్రజా వేదికలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు 1,ప్రభాతవార్త:** ఏపిని నెంబర్ వన్ రాష్ట్రంగా తయారు చేసే బాధ్యత నాది అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పునరుద్ఘాటించారు. గురువారం నాడు శ్రీశైలం మల్లన్న దర్శనార్థమై వచ్చారు.ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉదయం 10.37 గంటలకు సుండిపెంట హెలిప్యాడ్ గ్రౌండుకు చేరుకున్నారు.అక్కడ నంద్యాల జిల్లా సర్వోన్నతాధికారి రాజకుమారి,జెసి విష్ణు చరణ్, మంత్రులు నిమ్మల రామనాయుడు, బిసి జనార్ధన్ రెడ్డి, ఫరూక్, గోట్లిపాటి రవికూమార్,ఏమ్మెలు పుష్ప గుచ్చంలు ఇచ్చి స్వాగతం పలికారు.అక్కడి నుండి రోడ్డు మార్గంలో శ్రీశైలక్షేత్రంకు 11.20 గంటలకు చేరుకున్నాడు. తదనంతరం శ్రీస్వామి అమ్మవార్ల దర్శనంకు ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయ బద్దంగా దేవదాయశాఖ కమీషనర్ సత్యనారాయణ, ఇఒ పెద్దిరాజు, అర్చకస్వాములు ముఖ్యమంత్రికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికి వేదమంత్రాలతో స్వామివారి దర్శనార్థం లోపలికి తోడుకోని పోయారు. ఆలయంలో ప్రధమంగా రత్నగర్భ గణపతిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ భ్రమరాంబా,మల్లికార్జున స్వామివార్లను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించు కున్నారు. తదుపరి 12.05 గంటలకు శ్రీశైలం నుండి బయలుదేరి శ్రీశైలంప్రాజెక్టుకు చేరుకొని అక్కడ గంగమ్మకు జలహారతీ ఇచ్చారు.అక్కడి నుండి బయలుదేరి సుండిపెంటలో గల ప్రజావేదిక వద్దకు 1.15 గంటలకు చేరుకున్నారు.

ఈ ప్రజావేదిక వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలను ఉద్దేశించి మాట్లడుతూ శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జునస్వామివార్లను దర్శించుకోన్నానని అన్నారు.అదే విధంగా శ్రీశైలం జలశయం వద్దకు వెళ్లి కృష్ణమ్మకు జలహారతి ఇవ్వడం జరిగిందన్నారు.ఈ రోజు కృష్ణమ్మ ఎవిధంగా పరవళ్లు త్రోక్కుతుందో అ విధంగా మీ ఉత్సాహం ఉందని అన్నారు.జలై నెల 20 సంవత్సరాల కంటే ముందు జులై నెలలో శ్రీశైలం డ్యాం నిండిందని తెలిపారు.మీరు మొన్న ఎన్నికల్లో అశీర్వదించారు,శ్రీశైల మల్లన్న అశీర్వాదించారు కృష్ణమ్మ గలగలా పారుతుంది ఇక రాయలసీమలో కరువు అనే మాట లేకుండా చేయడం మనందరి సంకల్పం కావాలని అన్నారు.కృష్ణ జలాలను మిగులు జలాలను వాడుకోవచ్చునని చెప్పింది తెలుగు జాతి ఎకైక నాయకుడు నందమూరి తారక రామారావు అని గుర్తుచేసారు.ఈ సంవత్సరం చూస్తే శ్రీశైలం >>2

## నేడు అమరావతికి ఐఐటి నిపుణులు

**విజయవాడ,ఆగస్టు 1,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతి ప్రాంతానికి ఐఐటి నిపుణులు నేడు రానున్నారు.గతంలో నిలిచిపోయిన భవనాల సామర్ధ్యతను ఇంజినీర్లు అధ్యయనం చేయనున్నారు.రెండు రోజుల పాటు రాజధాని అమరావతిలోని కట్టడాలను వారు పరిశీలన చేయనున్నారు. 2019కు ముందు నిర్మాణాలు ప్రారంభమై మధ్యలోనే పనులు నిలిచిపోయిన భవనాలను ఐఐటీ బృందం పరిశీలించనున్నది. ఫౌండేషన్ పనులు పూర్తి చేసుకుని అసంపూర్తిగా మిగిలిపోయిన పనులని స్థితిగతులను అధ్యయనం చేయనున్నారు. ఈ భవనాల ఫౌండేషన్ సామర్థ్యాన్ని పరిశీలించే బాధ్యతను ఐఐటి మద్రాస్‌కు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఐఎఎస్ అధికారుల నివాసాలు, మంత్రులు, ఎమ్మెల్సీల క్వార్టర్లు నాణ్యతను అంచనా వేసే బాధ్యతను హైదారాబాద్ ఐఐటికి ప్రభుత్వం అప్పగించింది. 2019-2024మధ్య అధికారంలోఉన్న ప్రభుత్వం అమరావతి రాజధాని పురోగతిపై పెద్దగా శ్రద్ద పెట్టలేదనే ఆరోపణలు కీలకంగా ఉన్నాయి. అమరావతితో పాటు విశాఖ,కర్నూలు నగరాలను రాజధానులుగా చేస్తామని ఆ ప్రభుత్వం ప్రకటించింది .న్యాయస్ధానం పరంగా ప్రతికూలత ఎదురు కావడంతో అసెంబ్లీలో మూడు రాజధానులకు సంబంధించిన ప్రతిపాదనల తీర్మానాన్ని రద్దు చేసింది.ఆ క్రమంలో ఆగిపోయిన అమరావతి నిర్మాణాలను ప్రస్తుత టిడిపి, >>2

## పెన్షన్ పంపిణీ విధానం భేష్



### నెల మొదటి రోజునే అందరికీ అందించాం

### గ్రామ సచివాలయ సిబ్బందికి అభినందనలు: డి.సిఎం పవన్

**విజయవాడ.ఆగస్టు1,ప్రభాతవార్తప్రతినిధి:** పెన్షన్ పంపిణీ విధానంలో సిఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయం అద్భుత ఫలితాలను ఇస్తోందని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కొణిదెల అన్నారు.పెంచిన పెన్షన్ల మొత్తాలను ఆగస్టు నెల పెన్షన్ల మొదటి రోజునే విజయవంతంగా లబ్దిదారులకు ఇచ్చామని ఆయన తెలిపారు. ఎపిలో గురువారం పెన్షన్ల పంపిణీపై ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేసారు.ఈ విషయంలో గ్రామ సచివాలయాల సిబ్బంది పకడ్బందిగా నిర్వహించారన్నారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరుగుతోంది. ఉదయం పెన్షన్ల పంపిణీ ప్రారంభమైన రెండున్నర గంటల వ్యవధిలోనే 63 శాతం పూర్తవగా, మధ్యాహ్నం 12.30 గంటల ప్రాంతానికి 91.83 శాతం పంపిణీ పూర్తయిందని అధికారులు తెలిపారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఉదయం ఆరు గంటల నుండే లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొదటి రోజే 96 శాతం పైగా పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలని ఉన్నతాధికారులు లక్ష్యంగా నిర్ధేశించారు. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి జిల్లా కలెక్టర్‌లకు ఆదేశాలు ఇచ్చారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఇళ్ల వద్దనే పింఛన్ల పంపిణీ చేసే విషయాన్ని ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా తీసుకోవడంతో పెన్షన్ల పంపిణీని గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది వేగంగా నిర్వహిస్తున్నారు.

రెండు రోజుల్లోనే 100 శాతం పించన్ల పంపిణీ పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఆ దిశగా అధికారుల చర్యలు చేపట్టారు. మద్యాహ్నం 12.30 గంటల సమయానికి 59,56,439 మందికి రూ.2513.65 కోట్ల మేర పెన్షన్ల పంపిణీ జరిగింది.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు ఎమ్మెల్యేలు, కలెక్టర్‌లు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఇవాళ పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. అనంతపురం జిల్లా గుండుమల గ్రామం వెళ్లి పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొని పింఛన్ల తీరుపై లబ్ధిదారులతో మాట్లాడనున్నారు. కాగా, గత నెలలో పెరిగిన పెండింగ్ పెన్షన్‌తో కలిపి రూ.7వేల చొప్పున పంపిణీ చేసిన ప్రభుత్వం ఈ నెల నుండి రూ.4 వేల పింఛన్ పంపిణీ చేస్తోంది. పెరిగిన పెన్షన్ పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పింఛన్ల పంపిణీపై మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఒకటో తేదీ ఉదయం ఆరు గంటలకే పెంచిన పింఛను రూ.4000 ఇంటి వద్దనే అందుకున్న అవ్వాతాతల మోముల్లో చిరునవ్వులే మా కూటమి ప్రభుత్వానికి దీవెనలు అని పేర్కొన్నారు.

పింఛన్లు అందుకున్న వితంతువులు, దివ్యాంగులు చెబుతున్న కృతజ్ఞతలే మాకు ఆశీస్సులు అని వివరించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందుకున్న లక్షలాది మంది వ్యక్తం చేసిన ఆనందమే కూటమి ప్రభుత్వానికి అందిన వెలకట్టలేని బహుమానం అని లోకేశ్ ట్వీట్ చేశామన్నారు.

## రాష్ట్ర ఆదాయం పెంచుతాం పేదలకు పంచుతాం

### వైఎస్సార్సీ హయాంలో అప్పులు ఫుల్, ఆదాయం నిల్

### నిర్లక్ష్యంతో రాయలసీమను రాళ్ల సీమగా చేశారు..

### మడకశిర నియోజకవర్గం, గుండుమలలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు

**అనంతపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త బ్యూరో :** అసమర్థత, అవినీతితో వైఎస్సార్సీ ప్రభుత్వం రాయలసీమకు అన్ని విధాలా అన్యాయం చేసిందని సిఎం నారాచంద్రబాబునాయుడు అన్నారు. సీమ రైతులకు కనీసం డ్రిప్ సబ్సిడి కూడా ఇవ్వలేదని, వారి మీడియాకు మాత్రం ప్రకటనల రూపంలో 403 కోట్లు దోచిపెట్టారని, ఇది ఎవరి సొమ్మని ఇచ్చుకున్నారని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులపై నిధులు ఖర్చు చేయకుండా సర్వే రాళ్లపై తన బొమ్మలకు జగన్ రూ.700 కోట్లు తగలేశారని ధ్వజమెత్తారు. వైఎస్సార్సీ హయాంలో ఆదాయం నిల్.. అప్పులు ఫుల్ అని అన్నారు. ఐదేళ్లలో రూ.9.74 లక్షల కోట్లు అప్పులు చేశారని, ఆ అప్పులకు వడ్డీ రూపంలో ప్రతి యేటా రూ.72వేల కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. రానున్న ఐదేళ్లలో కష్టపడి రాష్ట్ర ఆదాయాన్ని పెంచి పేదలకు పంచుతామని స్పష్టం చేశారు. సత్యసాయి జిల్లా, మడకశిర నియోజకవర్గం, గుండుమల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొన్నారు. రామన్న, ఓబుళమ్మ అనే వృద్దులకు వారి ఇంటికెళ్లి పింఛను అందించారు. అనంతరం రంగనాథ్ అనే రైతుకు చెందిన మల్బరీ పంటను పరిశీలించి షెడ్డులో పట్టు పురుగుల పెంపకాన్ని పరిశీలించారు. గ్రామాన్ని కలియ తిరిగి ప్రజలకు ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. మొదటగా ఎల్లరూ చెన్నా గిదురా అని కన్నడలో పలకరించారు.

**ఈ పేదల ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది :**

ఎన్డీయే ప్రభుత్వం ప్రజలకు జవాబు దారి తనంతో ఉంటుంది. ఈ ప్రభుత్వం ఏం చేసినా మీ అందరికీ తెలియజేసి చేస్తుంది.చరిత్రలో మొదటిసారి ఒకే రోజు 97 శాతం పింఛన్లు పంపిణీ చేశాం. అర్హులందరికీ ఇంటి వద్దే పింఛన్లు అందించాం. నేనుకూడా నేరుగా వచ్చి పింఛన్లు అందించానన్నారు. మీ పట్ల బాధ్యతగా, జవాబుదారీ తనం, అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతోనే ఈ విధానానికి శ్రీకారం చుట్టామన్నారు. దేశంలోనే పింఛన్ల పంపిణీని మొదట ప్రారంభించింది ఎన్టీఆర్. ఎన్టీఆర్ రూ.35 ఇస్తే దాన్ని నేను 75 చేశానన్నారు. 2014లో అధికారంలోకి >>2

## 5, 6న కలెక్టర్ల సదస్సు

### కీలకాంశాలపై సమీక్ష, మార్గదర్శకాలు



**విజయవాడ, ఆగస్టు 1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ విడుదల చేసిన శ్వేత పత్రాలపై ప్రజలకు అవగాహన కల్పించే దిశలో ఈ నెల5వ,6వ తేదిల్లో సిఎం చంద్రబాబు అధ్యక్షతన రెండు రోజుల పాటు జిల్లా కలెక్టర్లు కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు.ఈ సమావేశానికి మంత్రులు హాజరుకానున్నారు. సిఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో ఎన్డీఎ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత జరుగుతున్న మొదటి విస్తృత స్థాయి కలెక్టర్లు కాన్ఫరెన్స్ ఇదేనంటున్నారు. సచివాలయంల ఈ నెల 5వ,6వ తేదిలో జరిగే కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహణ ఏర్పాట్లుపై రెవెన్యూ >>2

## 'సెబ్' రద్దుకు నిర్ణయం

### 19మందితో అధ్యయన కమిటీ

**విజయవాడ, ఆగస్టు1, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎక్సైజ్ శాఖలో కీలక మార్పులు తీసుకుని వచ్చే దిశలో అడుగులు వేస్తోంది.ఈ శాఖ పనితీరును మార్పు చేసే దిశలో చర్యలు తీసుకుంది. స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో- సెబ్ రద్దుచేసే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది.ఈ విషయాన్ని ఇప్పటికే సిఎం చంద్రబాబు ఈ శాఖపై శ్వేతపత్రం విడుదల సందర్భంలో స్పష్టం చేసారు.ఈ శాఖలో సంస్థాగత మార్పులుచేసే చర్యల్లో భాగంగానే వాటిపై అధ్యయనం కోసం అంతర్గత కమిటీని ఏర్పాటు జీవో జారీ చేసింది.మొత్తం 19మంది సభ్యులతో కూడిన ఈ కమిటీ తక్షణం మార్పులపై అధ్యయనాన్ని ప్రారంభించి నివేదికను అందిస్తోంది.ఈ కమిటీలో ఎక్సైజ్‌శాఖ డిసి నుంచి కానిస్టేబుల్ వరకు అందరిని సభ్యులుగా చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.2020లో అప్పటి ప్రభుత్వం ఎక్సైజ్‌శాఖను రెండు ముక్కలుగా చేసింది.వీటిని ఎక్సైజ్. సెబ్ విభాగాలుగా చేసి కార్యకలపాలు నిర్వహించింది. సిబ్బంది కొరతతో పాటు ఇబ్బందులను సెబ్,ఎక్సైజ్ శాఖ ఎదుర్కొన్నాయి.ఆగస్టు 3వ తేదీలోపుగా అంతర్గత కమిటీ నివేదిక అందచేసే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి.ఈ నివేదిక అనంతరం ఎక్సైజ్. సెబ్ విభాగాలును ఒకే గొడుగు కిందకు తీసుకుని వచ్చే అవకాశాలు అధికంగా ఉన్నాయి.

## నేను మీకు అండగా ఉంటా: మాజీ సిఎం జగన్

2లో

## 291కి పెరిగిన వయనాడు మృతులు

### మరో 200మందికిపైగా ఆచూకీ గల్లంతు

### ఇది జాతీయ విపత్తే...రాహుల్ గాంధీ



గురువారం వయనాడులో పర్యటిస్తున్న రాహుల్, ప్రియాంక

**వయనాడు,ఆగస్టు 1:** జిల్లాలోప్రకృతి సృష్టించిన విలయంలో మృతుల సంఖ్య 291కి పెరిగింది. మరో 200 మందికిపైగా ఆచూకీ గల్లంతయినట్లు అదికారులు తాజాగా అంచనావేసారు. మృతుల సంఖ్య ఇంకా పెరుగుతుందని కూడా చెపుతున్నారు. ముండక్కై, చూరాల్‌మల ప్రాంతాలు ఆనవాళ్లేలేకుండా పోయాయి. వందలాది గృహాలు నేలమట్టం అయ్యాయి. ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాల సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బురద తొలగిస్తున్న కొద్దీ శవాలు బయటపడుతున్నాయని సహాయక బృందాలు చెపుతున్నాయి. గత మూడు రోజులుగా సహాయకచర్యలు కొనసాగుతున్నాయి. కొన్ని చోట్ల తాళ్ల సాయంతో తాత్కాలిక వంతెనలను నిర్మించి ప్రజలను సురక్షితప్రాంతాలకు తరలిస్తున్నారు. కేరళలోని చాలా పర్వతాల ఏటవాలు తీరు 20 డిగ్రీలకంటే ఎక్కువగా ఉంది. దీనివల్లనే ప్రమాద తీవ్రత అధికంగా ఉన్నట్లు అధికారులు చెపుతున్నారు. విరిగిపడిన కొండచరియల శిథిలాలు నదిలో ఎనిమిది కిలోమీటర్లమేర కొట్టుకుపోయాయి. కేరళ రెవెన్యూ మంత్రి కె.రాజన్, ఆరోగ్యమంత్రి వీణాజార్జి ఇరువురు కూడా సహాయక కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. ఈ ఉపద్రవంలో చూరాల్‌మల, ముండక్కయి ప్లాంటేషన్లలో పనిచేసే కార్మికులు పూర్తిగా నిరాశ్రయులయ్యారు. ఇప్పటివరకూ ఎంతమంది తేయాకుతోటల కార్మికులు గల్లంతయ్యారన్న వివరాలుకూడాలేవు.

**ఇది జాతీయ ప్రకృతి విపత్తు: రాహుల్ గాంధీ**

దేశంలోనే అత్యంత భయంకరమైన విషాదఘటన వాయనాడులో చోటుచేసుకుంది. ప్రజలు తమ ఇళ్లు కుటుంబ సభ్యులనుకోల్పోవడం బాధాకరం. ఇలాంటి సమయంలో వారిని ఏవిధంగా ఓదార్చాలో కూడా తెలియడంలేదని, నా తండ్రి రాజీవ్ చనిపోయినపుడు ఎలా >>2

## ప్రజా పద్దుల కమిటీ సభ్యులుగా సిఎం రమేష్, శ్రీనివాసుల రెడ్డి, బాలశౌరి

**విజయవాడ, ఆగస్టు1, ప్రభాతవార్త ప్రతినిధి:** లోక్‌సభ ప్రజాపద్దుల కమిటీ సభ్యులుగా ఎపికి చెందిన ముగ్గురు ఎంపిలు ఎన్నికయ్యారు. మచిలీపట్టణం లోక్‌సభ నియోజకవర్గ సభ్యుడు జనసేనకు చెందిన వల్లభనేని శౌరి, ఒంగోలుకు లోక్‌సభ నియోజకవర్గ సభ్యుడు తెలుగుదేశం పార్టీకి చెందిన మాగుంట శ్రీనివాసులరెడ్డి, అనకాపల్లి లోక్‌సభ నియోజకవర్గ సభ్యుడు భారతీయ జనతా పార్టీకి చెందిన సిఎం రమేష్‌లకు పిఎసిలో అవకాశం లభించింది.

ఎన్నిక ద్వారా కొత్త లోక్‌సభ ఏర్పాటైన తరువాత ఎన్నికద్వారా ప్రజాపద్దుల కమిటీ సభ్యులను ఎన్నుకునేందుకు సిద్ధమయ్యారు.దీంతో 15 మంది కమిటీ సభ్యులకు 19మంది సభ్యులు పోటీలో నిలిచారు.అయితే చివరి నిమిషంలో నలుగురు సభ్యులు పోటీ నుంచి ఉపసంహరించుకున్నారు. దీంతో 15మంది సభ్యులు ఏకగ్రీవమయ్యారు. వారిలో మన రాష్ట్రానికి చెందిన వల్లభనేని బాలశౌరి,మాగుంట శ్రీనివాసులరెడ్డి, సిఎం రమేష్‌లు ఉన్నారు.లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ పిఏసి చైర్మన్‌గా ఉంటారు.మన రాష్ట్రానికి చెందిన ముగ్గురు ఎంపిలు కాక టీఆర్‌బాలు, నిషికాంత్ దూబే, జగదాంబికా పాల్,రవిశంకర్ ప్రసాద్, త్రివేంద్ర సింగ్ రావత్, సౌగతరాయ్, అపరాజితా సారంగి, అమర్‌సింగ్, తేజస్వీ సూర్య,అనురాగ్ ఠాకూర్, కేసీ వేణుగోపాల్, ధర్మేంద్ర యాదవ్‌లు ఎన్నికయ్యారు.

2-8pg2exHMNWJQE.qxd:2-8pg2exHMNWJQE.qxd 01/01/01 7:24 AM Page 1





గురువారం కృష్ణమ్మకు జలహారతి ఇస్తున్న సిఎం చంద్రబాబు

# ఎపిని నం.1 చేస్తా

>> ఇప్పటికే నిండిపోయింది ఇక రెండు మూడు రోజుల్లో నాగార్జునసాగర్ నిండుతుంది, పులిచింతల నిండుతుంది, సముద్రంలోకి పోయే నీటిని రాయలసీమకు పంపించి అని న్న రిజర్వయర్‌లు పూర్తి అయితే రాబోయే 5 సంవత్సారాల్లో కరువు అనే మాట లేకుండా చేసే విధంగా ప్రణాళికలు చేయడం జరుగుతుందని అన్నారు. రాయలసీమలో ప్రతి ఎకరాకు నీళ్లీవ్వాలని అ నీళ్లు కూడా పండ్ల తోటలు, ఉధ్యన పంటలు ఎక్కువగా పండించాలని అన్నారు. ఈ రాయలసీమను రతనాలు సీమగా తయారు చేస్తానని గత ఎన్నికల్లోనే హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. అదే విధంగా నీరు సంపద సృష్టిస్తుందని సంపద ప్రభుత్వలకు ఆదాయం వస్తుంది తద్వారా పేదరికం నిర్మూలనం జరుగుతుందని చెప్పారు. శ్రీశైలంలో ఉండే పిల్లలు అమెరికాలో ఉండే న్యూయార్క్‌లో పనిచేసే శక్తిని ఇవ్వాలని నా అభిమతం అని వ్యాఖ్యా నించారు. రాష్ట్రాన్ని గత పాలకులు మొత్తం సర్వనాశనం చేసారు, భ్రష్టుపట్టించారు, విధ్వంసం చేసి వెళ్లిపోయారు ఇప్పుడు అన్ని చేయాలంటే నాకు ఒక ఐదు, పది సంవత్సరాలు పడుతుందని అనా న్నరు. కాని నాకు ఒక సంకల్పం ఉంది మా కూటమీ నేను కాని, పవన్ కల్యాణ్ కాని, నరేంద్ర మోడీ కాని అందరం కూడా ఒక దృఢ సంకల్పంతో ఉన్నామని చెప్పారు. ఈ రోజు ఒక వార్త తెలియడం జరిగిందని సుప్రిం కోర్టు ఎద్దైతే ఉందో ఎబిసిడి క్యాటగైరైజేషన్ సబబు అని ఒక నిర్ణయం చేయడం జరిగిందని వెల్లడిపరిచారు. సామాజిక న్యాయం అనేది తెలుగు దేశం పార్టీ సిద్ధాంతం అని అన్నారు. అందరికి న్యాయం జరగాలి 1996, 1997 సంవత్సరంలో రామచం ద్రరావు కమీషన్ వేసి అర్థిక పరిస్థితులను అధ్యయనం చేసి ఎబిసిడి వర్గికణ నేనే తీసుకోని వచ్చానని పునుర్ధుఘాటించారు. ఈనాడు 7 జడ్జిస్ బెంచ్ ధృవీకరించారు దానిని ఆమొదం తెలపడం జరిగిందని వివరించారు. ప్రతి కులానికి, మతానికి న్యాయం చేయడం తెలుగుదేశం సిద్ధాంతం అన్నారు. సామాజిక న్యాయంలో భాగంగానే ఎన్నికల్లో అన్ని వర్గాలవారికి అవకాశాలు ఇచ్చి మంత్రులను, ఎమ్మెల్యేలను చేయడం జరిగిందని పేర్కన్నారు. మొన్నటి వరకు పాలనచేసిన పార్టి దోచుకోవడం, దాచుకోవడం మొత ్తం విధ్వంసం చేయడం, లేస్తే అబద్దాలు చేప్పడం అని ఎద్దేవ చేసారు. నేను ఏమిచేసానని గత పాలకులు అప్పుడే మాట్లడటం జరుగుతుందని నేనే ఏమిచేసిందని అనేది ఈప్రజలు సాక్ష్యం చేప్తుతారు అని అన్నారు. ఈ శ్రీశైలంను ఒక దివ్యక్షేత్రంగా తయారు చేసే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. ఈ క్షేత్రం ఒక పుణ్యభూమి అని చెప్పారు. భారతదేశంమే కాదు ప్రపంచం మొత్తం కూడా వచ్చే అవకాశం ఉందని, ఇక్కడ సమస్యలన్ని పూర్తి చేయడం జరుగుతుం దని అన్నారు. దేవుడు కరుణించాడు సంపద సృష్టించే బాధ్యత నాది అని అన్నారు. ప్రజావేదిక ముగింపు అనంతరం అనంతపురంకు హెలి క్యాప్టర్‌లో వెళ్లారు.

# నిపుణులు

>> జనసేన, బిజెపి కూటమి తిరిగి ప్రారంభించే చర్యలను వేగవంతం చేసింది. సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఈ ప్రాంతంలో పర్యటించి పరిస్థితులను గమనించారు. అమరావతి నిర్మాణాలపై ప్రభుత్వం శ్వేత పత్రాన్ని విడుదల చేసింది. కేంద్రం కూడా 2024-25 ఆర్థిక ప్రణాళికలో అమరావతి నిర్మాణంతో సహా ఏపీలో అభివృద్ధి పనులకు రూ.15000 కోట్లు కేటాయించింది. అమరావతి పనులను వేగవంతం చేసే ప్రభుత్వ చర్యల్లో భాగంగానే ఐఐటి నిపుణుల బృందం శుక్రవారం రాజధాని ప్రాంతంలో పర్యటిస్తుంది. హైకోర్టు., కీలక రహదారులను పరిశీలిస్తుంది.

# పేదలకు పంచుతాం

>> వచ్చాక రూ.200 నుంచి వెయి య్కి పెంచి తర్వాత 2వేలు చేశానన్నారు. ఇప్పుడు రూ.3వేలు నుంచి 4వేలు ఒకేసారి పెంచామన్నారు. ఏప్రిల్, మే, జూన్ నెలలవి కూడా కలిపి జులై నెలలో రూ.7వేలు అందించామన్నారు. దివ్యాంగులకు రూ.3వేలు నుంచి 6వేలకు ఒకేసారి పెంచా మన్నారు. శాశ్వత వికలాంగులుగా ఉన్న వారికి రూ.15వేలు అందిస్తున్నామన్నారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వారికి రూ.10వేలు అందిస్తున్నామన్నారు. బాధ్యత గల ప్రభుత్వం అందరినీ ఆదుకుంటోంది. గత నెల రూ.4,408 కోట్లు ఈ నెల రూ.2,730 కోట్లు పింఛను రూపంలో లబ్దిదారులకు అందించామన్నారు. యేడాదికి రూ.33,500 కోట్లు పింఛన్లకు ఖర్చు చేయబోతున్నాం అన్నారు. ఈ గుండుమల గ్రామంలోనే 398 మందికి రూ.16.82 లక్షలు ఇస్తున్నామంటే అది పేదలపై మా ప్రభుత్వానికి ఉన్న ప్రేమ. ఈ ప్రభుత్వం పేపదల ప్రభుత్వం, మీకు అండగా ఉంటుందని అన్నారు.

**రతనాల సీమ చేసే బాధ్యత మాది :**

ఒకప్పుడు ఉమ్మడి అనంతపురం జిల్లా కరువు జిల్లా, నీళ్లు లేక కరువుతో అల్లాడుతుంటే పశువుల కోసం ప్రత్యేకంగా క్యాంపులు ఏర్పాటు చేశామ న్నారు. నీళ్లిస్తే బంగారం పండించే రైతాంగం ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉంది. నిర్లక్ష్యంతో రాయలసీమను రాళ్ల సీమచేశారు.. ఆ రాళ్ల సీమను మళ్లీ రతనాల సీమ చేసే బాధ్యత మాది అన్నారు.

**సీమ ప్రాజెక్టులపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం:**

2014-19 మధ్య సాగునీటి ప్రాజెక్టులపై రూ.68వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. కానీ గత ప్రభుత్వం ఎంత ఖర్చు పెట్టింది..? మడకశిరకు హంద్రీనీవా కాలువ నేనే తీసుకొచ్చి నీళ్లు ఇచ్చానని గుర్తు చేశారు. రైతులకు గిట్టుబాటు ధర లేకపోతుండడంతో ఇన్‌పుట్ సబ్సిడి విధానాన్ని నేనే ప్రారంభించా, ఇతర జిల్లాల్లో పింఛను తీసుకునే వారికి కనీస భూమి ఐదు ఎకరాల లోపు ఉండాలి, కానీ ఈ జిల్లాలో పింఛన్ తీసుకునేవారికి 10 ఎకరాలు ఉండొచ్చనే నిబంధనను తీసుకొచ్చామన్నారు.

నా సంకల్పం పేదరికం లేని దేశం పేదరికం లేని రాష్ట్రం.. పేదరికం లేని గ్రామం.. నా సంకల్పానికి మీరంతా అండగాఉండాలి. ఈగ్రామంలో ఎన్నికల్లో టిడిపికి మెజార్టీ వచ్చింది. ఎంఎస్.రాజు పోరాట యోధుడు, ఇప్పుడు అభివృద్ధి కోసం పోరాడుతారు. మడకశిరకు ఏం కావాలో అది చేస్తామన్నారు. అనంతపురం జిల్లాను అగ్రభాగాన పెట్టే బాధ్యత మేం తీసుకుంటామని సిఎం హామీ ఇచ్చారు.

# నేను మీకు అండగా ఉంటా: మాజీ సిఎం జగన్

**విజయవాడ, ఆగస్టు 1, ప్రభాతవార్త ప్రతినిధి:** అధికార పార్టీ దౌర్జన్యాలకు ఎవ్వరు భయపడాల్సిన పనిలేదని, ప్రజల మధ్య నిలిచి వారి కోసం పోరాడతానని వైఎస్సార్సీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఎవరు అధైర్యపడవద్దు, అన్ని విషయాల్లో చివరి వరకు అండగా మీతో నేనుం టానని వ్యాఖ్యానించారు. గురువారం తాడేపల్లిలో జగన్ క్యాంపు ఆఫీసులో ఆయనను ప్రజలు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున కలుసుకు న్నారు. వారితో జగన్ నేరుగా మాట్లాడారు. వారి నుంచి వినతులు తీసుకున్నారు. తమను అధికార పార్టీ నాయకులు, అధికారులు ఇబ్బం దులు పెడుతున్నారని పలువురు ఆయనకు వినతి పత్రాలు సమర్పించారు. కొందరు నేడుగా గోడు విన్పించారు. సిఎం జగన్‌ను నేరుగా ఆయన కార్యాలయంలో కలిసేందుకు అవకా శాలు లేని నేపథ్యంలో ఇప్పుడు పరిస్థితులు లేకపోవడంతో ప్రజలు ఆయనను నేరుగా కలు సుకునే ప్రయత్నం చేసారు. జగన్ వారి మధ్యకు వచ్చి మరి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్య కర్తలంతా కలసికట్టుగా ముందకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న కాలంలో ప్రతి కార్యకర్తకు తనతో సాటు వైఎస్సార్సీపీ అండగా ఉంటుందని స్పష్టం చేసారు. సంక్షేమ కార్యక్ర మాలన్ని మనం అమలులోకి తీసుకుని వచ్చినవే, వాటికి పేర్లు మార్చారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ అందే విధంగా జనం తరపున నిలిచి పోరాడతామన్నారు. రాష్ట్రంలో వైకాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులపై జరుగుతున్న దాడు లను ప్రతిఘటిద్దామన్నారు. మన పార్టీని బలహీనపర్చేందుకు ప్రభుత్వం అనేక కుట్రలు చేస్తోందన్నారు. నేరుగా ముఖ్యమంత్రి చంద్ర బాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ ఉద్దేశపూర్వకంగా మన నాయ కులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయి స్తున్నారు. అధికార పార్టీ తెలివిగా నేరాలు చేసి, వాటిని మన పార్టీపై వేసేందుకుకు కుట్రలు సాగి స్తుందన్నారు. ఈ అంశాలపై ప్రజా, న్యాయ పోరాటాలు చేద్దామన్నారు. చంద్రబాబుకు రెగ్యులర్ బడ్జెట్ పెట్టే ధైర్యం లేదన్నారు. అందుకే ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆర్డినెన్స్‌ను విడుదల చేసాడన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎందుకు ప్రభుత్వ పనితీరుపై మౌనం వహించారన్నారు.



గురువారం అనంతపురం ప్రజావేదిక సభలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

# 'సుప్రీం' ఓకే

>> విరుద్ధమని పేర్కొంటూ వర్గీకరణను వ్యతిరేకించారు. చీఫ్‌జస్టిస్ తన తీర్పును రాయగా మిగిలిన నలుగురు అదే తీర్పును సమర్థించారు. అదేవిధంగా సర్వోన్నత న్యాయస్థానం ఎస్సీ ఎస్టీ కులాల్లో ఉపవర్గీకరణకు పంజాబ్, తమిళనాడు ఇతర రాష్ట్రాల్లో తెచ్చిన చట్టాలను కూడా అనుమతించింది. ప్రస్తుతం రిజర్వేషన్లలో 15శాతం పొందుతున్న సామాజిక వర్గంలో ఇప్పటివరకూ రిజర్వేషన్ ఫలాలు పొందనివర్గానికి ప్రాధాన్యత ఇవ్వడంలో తప్పులేదని సుప్రీం అభిప్రాయపడింది. క్రమానుగతంగా వస్తున్న వివక్ష కారణంగానే ఈ వర్గాలు రిజర్వేషన్ ఫలాలు పొందలేకపోతున్నా యని, ఎదగలేకపోతున్నారని బెంచ్ అభిప్రాయ పడింది. రాజ్యాంగంలోని 14వ అధికరణంకులాల ఉపవర్గీకరణను అనుమతిస్తోందని, ఒకప్రత్యేక వర్గానికిచెందిన కులాలుగా ఉంటే వాటిలో ఒక ఉపకులం ఫలాలు పొందకపోతుంటే వాటిని పరిశీలించాల్సిన అవసరం ఉందని చీఫ్‌జస్టిస్ తన తీర్పులో పేర్కొన్నారు. పంజాబ్, హర్యానా హైకోర్టు కొట్టివేసిన తీర్పుపై అప్పట్లో పంజాబ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఇదే కేసుకు సంబంధించి మరో 22 పిటిషన్లు దాఖలయ్యాయి.

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మ oద కృష్ణమాదిగ కూడా ఒక పిటిషన్ దారుగా ఉన్నారు. ఈ పిటిషన్లు విచారించిన ఐదుగురుసభ్యుల రాజ్యాంగ ధర్మాసనం 2020లో ఈ వివాదాన్ని విస్తృత ధర్మాసనానికి బదిలీచేసింది. ఇపుడు చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ ఏడాది ఆరంభంలోనే విచారణ జరిపి ఫిబ్రవరిలో తీర్పును రిజర్వుచేసింది. తాజాగా ఉపవర్గీకరణ చేసుకునేందుకు రాష్ట్రాలకు అనుమతి నిస్తూ గురువారం కీలక తీర్పువెలువరించింది. విచారణసమయంలో కేంద్రం కూడా ఎస్సీ ఎస్టీలో ఉపవర్గీకరణను సమర్థిస్తూ తన వివరణ ఇచ్చిన సంగతి తెలిసిందే.

# శ్రీకృష్ణజన్మస్థానం, షాహీ ఈద్గా కేసు విచారణ

## ముస్లిం సంఘాల పిటిషన్ కొట్టివేసిన అలహాబాద్ హైకోర్టు

**మధుర(యుపి), ఆగస్టు 1:** అయోధ్య మసీదు మందిర వివాదంముగిసిన వెనువెంటనే దేశంలో మరో వివాదం న్యాయస్థానాలవరకూ ఎగబా కింది. ఉత్తరప్రదేశ్‌లో శ్రీకృష్ణ జన్మభూమిగా భావించేమధురలోనూ హిందూముస్లిం సంస్థలు కొన్ని దశాబ్దాలుగా న్యాయపోరాటంచేస్తున్నారు. మధుర శ్రీకృష్ణ జన్మభూమి అని హిందువులు వాదిస్తుండగా అది షాహీ ఈద్గా మసీదు అంటూ ముస్లిం పక్షాలు కోర్టుల్లో లెక్కకుమించిన పిటి షన్లు దాఖలుచేసారు. ఈ క్రమంలోనే తాజాగా ముస్లిం సంఘాలు దాఖలుచేసిన పిటిషన్‌ను అలహాబాద్‌హైకోర్టు కొట్టివేస్తూ సంచలన తీర్పు ప్రకటించింది. శ్రీకృష్ణజన్మభూమి, షాహీ ఈద్గా మసీదు వివాదంపై తాజా విచారణజరిపిన అలహాబాద్ హైకోర్టు సంచలననిర్ణయం ప్రకటిం చింది. అర్డర్ 7 రూపల్ 11పై అభ్యంతరం వ్యక్తంచేస్తూ ముస్లితం పక్షాలు దాఖలుచేసిన పిటిషన్‌ను తిరస్కరించింది. ఈ మేరకు అలహా బాద్ హైకోర్టు జడ్జి జస్టిస్ మయాంక్ కుమార్ జైన్ నేతృత్వంలోని సింగిల్ బెంచ్ ఉత్తర్వులు జారీచేసింది. ఈ వివాదానికి సంబంధించిన పిటిషన్లనిర్వహణకు ముస్లిం పక్షాలు హైకోర్టులో సవాల్‌చేయగా అలహాబాద్ సింగిల్‌జడ్జి బెంచ్ తన తీర్పు వెలువరించింది. పూజా స్థలాలు, వక్ఫ్, పరిమితి చట్టం, నిర్దిష్ట స్వాధీన ఉపశమన చట్టాన్ని పేర్కొన్న ముస్లిం పక్షాలు ఇందులో హిందూ సంఘాలు దాఖలుచేసిన పిటిషన్‌లను కొట్టివేయాలని వాదించింది. అయితే ముస్లిం పక్షాలు దాఖలుచేసిన ఈ పిటిషన్లను అలహా బాద్ హైకోర్టు కొట్టివేసింది. అదే సమయంలో సివిల్ దావా నిర్వహణకు సంబంధించి హిందూ సంఘాలు దాఖలుచేసిన పిటిషన్లను స్వీకరిం చింది. మధురలోని శ్రీకృష్ణ జన్మభూమి ఆలయం పక్కన ఉన్న షాహీ ఈద్గా మసీదుపై కొన్ని దశాబ్దాలనుంచి ఈ వివాదం కొనసాగు తోంది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 01/08/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 102464
2nd Prize Rs.7000/- 73165
3rd Prize Rs.3500/-
06519 14826 25785 32473 38235
40248 56590 56625 84986 90692
4th Prize Rs.200/-
0296 0300 0541 1225 1843
1947 2386 3564 6123 6819
5th Prize Rs.100/-
0780 1324 1899 3584 3983
4043 6190 6323 8418 9361
6th Prize Rs.50/-
0052 1908 3406 5381 6638 8510
0645 1911 3433 5552 6714 8610
0670 1929 3593 5618 6909 8660
0697 2129 3682 5630 7057 8773
1320 2234 3694 5780 7266 9010
1454 2317 3740 5901 7393 9071
1498 2436 3790 6032 7587 9121
1501 2437 3839 6033 7621 9125
1507 2538 4493 6139 7628 9325
1525 2673 4571 6210 8067 9360
1660 2688 4610 6237 8098 9641
1665 2843 4618 6436 8207 9690
1688 3025 4760 6560 8249 9707
1802 3072 4825 6576 8287 9824
1850 3233 4845 6586 8311 9866
1873 3276 4892 6628 8331
1896 3402 5343 6630 8395

KUIL SERIES Dr No:5
1st Prize Rs.100000/- 662791
2nd Prize Rs.7000/- 93732
3rd Prize Rs.3500/-
08822 22756 43865 45109 52676
54744 58967 79959 80573 97033
4th Prize Rs.200/-
0577 0719 1305 1345 1857
2027 3015 4792 7091 7195
5th Prize Rs.100/-
0663 2751 4032 4533 6261
6278 6309 7226 8318 9386
6th Prize Rs.50/-
0398 1730 3366 4900 6461 8497
0399 1871 3382 4989 6536 8513
0405 1991 3666 5044 6563 8525
0453 1998 3719 5083 6630 8549
0500 2093 3757 5237 6672 8706
0623 2097 3804 5339 7016 8895
0765 2135 4054 5401 7208 8927
0788 2196 4071 5452 7225 9016
0899 2379 4074 5479 7712 9051
1047 2464 4086 5551 7761 9239
1228 2490 4245 5567 7852 9356
1252 2613 4364 5807 7881 9370
1434 2855 4646 5841 8021 9420
1447 2882 4764 6062 8098 9607
1582 2961 4808 6312 8245 9952
1646 3203 4826 6364 8421
1668 3281 4836 6433 8472

ROSA SERIES Dr No:5
1st Prize Rs.100000/- 762321
2nd Prize Rs.7000/- 72034
3rd Prize Rs.3500/-
13195 19047 37856 50300 58440
60718 62310 66674 84390 89101
4th Prize Rs.200/-
0216 0482 0757 3130 6089
6513 7284 7595 8276 9313
5th Prize Rs.100/-
1004 1196 2707 2846 3374
3443 3783 5369 7076 9910
6th Prize Rs.50/-
0047 1617 3828 5698 7395 8382
0058 1694 3911 5729 7449 8740
0117 1757 3917 5857 7456 8751
0158 2207 3954 5866 7561 8787
0170 2286 4044 6012 7580 8902
0258 2498 4336 6050 7786 8998
0432 2520 4553 6192 7819 9129
0705 2702 4874 6376 7881 9187
0707 2734 4929 6425 7893 9290
0830 2766 5146 6452 7934 9308
0919 2776 5212 6562 8029 9376
0999 2792 5328 6651 8034 9382
1088 2922 5359 6653 8105 9439
1259 3382 5364 6982 8179 9651
1295 3426 5416 7116 8187 9963
1332 3614 5484 7318 8252
1510 3734 5671 7322 8364

DEAR SERIES Dr No:5
1st Prize Rs.100000/- 423249
2nd Prize Rs.7000/- 76153
3rd Prize Rs.3500/-
09388 11461 15518 20742 23652
23695 30610 54373 71375 97597
4th Prize Rs.200/-
0759 2280 3986 4977 6249
7110 8232 8298 8573 9269
5th Prize Rs.100/-
0526 2861 3984 4653 5401
9003 9431 9630 9811 9906
6th Prize Rs.50/-
0049 2171 3623 4751 6629 7979
0063 2232 3657 4885 6900 8191
0177 2249 3830 4907 6958 8474
0236 2284 3839 5267 7041 8499
0628 2376 3940 5306 7206 8503
0804 2479 4015 5386 7244 8541
1307 2606 4048 5497 7292 8695
1385 2669 4084 5641 7349 8752
1571 2679 4163 5837 7416 9157
1622 3045 4230 5878 7425 9350
1695 3314 4245 5928 7517 9456
1787 3340 4246 5945 7620 9528
1820 3361 4356 5997 7731 9639
1897 3406 4532 6055 7853 9725
2076 3449 4571 6327 7870 9957
2129 3491 4671 6465 7899
2164 3566 4687 6570 7934

THANGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 696307
2nd Prize Rs.7000/- 43908
3rd Prize Rs.3500/-
22097 26143 37604 49892 51655
52037 58639 61764 76629 78710
4th Prize Rs.200/-
1274 1492 2117 2728 2870
5211 5375 8980 9569 9748
5th Prize Rs.100/-
2542 3219 3619 5962 6039
9017 9148 9295 9967 9969

NALLANERAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 752846
2nd Prize Rs.7000/- 10198
3rd Prize Rs.3500/-
03315 03997 11551 36245 38792
44978 53692 57512 74130 78534
4th Prize Rs.200/-
0654 2359 3891 3948 4928
5000 5432 6513 6852 9530
5th Prize Rs.100/-
1434 2332 3519 5222 6158
6317 6473 8217 9454 9710

THE GOVERNMENT OF BODOLAND
Results of 01/08/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:5
1st Prize Rs.100000/- 826834
2nd Prize Rs.7000/- 76194
3rd Prize Rs.3500/-
12569 20154 35514 56765 61144
63759 76112 83181 84617 93700
4th Prize Rs.200/-
0106 0498 0993 3228 3882
4159 6281 8962 8985 9599
5th Prize Rs.100/-
1873 2924 3999 4030 4377
7261 7538 8058 8862 9793
6th Prize Rs.50/-
0135 1850 3029 4571 5817 7421
0201 1874 3046 4624 5966 7447
0272 1969 3054 4825 6346 8105
0302 2023 3153 4960 6389 8110
0329 2197 3163 4973 6520 8166
0353 2201 3199 5017 6696 8213
0414 2231 3664 5035 6732 8493
0688 2235 3667 5194 6748 8589
0921 2309 3693 5327 6759 8742
1064 2394 3823 5342 6874 8765
1338 2404 3834 5396 7006 9082
1571 2431 3856 5403 7008 9363
1598 2547 3884 5508 7086 9478
1608 2758 3940 5613 7149 9717
1697 2820 3951 5729 7233 9961
1817 2913 4250 5741 7308
1832 2996 4524 5783 7412

VISHNU SERIES Dr No:5
1st Prize Rs.100000/- 335628
2nd Prize Rs.7000/- 19935
3rd Prize Rs.3500/-
03950 23386 25062 29019 40245
53339 64157 66380 76302 93840
4th Prize Rs.200/-
1186 1733 2976 3836 3888
4537 4593 4809 7012 7210
5th Prize Rs.100/-
0560 0941 2253 2361 2753
3421 3665 4551 4553 8462
6th Prize Rs.50/-
0036 1744 3799 5152 6658 8684
0107 1781 3849 5164 6792 8816
0530 1845 3928 5364 6827 8883
0716 2016 3952 5369 7068 8888
0765 2128 3997 5406 7407 8978
1143 2159 4004 5427 7557 9275
1178 2234 4024 5457 7747 9303
1283 2258 4059 5547 7820 9324
1317 2344 4146 5676 7879 9420
1438 2998 4182 5717 8018 9479
1480 3040 4472 5728 8040 9511
1513 3154 4473 6091 8125 9646
1568 3218 4517 6122 8184 9815
1598 3395 4626 6243 8428 9905
1643 3596 4654 6299 8553 9977
1709 3612 4971 6395 8585
1741 3703 4976 6579 8617

SWARNALAXMI SERIES Dr No:5
1st Prize Rs.100000/- 761840
2nd Prize Rs.7000/- 94820
3rd Prize Rs.3500/-
15390 26238 26773 37819 59285
61145 61723 83204 83939 94410
4th Prize Rs.200/-
1500 1626 4461 4906 4988
5237 5656 7160 8097 8537
5th Prize Rs.100/-
0464 0545 2198 2367 4829
4895 6944 9710 9733 9816
6th Prize Rs.50/-
0010 1406 3270 4724 7109 9067
0098 1588 3275 5264 7422 9073
0228 1675 3407 5924 7484 9151
0241 1850 3634 5936 7500 9155
0315 1878 3641 5944 8054 9298
0437 2154 3751 6059 8161 9361
0488 2195 3816 6064 8548 9411
0629 2411 3866 6303 8646 9517
0635 2437 4064 6336 8714 9544
0695 2505 4157 6394 8729 9578
0729 2606 4288 6482 8754 9590
0760 2636 4383 6491 8847 9605
0879 2873 4564 6539 8850 9675
0963 2972 4566 6733 8888 9812
1037 3031 4597 6967 8904 9826
1046 3042 4664 7057 8906
1257 3267 4694 7081 8973

LION SERIES Dr No:5
1st Prize Rs.100000/- 558432
2nd Prize Rs.7000/- 93700
3rd Prize Rs.3500/-
14710 25360 36563 47282 47851
58915 69563 71687 82291 93423
4th Prize Rs.200/-
1068 1528 2149 2875 3049
5929 6965 7564 9112 9485
5th Prize Rs.100/-
0477 1136 2043 2297 3340
3395 5027 6629 8004 8370
6th Prize Rs.50/-
0068 1570 3765 4349 6670 8286
0072 1638 3806 4415 6784 8525
0075 1855 3843 4528 6806 8617
0218 2102 3873 4582 7022 8933
0376 2609 3895 4857 7048 9094
0387 2652 4039 5286 7056 9171
0638 2662 4104 5396 7097 9195
0708 2776 4105 5441 7128 9266
0715 2953 4116 5582 7397 9314
0722 2977 4141 5592 7580 9468
0871 3026 4182 5909 7647 9489
1004 3187 4185 6042 7784 9557
1146 3188 4203 6058 7789 9752
1395 3310 4239 6172 7910 9908
1488 3529 4255 6459 8080 9981
1495 3649 4283 6572 8175
1541 3659 4334 6642 8257

6th Prize Rs.50/-
0050 1797 3617 5319 7022 8498
0085 1800 3660 5517 7072 8555
0095 1818 3902 5680 7237 8594
0529 1875 3971 5750 7238 8646
0625 2036 4050 5873 7360 8689
0658 2287 4098 5882 7364 8705
0819 2297 4148 5883 7415 8948
0844 2316 4351 5894 7482 9058
0923 2539 4423 5954 7517 9060
1044 2625 4481 6157 7708 9083
1092 2847 4603 6308 7838 9360
1226 2912 4671 6347 8012 9448
1290 2945 4786 6590 8046 9727
1397 3194 4871 6695 8056 9820
1448 3216 5160 6771 8178 9957
1609 3295 5213 6874 8189
1751 3304 5280 6992 8469

6th Prize Rs.50/-
0019 1597 3214 4799 6688 8335
0143 1641 3322 4821 6699 8645
0296 1658 3637 4908 6705 8708
0375 1883 3676 4923 6787 8734
0626 1887 3762 5062 6992 8858
0714 2244 3933 5100 7127 8962
0761 2257 3940 5193 7143 9013
0818 2283 4168 5495 7363 9292
0942 2317 4266 5603 7689 9300
1125 2336 4361 5649 7895 9369
1156 2381 4400 5808 7988 9465
1257 2491 4485 5834 8057 9510
1345 2582 4501 5950 8112 9612
1394 2617 4712 6022 8129 9814
1578 2626 4763 6351 8183 9976
1584 2675 4768 6371 8295
1595 2923 4770 6414 8307

# గనుల శాఖ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డిపై ఎసిబి విచారణ

**విజయవాడ. ఆగస్టు 1, ప్రభాతవార్తప్రతినిధి:** గనుల శాఖ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డిపై ఎసిబి విచారణకు ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. వెంకటరెడ్డి అక్రమాలపై శాఖా పరంగా విచారణ చేసి నివేదికను ఎసిబికి పంపింది. 2012-2024 మధ్య గనులు, ఇసుక తవ్వకాల్లో అక్రమాలు చేసారని సుప్రీంకోర్టు, ఎన్‌జీటీ ఆదేశాలు బేఖాతరు చేసారని ఆరోప ణలు ఉన్నాయి. వెంకటరెడ్డిపై సస్పెన్షన్‌తో పాటు తదుపరి చర్యల కోసం ఎసిబికి నివేదిక పంపుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆదేశాలు జారీ చేసారు. అయితే గనులశాఖ నుంచి ఆయన్ను బదిలీ చేయగానే రాష్ట్రం వదిలి హైదారాబాద్ వదిలి పోయినట్లు ప్రచారం జరుగుతుంది. గనుల శాఖలో భారీ అవినీతి జరిగినట్లు ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఈ శాఖపై సిఎం చంద్రబాబు సైతం సమీక్షల్లో కీలక అంశాలు వెల్లడించారు.

# 5, 6న కలెక్టర్ల సదస్సు

>> శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా సమీక్ష చేపట్టారు. ఈ సమావేశానికి సిసిఎల్ఎ జయలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు జి.సృజన, గుంటూరు కలెక్టర్ నాగలక్ష్మి. అదనపు సిసిఎల్ఎ ఎన్, ప్రభాకరరెడ్డి, గుంటూరు రేంజీ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ప్రణాళికా శాఖ డైరెక్టరు ఆర్.రాంబాబు, సిఆర్డీఎ అదనపు కార్యదర్శి శివరామకృష్ణ. జిఎడి డిప్యూటీ సెక్రటరీ రామ సుబ్బయ్య తదితర అధికారులు హాజరయ్యారు. కలెక్టర్లు కాన్ఫరెన్స్‌కు కావాల్సిన అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని అధికారులకు స్పెషల్ సిఎస్ సిసోడియా ఆదేశాలు జారీ చేసారు. గత ప్రభుత్వ హయంలో జిల్లాల్లో భూములు, మైన్స్, ఇసుక. సహజ వనరుల దోపిడీ జరిగిందని గుర్తించినట్లు ఇప్పటికే సిఎం చంద్రబాబు పలు పర్యాయాలు ఆరోపించారు. ఆయా అంశాలపై శ్వేత పత్రాల విడుదల సంద ర్భంలోను సీఎం చంద్రబాబు గత ప్రభుత్వ విధానాల్లో అవకతవకలపై స్పష్టతను ఇచ్చారు. గత ప్రభుత్వ హయంలో ఆర్థిక విధ్వంసం జరిగిందంటూ ఆయన కీలక వ్యాఖ్యలు చేసారు. టిడిపి, జనసేన, బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్ కల్యాణ్ కొణిదెల అధికారులతో తరచు సమన్వయం అవుతున్నారు.

కీలక మంత్రిత్వశాఖలు నిర్వహిస్తున్న మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, పి.నారాయణ, కింజరపు అచ్చెన్ననాయుడు, అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, రామకృష్ణారెడ్డి .వంగలపూడి అనిత, సవిత సమీక్షలు నిర్వహిస్తున్నారు. వారితో పాటు మొత్తం 24 మంది మంత్రులు కలెక్టర్లు సమావేశంలో శ్వేతపత్రాల పరిధిలోని అంశాలతో సహా అన్నా క్యాంటీన్లు, తల్లికివందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితరంశాలపై సిఎం చంద్రబాబు కలెక్టర్లు కాన్ఫరెన్స్‌లో ప్రస్తావించే అవకాశం ఉందంటున్నారు.

# వయనాడు మృతులు

>> బాధపడ్డానో ఈరోజు కూడా నాకు అలాగే అనిపిస్తోందని రాహుల్ భావోద్వేగానికి లోన య్యారు. తనవరకూ తాను ఇది జాతీయ విపత్తుగానే భావిస్తున్నానని, భారీగా ప్రాణ, ఆస్తినష్టం సంభవించిందని, కేరళకు జరిగిన నష్టం దేశానికి తీరని విషాదం అని అన్నారు. రాజకీయాలకు ఇది సమయం కాదని బాధితు లందరికీ అవసరమైన సాయం అందించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. బాధితులకు సాయం అందేంతవరకూ కాంగ్రెస్ వారిపక్షాన పోరాడుతుందని ఇలాంటి విపత్తులు తీవ్ర ఆందో ళన కలిగిస్తున్నాయని అన్నారు.

ప్రకృతి భీభత్సంలో వెలికి తీసిన మృతదేహాలకు పోస్టుమార్టం చేయాలన్నా భయమవుతోందని వైద్యులు వణికిపోతున్నారు. హృదయవిదారక పరిస్థితుల్లో కలత చెందుతున్నట్లు వారంటున్నారు. ఒకదశలో పారిపోవాలని భావించానని ఒక ప్రభుత్వ వైద్యురాలు చెప్పింది. ఎన్నో ఏళ్లుగా వైద్యవృత్తిలో ఉన్నా. ఎన్నో మృతదేహాలకు పోస్టు మార్టంచేసా. ఇక్కడ పరిస్థితులు మాత్రం భిన్నంగా ఉన్నాయి. ఒక శరీరంచూస్తే మొత్తం ఛిద్రమ యింది. రెండోదాన్ని చూడలేకపోయా. అదికూడా ఏడాది చిన్నారిది. అటువంటి మృతదేహాలు వరుసగా వస్తూనే ఉన్నాయి. అందులో అనేకం గుర్తించలేనంతగా ఉండటం కలిచివేసిందని చెప్పింది. ఆప్రాంగణం నుంచి బాధితుల సంరక్షణ కేంద్రానికి పారిపోవాలనుకున్నానని కానీ ప్రత్యా మ్నాయం లేదని ఆమె వాపోయింది. అలాగే 18 మృతదేహాలకు శవపరీక్ష నిర్వహించినట్లు ఆమె వెల్లడించింది. కాగా ఇతరప్రాంతాలనుంచి ఫోరె న్సిక్, వైద్యబృందాలుకూడా చేరుకుని రాత్రి 12 గంటలవరకూ విధులు నిర్వర్తిస్తున్నాయి.

## వారం - వర్జ్యం

తేది : 02-08-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
త్రయోదశి మ.3.27
ఆరుద్ర ఉ.10.58
వర్జ్యం రా.11.28-1.08
దు.ఉ.8.30-9.22, 2) మ.12.48-1.40
శుభసమయం : ఉ.6.00-7.00,
సా.6.00-6.40
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. ఇంటా బయటా అనుకూలంగా వుంటుంది.

**వృషభం :** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

**మిథునం:** సంఘంలో కీర్తిప్రతిష్ఠలు పెరుగుతాయి. ప్రతిభాపాటలకు తగిన గుర్తింపు లభిస్తుంది.

**కర్కాటకం :** అనుకున్నది సాధించే వరకు విశ్రమించరు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**సింహం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి.

**కన్య:** అనుకోని అతిథుల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి. ఉద్యోగాలలో ఇంక్రిమెంట్లు పొందుతారు.

**తుల :** రాజకీయ, కళారంగాల వారికి ప్రోత్సాహకరమైన కాలం. చర్చాగోష్ఠులలో పాల్గొంటారు.

**వృశ్చికం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. బంధువుల నుండి శుభవార్తలు.

**ధనుస్సు:** సంగీత సాహిత్యలపై ఆసక్తి చూపుతారు. అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు.

**మకరం:** పనులలో పురోగతి సాధిస్తారు. మిత్రులను కలిసి ఆనందంగా పొందుతారు.

**కుంభం :** మాటల చాతుర్యంతో చాలా వ్యవహారాలు చక్కదిద్దుతారు. వస్తు సేకరణ.

**మీనం :** విద్యా, సిరిసంపదలు పొందుతారు. ప్రయాణాలలో నూతన పరిచయాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

2-8Pg3exHMNWJQE.qxd:2-8Pg3exHMNWJQE.qxd 01/01/01 6:36 AM Page 1





## ఇంద్రకీలాద్రి అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించండి

**విజయవాడ ఆగస్టు 1 ప్రభాతవార్త** ప్రతినిధి: విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) దిల్లీలో గురువారం కేంద్రమంత్రి షెకావత్‌ను కలిశారు. ప్రసాద్ పథకం కింద బెజవాడ ఇంద్రకీలాద్రి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.100కోట్లు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఎంపీ కేశినేని అభ్యర్థనపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ విషయాన్ని చిన్ని "ఎక్స్" వేదికగా తెలిపారు. దుర్గ గుడి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కుడా ఎంతో సహకరిస్తోందని తెలిపారు.

## పోలీసు భద్రత పొందేందుకు మాజీ ఏఎజి పోన్నవోలు సుధాకర్‌రెడ్డికి అర్హత లేదు - హైకోర్టు

**విజయవాడ.ఆగస్టు1, ప్రభాతవార్తప్రతినిధి:** పోలీసు భద్రత పొందేందుకు మాజీ ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డికి అర్హత లేదని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది.తనకు భద్రత కల్పించాలని కోరుతూ పొన్నవోలు దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. రాజ్యాంగ, చట్టబద్ద పదవులు నిర్వహించినంత మాత్రాన పోలీసు భద్రతకు అర్హులు కాదని ఉన్నత న్యాయస్థానం పేర్కొంది. ప్రాణహాని లేదని సెక్యూరిటీ రివ్యూ కమిటీ ఇప్పటికే క్లారిటీ ఇచ్చిందని ధర్మాసనం గుర్తు చేసింది.కమిటీ నివేదికపై అభ్యంతరాలుంటే సవాల్ చేసుకోవాలని సూచించింది. ప్రాణహాని ఉందని నిర్ధారణ జరిగి ప్రభుత్వం భద్రత కల్పిస్తే ఆ ఖర్చు పొన్నవోలు భరించాలని హైకోర్టు స్పష్టం చేసింది.పొన్నవోలు గత ప్రభుత్వంలో ఎఏజీగా పనిచేసారు.స్కిల్ స్కామ్ కేసులో ఆయన ప్రభుత్వం పక్షాన కీలకంగా వాదించారు. ప్రభుత్వం మారగానే ఆయన తన పదవికి రాజీనామా చేసారు.ఈ నేపథ్యంలో ఆయన తనకు ప్రాణహాని ఉందని ప్రభుత్వం భద్రత కల్పించేలా ఆదేశించాలని హైకోర్టును ఆశ్రయించారు.

## నాఫెడ్ కేంద్రంలో కొబ్బరి కొనుగోళ్లు ప్రారంభం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 1, (ప్రభాతవార్త) :** అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో నాఫెడ్, ఏపీ ఆయిల్ ఫెడ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొబ్బరి కొనుగోలు కేంద్రంలో కొబ్బరి కొనుగోలును గురువారం ప్రారంభించారు. ఏపీ ఆయిల్ ఫెడ్ మేనేజర్ సుధాకరరావు మాట్లాడుతూ రైతులు తమ భూమి వివరాలను ఆర్బికేల్లో నమోదు చేయించుకుని, కొబ్బరి కొనుగోలు కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతుల నుండే ప్రైయారిటీ ప్రకారం కొబ్బరిని కొనుగోలు చేశామన్నారు. స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో ఎండలో ఆరబోసిన కొబ్బరి నాణ్యత, తేమ శాతంను పరిశీలించి కొనుగోళ్లు ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో కృషివల కోకోనట్ ఫార్మర్స్, ప్రొడ్యూసర్స్ కంపెనీ చైర్మన్ గణపతి వీర రాఘ వులు, కంపెనీ సీఈఓ అడ్డాల గోపాలకృష్ణ, రైతులు ఉప్పుగంటి భాస్కరరావు, నక్కా భాస్కర రావు, గుత్తుల చంటి పాల్గొన్నారు.

# పొద్దుపొడవక ముందే తలుపు తట్టి 'పెన్షన్'



నిరుపేదలకు మైనారిటి ప్రజల వార్డుల్లో పెన్షన్లు పంపిణి చేస్తున్న ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో తెల్లారకనే పొద్దుపొడవకనే పేదవాని ఇల్లు తలుపుతట్టి ప్రభుత్వం సామాజిక పెన్షన్‌ను అందించారు.శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో సచివాలయ ఉద్యోగులకు కమిషనర్ ఎం.రమేష్‌బాబు బుధవారం సాయంత్రం సమావేశం ఏర్పాటు చేసి కలెక్టర్ గారు యాప్ ఓపెన్ చేయకముందే శ్రీకాళహస్తిలో పెన్షన్లు పూర్తి అయ్యాయని సచివాలయ ఉద్యోగులకు సూచించారు.ఈ మేరకు ఉద్యోగుల ఆయా వార్డుల్లో వేకువజాము 5గంటల నుంచే తలుపుతట్టి ప్రభుత్వం అందించిన రూ.4వేల పెన్షన్లను కొందరికి రూ.6వేలు, మరికొందరికి రూ.10వేలు పెన్షన్లను అందించారు.దాంతో నిరుపేద ముఖంపై నవ్వు కనబడింది.

**బాబు జవాబుదారి తనానికి నిదర్శనం:** శ్రీకాళహస్తిలోని 32వ వార్డు దర్గా మిట్టలోని మైనారిటి ముస్లింలు నివాసముంటున్న ప్రాంతాల్లో గురువారం శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ప్రభుత్వం ప్రకటించిన పెన్షన్లను పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు శాశ్వత పథకాలు అందించే సత్తా ఒక్క చంద్రబాబునాయుడకే ఉందన్నారు. నిరు పేదలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవటంలో ఆయనకు ఆయనే సాటి అన్నారు. గతంలో పరిపాలించిన వారు

### ఇచ్చిన మాట నిలబెట్టుకోవటం బాబు నైజం : ఎమ్మెల్యే

'రుణాంధ్రాగా'మారి బొక్కసం ఖాళీ చేసి పరిపాలన అందించారన్నారు. అయితే చిల్లి గవ్వ లేకున్నా అధికారి చేపట్టిన వెంటనే నిరుపేదలకు ఇచ్చిన మాట ప్రకారం నెల పెన్షన్ నాలుగువేల రూపాయలతో పాటు మూడు నెలల బకాయిలు రూ.3వేలు కలిసి ఒక్కొక్కరికి రూ.7వేలు అందించారన్నారు. రెండవ నెల కూడా పెదలు ఇబ్బంది పడకూడదని రూ.4వేలు పెన్షన్‌ను నిరుపేదల ఇంటికి పంపి తలుపు తట్టి అందించినారన్నారు. శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో సుమారు 8287 మంది పెన్షన్ దారులు కాగా 99శాతం మందికి అందించినారని ప్రభుత్వ నిర్ణయం అమలులో చొరవ చూపిన సచివాలయ సిబ్బందిని అభినందించారు.ఓ వైపు రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయి ఉన్నా సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు రాబట్టుటకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రేయింబవళ్ళు పరిశీలిస్తున్నారు. కేంద్రంపై వత్తిడి తెచ్చి నిధుల వేటలో పరుగులు తీస్తున్నారని సుధీర్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి చొరవకు తోడు ఉప ముఖ్య మంత్రి సహాకారంతో కేంద్రంలోని పెద్దలతో చర్చలు జరుపుతూ నిధులు రాబట్టుటకు కృషి చేస్తున్నారని వివరించారు. శ్రీకాళహస్తి అభి వృద్ధికి కూడా ప్రత్యేక నిధులు కోరామని నివేదికలు సమర్పించామని సభల్లో తెలిపారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాన్ని దివ్యక్షేత్రంగా అభి వృద్ధికి చిరునామాగా మార్చుటకు ప్రయత్నిస్తున్నామని ప్రజలు సహాకరించాలని సుధీర్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## బాబు చెప్పిందే చేస్తారు.. చేసేది చెప్తారు

### - క్రీడా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

**రాయచోటి, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పెన్షన్ దారులను పెట్టుకొని ప్రతి నెల వారికి 1వ తేదీ అందరికంటే ముందుగానే 7 గంటలలోపే పింఛన్లు అందేలా నువ్వు చర్యలు తీసుకుంటూ వృద్దులకు, వితంతువులకు, వికలాంగులకు తదితరులకు సచివాలయ సిబ్బంది ద్వారా అందజేయడం జరిగిందని దీంతో అవ్వా, తాత ముఖాలలో చిరునవ్వు కనిపిస్తోందని ఎన్నికల ముందు చంద్రబాబు చెప్పిందే చేస్తారని చేసేదే చెప్తారని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సందర్భంగా రాయచోటి పట్టణంలోని మాసాపేట టీ కొట్టులో ఒక సామాన్య వ్యక్తిలా టీ తాగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కార దిశగా ముందుకు వెళ్లారు. ఉదయం 6 గంటల నుంచి రాయచోటి పట్టణంలోని వివిధ వార్డులలో మంత్రి పెన్షన్లు పంపిణీ చేశారు. రాయచోటి ప్రాంతంలోని పలు మండలాల్లో మంత్రి పర్యటించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. రాయచోటి జిల్లా అభివృద్ధి పథంలో నడిపించడమే కాకుండా రాయచోటిని రాష్ట్రంలోనే ఒక మంచి పర్యాటక ప్రాంతంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాయచోటిని ఆదర్శ జిల్లాగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నా రన్నారు.



## శాంపిల్ 'లడ్డూ'లేవి?

### -క్వాలిటీ ముడిసరుకులతో తయారీ ఎప్పుడు?

**ప్రభాతవార్త ప్రతినిధి - తిరుమల:** ఏడుకొండలవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటి పవిత్రంగా,ప్రియంగా భక్తులు స్వీకరించే "లడ్డు"నాణ్యత ప్రమాణాలు పెంచి మరింత రుచికకంగా లడ్డూప్రసాదాలు భక్తులకు అం దించే దెప్పుడనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. లడ్డూల నాణ్యత లేదని, రుచికరంగా ఉండటం లేదని గతంలో భక్తుల నుండి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో టిటిడి ధర్మకర్తలమండలి, టిటిడి ఉన్నతాధికారులు ప్రసాదాల నాణ్యత తీసికట్టుగా మార్చారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడం, సాక్షాత్తు కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి భక్తుడైన ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు తిరుమలపవిత్రతను, స్వామివారి ఖ్యాతిని కాపాడేందుకు చర్యలు తీసుకున్నారు. తొలి అడుగుగా టిటిడికి నూతన సమర్థవంతమైన ఐఏఎస్ అధికారి జె.శ్యామలరావును ఇఒగా నియమించారు. ఆయన రావడంతోనే సామాన్య భక్తుల దర్శనాలు, క్యూలైన్లలో సౌకర్యాలు మెరుగుపరచడం, అన్నప్రసాదాలు నాణ్యత, లడ్డూప్రసాదం నాణ్యత ,రుచిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఏకంగా ఆలయ పోటు కార్మికులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో లడ్డూల నాణ్యత తీసికట్టుగా ఉండటం వెనుక కారణాలను ఆరా తీసి, అందుకు లోపాలను కనుగొన్నారు. నాణ్యతతో కూడిన నెయ్యి ప్రధానమని తెలుసుకున్నారు. ఆ దిశగా అడుగులు వేసి నూతన ప్రయోగాత్మకంగా నంబర్‌వన్ క్వాలిటీ ఉన్న ముడిసరుకులు నెయ్యి, శనగపిండి, జీడిపప్పు, ఎండుద్రాక్ష, యాలకులు తెప్పించుకుని లడ్డూలు తయారు చేసి, వాటి నాణ్యత పరీక్షించాలని భావించారు. ఇప్పుడు ఆ చర్యలు మొదలయ్యాయి. నాణ్యత శాంపిల్ లడ్డూలు తయారైతే వాటి రుచి,నాణ్యత పరిశీలించి భక్తులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రస్తుతం టిటిడి అదనపు ఇఒగా సమర్థవంతమైన అధికారి చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి బాధ్యతలు చేపట్టారు.ఆయన స్వామివారి కైంకర్యాలు, ప్రసాదాల తయారీ నాణ్యతగా ఉండాలని చూస్తున్నారు. ఒక్కో లడ్డూ ధర 50 రూపాయలకు టిటిడి భక్తులకు విక్రయిస్తున్నా లడ్డూల నాణ్యత తీసికట్టుగా తయారైందని, లడ్డూప్రసాదంలో జీడిపప్పు, ఎండుద్రాక్ష,కుంకుమపువ్వు మిశ్రమం అస్సలు కనిపించడం లేదని, చక్కెరశాతం ఎక్కువగా ఉందని గతంలో భక్తుల నుండి ఫిర్యాదులు. నాణ్యత ఉన్న నెయ్యి.శనగపిండి, ఎండుద్రాక్ష, జీడిపప్పు, యాలకులు తెప్పించి లడ్డూలకు వాడాలని పోటు అధికారులకు ఇఒ సూచించారు.

# తిరుమల సమాచారం

## జులైలో వెంకన్న హుండీ ఆదాయం రూ.125కోట్లు

**తిరుమల,ఆగస్ట్ 1ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీ కాసులవాడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి నూతన ఏడాదిలో వరుసగా జులై మాసం లోనూ కానుకల రూపంలో హుండీ ఆదాయం వందకోట్లరూపాయలుపైగానే రికార్డు చేకూరింది. దాదాపు 125కోట్ల రూపాయల పైగానే ఆదాయం నమోదైంది. జులైనెలకు సంబంధించి గత 31రోజుల హుండీ ఆదాయం 125కోట్లు దాటడం విశేషం. దేశ విదేశాల్లోని భక్తులు తమ ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు భారీగా తరలివస్తున్నారు. తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో హుండీకి నగదు, నగలు సమర్పించుకోవడం కనిపిస్తోంది. ఇందుకు నిదర్శనంగా గతనెలకు సంబంధించి హుండీ ఆదాయం గమనిస్తే రోజువారీగా దాదాపు 4కోట్లు రూపాయలు పైమాటగానే చేకూరింది. భక్తుల రద్దీతో బాటు మొక్కుబడుల రూపంలో కానుకలు హుండీకి భారీగానే చేరాయి. ప్రతిరోజూ సరాసరి 4కోట్లు రూపాయలు వరకు హుండీ ఆదాయం లభించింది. జులైలో వరుసగా 1వతేదీ సోమవారం 4.91కోట్లు రూపాయలు, 2వతేదీ 4.09కోట్లు, 4న 4.23కోట్లు, 9వతేదీ 4.51కోట్లు, 11న 4.23కోట్లు, 12న 4.69కోట్లు, 15న 4.72కోట్లు రూపాయలు అలాగే 16వతేదీ ఆణివార ఆస్థానం రోజున 4.15కోట్లు రూపాయలు వరుసగా హుండీకి రాబడి చేకూరింది. ఇక మిగిలిన రోజుల్లో సరాసరి 3.50కోట్ల రూపాయలు వరకు ఆదాయం రావడం విశేషం. సహజంగా వేసవి సెలవులు ఏప్రిల్, మే నెలలో, ఆ తరువాత సెప్టెంబర్, అక్టోబర్‌నెలల్లో హుండీ ఆదాయం 130కోట్లురూపాయలవరకు నమోదవుతుంది. ఇక భక్తుల విషయానికి వస్తే గత నెలలో సరాసరి 23లక్షలపైగానే భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడుగా, ఏటా వార్షిక ఆదాయం ఐదువేలకోట్లరూపాయలు పైగానే చేకూరుతున్న ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి కోటీశ్వరుడుగానే గణాంకాలు చెబుతున్నాయి. గత ఏడాది జులైలో హుండీ ద్వారా 139.45కోట్లు రూపాయలు ఆదాయం చేకూరింది.

## అందరికీ మంచి జరగాలని ప్రార్థించాం

### -విశ్రాంత డిజిపి రాముడు



**తిరుమల,ఆగస్ట్ 1ప్రభాత వార్త ప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల ప్రజలకు మంచి జరగాలని, దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు విశ్రాంత డిజిపి జె వెంకటరాముడు తెలిపారు. గురువారం ఉదయం ఏడుకొండల వేంకటేశ్వరస్వామివారిని కుటుంబంతో కలసి విఐపి బ్రేక్‌లో దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమల సిఐలు విజయకుమార్, సత్య నారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు.

## సేవాభావంతో విధులు: తిరుమల విజిలెన్స్ వింగ్ విఎస్ఓ రామ్‌కుమార్



**తిరుమల,ఆగస్ట్ 1ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానమ్ ధార్మికసంస్థలో విజిలెన్స్ సెక్యూరిటీ విభాగాన్ని బలోపేతం చేయడంలో భాగంగా తిరుమల విజిలెన్స్ వింగ్ విఎస్ఓగా నెట్టం తులసీ వెంకట రామ్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. దేవుని చెంత సేవాభావంతో తన విధులు నిర్వహిస్తానని ,స్వామివారి ఆశీస్సులతోనే తిరుమలలో పనిచేసే అవకాశం కలిగిందని తెలిపారు. వింగ్ విఎస్ఓగా నియమితులైన రామ్‌కుమార్ గురువారం ఉదయం కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. అనంతరం తన సిబ్బందితో విజిలెన్స్ విదులు, ఆలయంలోపల క్యూలైన్లలో తనిఖీలు, భక్తులకు అంకితభావంతో, నిజాయితీతో సేవాభావ సేవలు అందించాలని సూచించారు. అనంతరం ఆయన శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వేద పండితులు వేదా శీర్వచనం అందుకున్నారు. కాగా తిరుమ లలో విజిలెన్స్ వింగ్ విఎస్ఒ గిరిధర్‌ను పోలీసు హెడ్‌క్వార్టర్స్‌కు బదిలీ చేసిన విషయం విదితమే. విఎస్ఒగా బాధ్యతలు చేప్టిన రామ్‌కుమార్ గతంలో ఉమ్మడి చిత్తూరుజిల్లాలో తిరుపతి,చిత్తూరులో ఎస్ఐ, సిఐగా, డిఎస్పీగా పలు చోట్ల సమర్థవంతంగా విధులు నిర్వహించారు. చిత్తూరు ఎస్‌బి డిఎస్పీగా పోలీసుశాఖలో తనదైన శైలిలో క్రిందిస్థాయి పోలీసు అధికారులతో సమన్వయంతో పనిచేశారు.

# హై వే రాబరీకి పాల్పడిన నిందితుల అరెస్ట్!

### పదిహేడు లక్షల నగదు, ఐదు లక్షల బంగారం సీజ్!

**విజయనగరం, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి** హైవే రాబరీకి పాల్పడిన నిందితులను విజయనగరం జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. ఇద్దరు నిందితుల నుంచి పదిహేడు లక్షల ముప్ఫై ఐదు వేల నగదుతో పాటు ఐదు లక్షల విలువ చేసే బంగారాన్ని సీజ్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. జిల్లాలోని పూసపాటిరేగ పీఎస్ పరిధిలో జాతీయ రహదారిపై 2023లో రాబరీ జరిగిందని, అప్పటి నుంచి నిందితులు పరారీలో ఉన్నారని చెప్పారు. అయితే సదరు నిందితులను సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారని చెబుతూ ఒడిశా రాష్ట్రం పర్లాకిమిడికి చెందిన బియ్యం వ్యాపారి కోట్ల వంశీకృష్ణ తన ఖాతాదారుల నుంచి యాభై లక్షలు వసూలు చేసి కారులో వస్తుండగా నిందితులు విజయనగరం జిల్లా పూసపాటిరేగ జాతీయ రహదారిపై ఆయనను అడ్డగించారని తెలిపారు. నిందితులు వంశీకృష్ణ కళ్ళల్లో కారం జల్లి ఆయన వద్ద ఉన్న యాభై లక్షలు కాజేసి పరారయ్యారని ఎస్పీ జిందాల్ వివరించారు. ఈమేరకు అప్పట్లో పూసపాటిరేగ పీఎస్‌లో కేసు నమోదైందన్నారు. బాధితుడు వంశీకృష్ణ కారు డ్రైవర్ ఇచ్చిన సమాచారం మేరకే నిందితులు ఒక బృందంగా ఏర్పడి ఈ రాబరీకి పాల్పడినట్లు గతంలో నిర్వహించిన విచారణలోనే వెల్లడైందన్నారు. ఈ కేసులో కారు డ్రైవర్‌తో సహా ఆరుగురిని గతంలోనే అరెస్ట్ చేసి 5.70 లక్షలు రికవరీ చేశామన్నారు. కానీ ఈ కేసులో ప్రధాన నిందితుడు పర్లాకిమిడికి చెందిన రుద్రపంక్తి మధు దోపిడీలో దోచుకున్న డబ్బులో ఎక్కువ మొత్తాన్ని తీసుకుని పరారయ్యాడని ఎస్పీ చెప్పారు.



అప్పటి నుంచి ఇతడి కోసం గాలిస్తున్న పోలీసులకు ఎట్టకేలకు దొరికాడని తెలిపారు. తనతో ఈ దోపిడీకి పథక రచన చేసింది లాయర్ దారపు గోపాలకృష్ణ అని మధు విచారణలో తెలిపాడని,

ఈమేరకు సదరు లాయర్‌ని కూడా అరెస్ట్ చేసి అతడి నుంచి కూడా నగదు స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ జిందాల్ వివరించారు.

## రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

### - మల్బరీ పట్టు గుడ్ల సాగుతో ఆదర్శంగా నిలిచిన రైతుకు ముఖ్యమంత్రి అభినందనలు

**అనంతపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త బ్యూరో** మల్బరీ పట్టు గుడ్ల సాగుతో ఆదర్శంగా నిలిచిన రైతుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. గురువారం మడకశిర మండలం గుండుమలలోని పెన్షన్ల పంపిణీ కార్యక్రమం అనంతరం ఆయన మల్బరీ సాగు చేస్తున్న షెడ్‌ను సందర్శించి రైతులతో మాట్లాడుతూ.. మల్బరీ సాగులో మరింత ఆర్థిక అభివృద్ధి చెంది నలుగురికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. మల్బరీ సాగు రైతు జి.ఆర్. రంగనాథన్ సాగు చేస్తున్న పట్టు పురుగుల షెడ్‌ను ముఖ్యమంత్రి నారా చ ంద్ర బాబు నాయుడు సందర్శించడం చెపూప్పలేనంత సంతోషాన్ని ఇచ్చిందన్నారు. గత 15 సంవత్సరాల నుంచి మా కుటుంబం తన తండ్రి సాయంతో మల్బరీ సాగును జీవనోపాధిగా ఎంచుకుని రెండున్నర ఎకరాల్లో మల్బరీ సాగు చేస్తున్నామని అన్నారు. 2022లో పట్టు పరిశ్రమ శాఖ ద్వారా 58:24 వస్తీర్ణంతో పట్టుపురుగుల పెంపకపు షెడ్డును నిర్మించుకొని పట్టు పురుగుల గుడ్ల పెంపకాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. మల్బరీ తోటను రెండు బాగాలుగా చేసుకొని 300 చొప్పున పట్టు



మల్బరీ సాగు రైతులతో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

గుడ్లు పెట్టుకొని 260 కేజీల వరకు పట్టు గుడ్లను పొదిగించి కెజికి సుమారు 400 నుంచి 450 వరకు ధర పొంది ప్రతి పంటకు సుమారుగా 90 వేల వరకు ఆదాయం పొందు తున్నానని అన్నారు.

ఈ మల్బరీ సాగుకు 30వేల వరకు ఖర్చు పోను ప్రతి పంటకు 60వేలు లాభం వస్తుందన్నారు. పట్టు పురుగుల గుడ్లను పెంచుతూ సంవత్సరానికి ఎనిమిది పంటలు పొందుతూ నాలుగు లక్షల ఎనభై వేల వరకు ఆదాయం లభిస్తుందన్నారు.

# ప్రభుత్వ విజిలెన్స్ దర్యాప్తు వేళ టిటిడి ఇంజనీర్లు బదలీలు

### - ఆంతర్యమేమిటనే అనుమానాలు

**తిరుమల,ఆగస్ట్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానమ్‌లో గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో...ధర్మకర్తలమండలి, ఉన్నతాధికారుల పాలనలో భారీగా నిధులు ఇంజనీరింగ్ పనులకు మళ్ళించి, కమీషన్లు దండుకున్నారనే ఆరోపణల నేపథ్యంలో టిటిడిలో ఇంజనీర్ల బదిలీలు ఆసక్తికరంగా మారింది. మూడునెలల కాలంలో వేలకోట్ల రూపాయలు ఇంజనీరింగ్ విభాగంకు మళ్లించి నిధులు దుర్వినియోగం, అక్రమాలు అవినీతి జరిగాయనేది ఆరోపణలు. ఈ ఆరోపణలతో టిడిపి కూటమి ప్రభుత్వం విచారణకు ప్రభుత్వ విజిలెన్స్‌కు ఆదేశించింది. ప్రభుత్వ విజిలెన్స్ అధికారులు ఆధారాలను సేకరించారు. దర్యాప్తు ఒకొలిక్కి వస్తున్న తరుణంలో ఉన్నఫళంగా ఇంజనీర్లను పూర్తిగా ప్రక్షాళన చేయడం,

వారిని ఒకచోటునుండి మరో చోటుకు బదిలీ చేస్తూ గురువారం సాయంత్రం టిటిడి ఇఒ శ్యామల రావు ఉత్తర్వులు జారీ చేశారు. తిరుమలలో టిటిడి ఎస్ఇ 2 ఇంజనీర్ పి.జగదీశ్వర్‌రెడ్డిని ఎస్ఇ 3స్థానంలో నియమించారు. అక్కడ సత్యనారాయణను తప్పించారు. ఇఇ డివి శ్రీహరిని డిప్యూటీ సిఇ (అడ్మిన్)గా నియమించారు.

# రైల్వే సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావించిన అనంత ఎంపి

### - కొవిడ్‌లో రద్దుచేసిన రైళ్లను పునరుద్ధరించాలి
### - తుంగభద్ర ఎక్స్‌ప్రెస్‌ను గుంతకల్లు వరకు పొడిగించాలి
### - లోక్ సభలో ఎంపి అంబికా లక్ష్మినారాయణ

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 1 ప్రభాతవార్త** అభివృద్ధిలో వెనుకబడిన ఉమ్మడి అనంతపురం జిల్లాలో గతకొన్నేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న కీలకమైన అనేక ప్రజా సమస్యలను అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ అనంత ప్రజావాణిని పార్లమెంట్‌లో వినిపించారు. బుధవారం రాత్రి పార్లమెంట్‌లో రైల్వే బడ్జెట్‌పై జరిగిన చర్చలో ఆయన ఉమ్మడి అనంతపురం, రాయలసీమ జిల్లాల ప్రజలు ఎదుర్కొంటున్న అనేక రైల్వే సమస్యలను పార్లమెంట్ ద్వారా రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లారు. తన నియోజకవర్గంఓలని గుంతకల్లు పట్టణంలో అధిక భాగం రైలు మార్గాలతో ఉన్నందున ప్రజలు అనేక ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా ధర్మవరం గేట ; కసాపురం బ్రిడ్జి వద్ద అండర్ పాస్‌లు, రైల్వే ట్రాక్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించి ఉన్నందువల్ల విద్యార్థులు దాదాపు 3 కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. అక్కడ కనీసం ద్విచక్ర వాహనాలు (టూవీలర్స్) వెళ్లే విధంగా ఒక అండర్ పాస్‌ను నిర్మించాలన్నారు. బళ్లారి గేట్ వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి (ఆర్ ఓ బి) నిర్మించాలని కోరారు. గుంతకల్లు-బెంగుళూరుల మధ్య పగలు రైలు సర్వీసులను నడపాలని తద్వారా గుత్తి, అనంతపురం, ధర్మవరం, హిందూపురం వాసులకి అనుకూలంగా ఉంటుందన్నారు. కావున ఈ మార్గంలో కొత్త రైలుని ప్రవేశపెట్టాలని కోరారు. ప్రస్తుతం సికింద్రాబాద్-కర్నూలు-సికింద్రాబాద్‌ల మధ్య తిరిగే తుంగభద్ర ఎక్స్‌ప్రెస్‌ను గుంతకల్లు వరకు పొడిగించాలని కోరారు. అనంతపురం జిల్లా బాగా వెనుకబడిన ప్రాంతం కాబట్టి రైల్వే మంత్రి కొంచెం ప్రత్యేక శ్రద్ధ వహించి ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని కోరారు. అనంతపురం జిల్లాలో హార్టికల్చర్ పెద్ద ఎత్తున ఉన్నప్పుడు కిసాన్ ట్రైన్స్ నడిచేవి, వాటిఇని పున:ప్రవేశ పెట్టాలని కోరారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో రద్దు చేసిన విజయవాడ-బెంగుళూరు కంటోన్‌మెంట్-విజయవాడ సహా రద్దు చేసిన పాసింజర్ రైళ్లను పునరుద్దరించాలని కోరారు.



పార్లమెంట్‌లో రైల్వే బడ్జెట్‌పై జరిగిన చర్చలో ఉమ్మడి అనంతపురం జిల్లా రైల్వే సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావిస్తున్న ఎంపి అబికా లక్ష్మినారాయణ

వార్త

దుష్టులు తమ తప్పులను దాస్తారు,
మంచివాళ్లు తమ తప్పుల్ని తెలియచేస్తుంటారు.

-హెచ్. లాంగ్‌ఫెలో

# పతనం అంచున ప్రజారోగ్యం!

జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే లక్ష్యంతో దేశ ప్రజలను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు గత ఏడున్నర దశాబ్దాలుగా లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశారు, చేస్తూనే ఉన్నారు. అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలు ప్రజారోగ్యం విషయంలో పాలకులు తీసుకోవల్సిన చర్యల గురించి రాజ్యాంగంలో స్పష్టంగా పొందుపరిచారు. ఇన్నేళ్లు గడిచిపోయినా అందరికీ సంపూర్ణ ఆరోగ్యం సంగతి దేవుడెరుగు. కనీస ఆరోగ్య వసతులు కల్పించడంలో పాలకులు విఫలమయ్యారనే చెప్పొచ్చు. ఫలితంగా ప్రజారోగ్యంపై దాడుల పరంపర కొనసాగుతూనే ఉంది. కొన్ని వ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యం కావడం లేదు. కొత్త మందులు, చికిత్సలు, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించుకుంటున్నా అంతకు రెట్టింపు స్థాయిలో కొత్త కొత్త వ్యాధులు వస్తున్నాయి. దేశ వ్యాప్తంగా కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. లక్షలాది మంది ప్రాణాలు వదులుతున్నారు. నిన్న మొన్నటి వరకు ప్రపంచాన్ని చిగురుటాకులా వణికించిన కరోనా రక్కసి శాంతించినా అప్పుడు వాడిన మందుల ప్రభావం నుండి ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది కోలుకోలేకపోతున్నారు. రకరకాల వ్యాధులతో కుప్పకూలిపోతున్నారు. కిడ్నీ సమస్యలు పెరిగిపోయాయి. డయాలసిస్ కేంద్రాలు ఎన్నిపెట్టినా సరిపోవడం లేదు. వయసుతో సంబంధం లేకుండా ఇరవైయేళ్లలోపు ఉన్న యువకులు కూడా గుండెపోటుకులోనై క్షణాల్లో ప్రాణాలు వదులుతున్నారు. కేన్సర్ వ్యాధి విజృంభించిపోతున్నది. చికిత్స కొంతవరకు అందుబాటులోకి వచ్చినా వ్యయం భరించడం మాత్రం సామాన్యులకు అలవికావడం లేదు. ఇక దోమల ద్వారా వస్తున్న వ్యాధులు అన్నీఇన్నీ కావు. గతంలో వచ్చిన డెంగ్యూ, స్వైన్‌ఫ్లూ, ఎబోలా, చికెన్ గున్యా ఒకటేమిటి రకరకాల వ్యాధులు విస్తరిస్తున్నాయి. ముఖ్యంగా సీజన్ మారినప్పుడల్లా ఈ వ్యాధుల విజృంభణ పెరిగిపోతున్నది.డెంగ్యూ వ్యాధి ఇటీవల విజృంభించినట్లు వార్తలు అందుతున్నాయి. ఆదివారం ఇంటర్ విద్యార్థి ఒకరు ఈ వ్యాధి సోకిన మరుసటి రోజే ప్రాణాలు వదిలాడు. తెల్లకణాలు పడిపోయిన కారణంగా ఆ విద్యార్థి మరణించినట్లు డాక్టర్లు చెబుతున్నారు. అయితే వీటిల్లో కొన్ని వ్యాధుల నుండి రోగనిరోధక శక్తి ఉన్న వారు బయటపడే అవకాశాలున్నట్లు డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు.ఒక్క అల్లోపతి డాక్టర్లే కాదు, ఆయుర్వేదం, హోమియో, తదితర అన్ని విభాగాల డాక్టర్లు వైద్యరంగ నిపుణులు శరీరంలో ఇమ్యూనిటీని పెంచుకోవాలని సలహాలు ఇస్తున్నారు. ఇవి ఇప్పుడు కొత్తగా చెప్తున్న విషయం కాదు. ఏనాటి నుంచో చెప్తున్నారు. ఇందులోని వాస్తవాలు ప్రజలకు కూడా తెలియంది కాదు. అయినా రోగనిరోధక శక్తి ఎందుకు పెంచుకోలేకపోతున్నారు? కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? తదితర అంశాలు పరిశీలించాల్సిన తరుణమిది. రోగనిరోధక శక్తి ఒక్కరోజులోనో, ఒక నెలలోనో పెరిగేదీ కాదు. బాల్యం నుంచి మంచి పోషక విలువలైన పౌష్టికాహారాన్ని అందించాలి. ఏమేరకు అందిస్తున్నామో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పౌష్టికాహార లోపంతో కోట్లాది మంది నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. అర్థాకలితో అలమటించేవారి సంఖ్య కోట్లల్లో ఉన్నారు. వారిలో రోగనిరోధక శక్తి ఎలా వస్తుం ది? ఎక్కడ నుంచి వస్తుంది? మరోపక్క కాలుష్యం ప్రజారోగ్యాన్ని కాటువేస్తున్నది. కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు దాదాపు కాగితాలకే పరిమిత మవుతున్నాయి. వాయు, నీటి కాలుష్యం అదుపు తప్పిపోతుందనే చెప్పొచ్చు. ముఖ్యంగా వర్షాలు ఆరంభమై చలికాలం వస్తుందంటే దేశంలో ఢిల్లీతో సహా ఎన్నో నగరాల పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది.వాయుకాలుష్యం తారాస్థాయికి చేరుకున్న సందర్భాల్లో పాఠశాలలకు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు ప్రకటించాల్సిన పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఢిల్లీయే కాదు దేశంలోని అనేక నగరాలు, పట్టణాలు, వాయు, నీటి కాలుష్యాలతో అతలాకుతలమవుతున్నాయి.వాయుకాలుష్యాన్ని తగ్గించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నా లు అంతగా సఫలీకృతం కావడం లేదు. ఇంకొకపక్క కల్తీ ప్రజారోగ్యంపై దాడి చేస్తూనే ఉన్నది. ఈ కల్తీ ఆహారాలతో దేశంలో కోట్లాది మంది వివిధ రకాల జబ్బులకు గురవుతున్నారు. ఇక ధూమపానం కూడా కేన్సర్ లాంటి జబ్బులను పెంచేందుకు తనవంతు కృషిచేస్తున్నది.పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండకపోతే ఊపిరితిత్తులు, గొంతు స్వరపేటిక కేన్సర్ నుండి తప్పించుకోలేవని డాక్టర్లు సూచిస్తున్నారు. అయితే దీనిపై అవగాహన పెంచేందుకు అవసరం మేరకు ప్రయత్నాలు జరగడం లేదు. మద్యపానం కూడా ప్రజారోగ్యంపై హాని కలిగిస్తుందన్న విషయం పెద్దలకు తెలియంది కాదు. ప్రధానంగా చీప్ లిక్కర్‌ను ప్రవేశపెట్టి ఆదాయాన్ని పెంచుకునే పెద్దలు దానివల్ల కలుగుతున్న అనర్థాలు ముఖ్యంగా ప్రజారోగ్యానికి జరుగుతున్న హానిని పణంగా పెట్టిధనా ర్జన చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. ఇలాంటి ఎన్నో ప్రజారోగ్యానికి కారణాలవుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు మనసుపెట్టి ఆలోచించాలి. పెరుగు తున్న అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వరంగంలోని ఆస్పత్రులను, సిబ్బందిని పెంచడం తోపాటు, కనీస మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

గౌరవం అన్నది పదవులు, హోదాలు పొందడంలో లేదు. పదవులు, గౌరవవాదులకు మనం అర్హులం అనే భావనలోనే గౌరవం ఉంటుంది.



-అరిస్టాటిల్

అతి సామాన్యమైన జీవితం గడపడానికి ఆసక్తి, అధికమైన ఆలోచనా శక్తి గొప్పవారి జీవిత సూత్రాలు.



-వి.జాన్సన్

# బాల్యవివాహాలను అరికడితేనే సమాజ పురోగతి

**బాల్య వివాహాల నిషేధం చట్టం 2006 మతాలకు అతీతంగా హిందూ, ముస్లిం, క్రిస్టియన్, పార్శీ తదితరులందరికీ చట్టం వర్తిస్తుంది. బాల్యవివాహాలు పిల్లలకు విద్య, ఆరోగ్యం, దోపిడీ నుండి రక్షణ లాంటి ప్రాథమిక మానవ హక్కులను నిరాకరిస్తాయి. చదువును భవిష్యత్తు అవకాశాలను పరిమితం చేస్తూ పాఠశాల నుండి తప్పుకునేలా ఈ వివాహాలు చేస్తాయి.బాలలు గృహహింస, దుర్వినియోగానికి గురవుతారు. ఈ బాల్యవివాహాలు శిశుమరణాలు, ప్రసూతి మరణాలు, లైంగికంగా సంక్రమించే అంటువ్యాధులు వంటి ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. పేదరికాన్ని శాశ్వతం చేస్తాయి. ఆర్థిక అవకాశాలను పరిమితం చేస్తాయి. బాల్య వివాహాలు మానసిక గాయాలకు దారి తీయవచ్చు. డిప్రెషన్, ఆందోళన చెందుతారు. సామాజిక ఒంటరితనాన్ని పెంచుతుంది. ఇది కుటుంబం, సమాజం నుండి వేరుచేయడానికి దారితీస్తుంది.**

డిజె మోహనరావు

మైనర్ ముస్లిం బాలికకు 18యేళ్లలోపు వివాహాన్ని నిర్వహించారనే ఆరోపణలపై గత నెల 15వ తారీఖున కేరళ హైకోర్టు బాల్యవివాహాల నిషేధ చట్టం మతంతో సంబంధం లేకుండా భారతీయ పౌరులందరికీ వర్తిస్తుందని, బాల్య వివాహాల నిషేధం చట్టం 2006 మతంతో సంబంధం లేకుండా భారతీయ పౌరులందరికీ వర్తిస్తుందని, ప్రతి భారతీయుడు మొదట పౌరుడు, ఆ తరువాత మాత్రమే ఒక మతంలో సభ్యుడు అవుతాడు, పౌరసత్వం మొదటిది, మతం ద్వితీయమైనది అని తీర్పు ఇవ్వడం చాలా హర్షించదగ్గ విషయం. తీర్పులోని ఒక్కొక్క వాక్యం ఆణిముత్యం లాంటిది. ముందు మనం భారతీయులం అనేది విస్తృత అర్థాన్ని ఇస్తుంది.దేశంలో మతం అనేది వ్యక్తిగతం. దేశం మొత్తం మీద 'ఒకే దేశం, ఒకే చట్టం' గురించి ఆలోచించవలసిన సమయం ఆసన్నమైంది. బాల్య వివాహాలు శతాబ్దాలుగా వివిధ సంస్కృతులు, ప్రాంతాలలో కొనసాగుతున్న ఒక లోతైన సామాజిక సమస్య. బాలల శారీరక, మానసిక, సామాజిక శ్రేయస్సుపై బాల్యవివాహం హానికరమైన ప్రభావాలను గుర్తించి అనేక దేశాలు బాలల హక్కులను రక్షించడానికి చట్టాన్ని రూపొందించారు. మన దేశంలో బాల్య వివాహాల సమస్యను పరిష్కరించడానికి, మైనర్ల సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి సమగ్ర చట్టపరమైన ఫ్రేమ్ వర్క్‌గా బాల్యవివాహాల నిషేధ చట్టం 2006లో ఆమోదించబడింది. భారతదేశంలో 2.4 కోట్లకుపైగా బాలవధువులు ఉన్నట్లు నివేదికలు తెలుపుతున్నాయి. జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే (యన్‌యఫ్‌హెచ్‌యస్) ప్రకారం ప్రపంచంలోని ఆరు కోట్ల బాల్య వివాహాల్లో 40 శాతం మనదేశంలోనే జరుగుతున్నాయి. ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఉమెన్ ప్రకారం ప్రపంచంలో బాల్య వివాహాల రేటులో మనదేశం 14వస్థానంలో ఉంది. విభిన్న వివాహ సంప్రదాయాలు, ఆచారాలు ప్రాంతాలు, కులాలు, తెగలు ఉండడం వలన దేశంలోని వాయువ్య ప్రాంతంలో ఆగ్నేయం కంటే బాల్యవివాహాల రేటు ఎక్కువగా ఉంది. బీహార్, రాజస్థాన్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో బాల్యవివాహాల రేటు ఎక్కువగా ఉంది. పశ్చిమబెంగాల్, బీహార్, త్రిపురలలో 20నుండి 24 వయస్సు గల స్త్రీలలో 40శాతం కంటే ఎక్కువ మంది 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సుగల వారు ఉన్నారు. కేరళలో 18 యేళ్లలోపు వివాహం చేసుకున్న మహిళలు 2015-16లో 7.6 శాతం నుండి 2019-20లో 6.3 శాతానికి చేరుకున్నారు. యన్‌యఫ్‌హెచ్‌యస్ 2019-21 ప్రకారం 20 నుండి 24 మధ్య వయస్సుగల స్త్రీలలో 23 మంద 18 సంవత్సరాల కంటే ముందే వివాహం చేసుకున్నారు. 2005-06 యన్‌యఫ్‌హెచ్‌యస్-3 సర్వేలో 47శాతం నుండి 2015-16 యన్‌యఫ్‌హెచ్‌యస్ సర్వే-4లో 27 శాతానికి తగ్గాయి. బాల్య వివాహాల నిషేధం చట్టం 2006 మతాలకు అతీతంగా హిందూ, ముస్లిం, క్రిస్టియన్, పార్శీ తదితరులందరికీ చట్టం వర్తిస్తుంది. బాల్యవివాహాలు పిల్లలకు విద్య, ఆరోగ్యం, దోపిడీ నుండి రక్షణ లాంటి ప్రాథమిక మానవ హక్కులను నిరాకరిస్తాయి. చదువును భవిష్యత్తు అవకాశాలను పరిమితం చేస్తూ పాఠశాల నుండి



తప్పుకునేలా ఈ వివాహాలు చేస్తాయి.బాలలు గృహహింస, దుర్వినియోగానికి గురవుతారు.ఈ బాల్యవివాహాలు శిశుమరణాలు, ప్రసూతి మరణాలు, లైంగికంగా సంక్రమించే అంటువ్యాధులు వంటి ఆరోగ్యసమస్యలకు దారితీయవచ్చు. పేదరికాన్ని శాశ్వతం చేస్తాయి. ఆర్థిక అవకాశాలను పరిమితం చేస్తాయి. బాల్య వివాహాలు మానసిక గాయాలకు దారి తీయవచ్చు. డిప్రెషన్, ఆందోళన చెందుతారు. సామాజిక ఒంటరితనాన్ని పెంచుతుంది. ఇది కుటుంబం, సమాజం నుండి వేరుచేయడానికి దారితీస్తుంది. బాల్యవివాహాలు అంతర్జాతీయ మానవ హక్కుల చట్టం సంప్రదాయాలను కూడా ఉల్లంఘిస్తాయి. కేరళ వందశాతం అక్షరాస్యతకు ప్రసిద్ధి చెందింది. కానీ దశాబ్దాల క్రితం బాల్యవివాహాల నిషేధ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత కూడా కేరళలో బాల్యవివాహాలు జరుగుతున్నాయనే ఆరో పణలు వినడం విచారకరం అని కోర్టు తెలిపింది. విచారక రమైన విషయం ఏమిటంటే బాల్య వివాహాల నిషేధచట్టం అందరికీ వర్తింపచేసినప్పటికీ మహమ్మదీయ చట్టం ప్రకారం యుక్తవయస్సు వచ్చిన తర్వాత ముస్లిం యువతి వివాహం చేసుకునే మతపరమైన హక్కును అనుభవిస్తుందని పేర్కొంటూ ఇక్కడ పిటిషనర్లు బాల్య వివాహాన్ని సమర్థించేందుకు ప్రయత్నిస్తున్నారని కోర్టు అసహనాన్ని వ్యక్తం చేసింది. ఆధునిక సమాజంలో పెళ్లి కోసం ఎటువంటి బలవంతం ఉండకూడదు. ఎక్కువ మంది అమ్మాయిలు చదువుపై ఆసక్తి కలిగి ఉంటారు. వారు చదువుకోవచ్చు. వారి జీవితాన్ని ఆనందించనివ్వండి. వారి తల్లిదండ్రుల ఆశీర్వాదంతో వారు మెజారిటీ వయసు సాధించినప్పుడు వారే నిర్ణయించుకుంటారు. వారి జీవితానికి భాగస్వామి అవసరం. అది సరైన దశలో జరగనివ్వండి. ఈ విధంగా బాల్యవివాహాలను సమాజం నుండి నిర్మూలించవచ్చు అని కోర్టు పేర్కొంది. బాల్య వివాహాలపై అవగాహన కల్పించడంలో, నిషేధించడంలో ప్రింట్, విజువల్ మీడియా కీలకపాత్ర పోషించాలని సూచించింది. పాట్నా, పంజాబ్, హర్యానా, ఢిల్లీ హైకోర్టు ముస్లింలకు చట్టం వర్తించదని పేర్కొన్న కొన్ని నిర్ణయాలతో కోర్టు తన అసమ్మతిని తెలిపింది. భారతదేశంలో బాల్యవివాహాల ఆచారం మొదటిసారిగా 1929లో బాల్యవివాహ నిరోధక చట్టం చట్టబద్ధంగా నిషేధించబడింది. ఈ చట్టం 1978లో మహిళలకు కనీస వయస్సును 18యేళ్లకు, పురుషులకు 21 యేళ్లకు పెంచింది. బాల్యవివాహాల నిషేధ చట్టం (2006) 1978 చట్టం స్థానంలో అదే కనీస వయో పరిమితులను కలిగి ఉంది. బాల్య వివాహాల నిషేధ సవరణ బిల్లు 2021 ఆడవారి కనీస వివాహ వయస్సును 21 సంవత్సరాలకు పెంచాలని కోరింది. ఈ బిల్లు విద్య, మహిళలు, పిల్లలు, యువత, క్రీడలస్టాండింగ్ కమిటీకి డిసెంబరు 21, 2021న సిఫార్సు చేయబడింది. బాల్యవివాహాలు అమ్మాయిలు, అబ్బాయిలు ఇద్దరినీ ప్రభావితం చేస్తాయి. అయితే ఆడపిల్లలను అసమానంగా ప్రభావితం చేస్తాయి. బాలికలబాల్యాన్ని తుంచి వేస్తాయి. వారి విద్యను, ఆర్థిక అవకాశాలను తగ్గిస్తాయి. గృహహింస, లైంగిక వేధింపుల ప్రమాదాలను పెంచుతాయి. ప్రసూతి మరణాలు, రోగాల రేటును పెంచుతాయి. చిన్న తల్లులకు జన్మించిన పిల్లలు అధిక మరణాల రేటును కలిగి ఉంటారు. బాల్య వివాహాలను అంతం చేయడం బహుళ వ్యవస్థల సమన్వయంతో కూడిన చర్యతో మాత్రమే సాధ్యమవుతుంది. ప్రతీ వివాహం అధికారికంగా నమోదును తప్పనిసరి చేయాలి. బాలికలకు సాధికారత కల్పించాలి. బాలికలకు వారి కుటుంబాలకు ఆర్థిక మద్దతు కల్పించాలి. బాలికలకు ఉన్నతమైన నాణ్యత కలిగిన విద్యను అందించాలి.చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలను ఏర్పాటు చేయాలి. బాల్యవివాహాల నిషేధఅధికారులు ప్రజలలో అవగాహన కల్పించాలి. చట్టాలను అమలు చేయాలి.వేగంగా శిక్షలుఖరారు చేయాలి. అతిక్రమించినవారిపై ఉక్కుపాదం మోపాలి. ●

# సబ్ కా వికాస్‌కు బిసిలు అర్హులా? అనర్హులా?

దుండ్ర కుమారస్వామి

దేశంలో ఉన్న జనాభాలో ఎక్కువ మంది బిసిలే అనే విషయం తెలిసినా కూడా కేంద్రంలో ఉన్న భారతీయ జనతాపార్టీ బిసిలకు అన్యాయం చేస్తూనే వస్తోంది. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో కూడా బిసిలకు ఇచ్చింది ఏమీలేదు. మరోసారి కేంద్రం బిసిలకు అన్యాయం చేసిందని పద్దులు చూస్తుంటే స్పష్టంగా అర్థమవుతోంది. దేశవ్యాప్తంగా 80కోట్ల మంది బిసిలు ఉన్నారు. అలాంటిది కేవలం రూ. 2,300 కోట్లు కేటాయించడం అత్యంత దారుణం. బిసిలను కనీసం పట్టించుకోలేదు. బిసిలు ఇప్పటికే అత్యంత వెనుకబడి ఉన్నారని ఓవైపు బాధపడుతూ ఉంటే మరోవైపు కేంద్ర ప్రభుత్వం ప్రతి యేడాది బిసిలకు వెన్నుపోటు పొడుస్తూ బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ ఉంది. అటు కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా వెన్నుపోటు పొడుస్తూ వస్తోంది. బిసిల వెన్నుతడతాం అని చెప్పే నాయకులంతా వెన్నుపోటు పొడవడానికే తమ సమయం కేటాయిస్తున్నారని స్పష్టంగా అర్థమైపోతోంది. బడ్జెట్‌ను సవరించి బిసిలకు రూ.2లక్షల కోట్లు కేటాయించాలి. దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతూ ఉండడమేకాకుండా అట్టడుగు వర్గాలపై తీవ్రమైన వివక్ష చూపిస్తోంది కేంద్రప్రభుత్వం. కేంద్రప్రభుత్వం ఒబిసిల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయకుండా కాలం వెళ్ళించడమే కాకుండా ప్రతిబడ్జెట్‌లోనూ బిసిలకు నిధుల కేటాయింపులు చేయకుండా అన్యాయం చేస్తోంది. మహిళా బిల్లులో బిసిలకు సబ్ కోటా,బిసిరిజర్వేషన్ల పెంపువంటి ముఖ్యమైన అంశాలను పరిగణనలోకి తీసుకోకపోవడంతోనే బిసిలు వ్యతిరేకంగా ఉన్నారు.కేంద్రం బిసిలకు అన్యాయం చేయగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంమాత్రం బిసిలకుమంచి చేయడానికి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. బిసి వెల్ఫేర్‌కు రూ.9,200 కోట్లు, ఎస్సీ వెల్ఫేర్‌కు రూ.33,124 కోట్లు, ఎస్టీ వెల్ఫేర్‌కు రూ.17,056 కోట్లు, మైనార్టీ సంక్షేమానికి రూ. 3,003 కోట్లు ప్రతిపాదించారు. ఎంబిసి కార్పొరేషన్‌కు రూ. 400 కోట్లు,ఉచిత కరెంట్ కోసం రూ.100కోట్లు,రజకులకు రూ. 150 కోట్లు, వడ్డెర కార్పొరేషన్‌కు రూ.50 కోట్లు, ఇతర వర్గాలకు రూ.50 కోట్ల చొప్పున ప్రభుత్వం కేటాయించింది. బిసి కాలేజీలు, స్కూళ్లకు రూ.552 కోట్లు, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్‌కు రూ.700 కోట్లు కేటాయించారు. ఆత్మగౌరవ భవనాల కోసం రూ.100కోట్లు కేటాయించారు. రాష్ట్రప్రభుత్వం బిసిడిక్లరేషన్‌లో భాగంగా స్థానికసంస్థలలో బిసిలకు 23 శాతం నుంచి 42 శాతం పెంచుతామని ప్రకటించింది. కులగణన చేపట్టి బిసి కమిషన్ నివేదిక ఆధారంగా బిసిలకు రిజర్వేషన్లు పెంచుతామన్నారు.స్థానికసంస్థలలో బిసి రిజర్వేషన్ ఉపవర్గీకరణ చేస్తానం కూడాచెప్పారు.రిజర్వేషన్ పెంచడంవల్ల బిసిలకు రాజకీయ ప్రాతినిధ్యం లభిస్తుంది. కాబట్టి తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్లు పెంచాలి.కులగణన జరిగిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతామని పెద్దలిచ్చిన మాటనునిలబెట్టుకోవాలి. ●

# పశ్చిమ దేశాలపై పెను రుణభారం

బి.లలితానంద ప్రసాద్

యూరప్‌లో కొత్త ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయి. అవి ప్రజలు ఎన్నుకున్నవి. కానీ అధికారంలోకి వస్తున్న వారికి వారసత్వం లాగా అప్పుల కుప్పలు సంక్రమిస్తున్నాయి. దీనితో అక్కడి వారు ఆశించిన నూతన మార్పులు చేయడానికి వనరులు పరిమితం.ఇటు ఫ్రాన్స్ అటు బ్రిటన్ రెండుదేశాల్లో ప్రభుత్వ వ్యయం, బడ్జెట్‌లోటులు జిడిపిలో అధికశాతం కొవిడ్ స్థాయికన్నా ఎక్కువగా ఉన్నాయి. ఆర్థికవృద్ధి మందగించింది. రుణ పరిమితులతో వ్యయం పెరిగింది. ప్రభుత్వ వ్యయంపై ఒత్తిడి పెరిగింది. వీటి పర్యవసానం బడ్జెట్‌పై ప్రతిఫలిస్తుంది. తక్కువ వ్యయం,అధిక పన్నులు తప్పనిసరి అవుతాయి అని ఆర్థికవేత్తల భావన. కానీ రాజకీయాలలో వారు దీనికి అంగీకరించరు పౌరుల మాదిరిగానే. పైగా వారు సాహస వ్యయప్రణాళికలు సూచిస్తారు. ఈ విషయాలలో అన్ని పక్షాలు పరస్పరం పోటీపడతాయి. ఫ్రాన్స్‌లో ఇటీవల అదే జరిగింది. ఏ ఫ్రెంచ్ పార్టీ కూడా తాను ఏవిధంగా ఈవ్యయం లోటు జిడిపిలో ఐదు శాతాన్ని తగ్గించేది చర్చించలేదు. ఇది యూరోపియన్ యూనియన్ నిర్దేశిత ప్రమాణాల అతిక్రమణ క్రమశిక్షణ చర్యల ప్రక్రియకు దారితీస్తుంది. ఫ్రెంచ్ ప్రభుత్వబాండ్లను పెద్దస్థాయిలో ఆదరించిన పెట్టుబడిదారులు ఇప్పుడు అధిక రుణభారం కారణంగా ఆందోళన చెందుతున్నారు. స్టాండర్డ్ అండ్ పూర్ సంస్థ మే నెలలో వారి పరపతి రేటింగ్‌ను ఏఏకి తగ్గించింది. బ్రిటన్లో అధికారానికివచ్చిన లేబర్‌పార్టీ ప్రజాసేవలపై ఖర్చుని పెంచుతాను అంటూ సూచిస్తుంది. దీని ప్రతిపాదనలు అందుకు తగిన రీతిలో ఉన్నట్లు లేవు అంటున్నారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిస్కల్ స్టడీస్, లండన్ మేధో కూటమి ఇటీవల అన్ని పార్టీలని ఆరోపించింది. వారి ప్రణాళికలను,అవాస్తవిక ప్రతిపాదనలని తప్పు పట్టింది. కఠిన నిర్ణయాలు తప్పనిసరి అని భావించింది. వృద్ధిఎంతో నిరాశజనకంగా ఉంది. రుణాలపై వడ్డీభారం అధికంగాఉంది.భద్రతా పరిస్థితులు యుద్ధానంతరం చరిత్రలో బ్రిటన్‌లో ఎన్నడూలేనంత అధ్వాన్నంగా ఉన్నాయి. బ్రిటన్‌లో ప్రభుత్వ రుణభారం జిడిపితో పోల్చినప్పుడు 104 శాతానికి పెరిగింది. ఇది 2019లో 86శాతం కాగా 2007లో 43శాతం మాత్రమే. ఫ్రాన్స్‌లో జాతీయ రుణం జిడిపికి 112శాతం. ఇది 2019లో 97శాతం కాగా 65శాతం మాత్రమే 2007లో. ఇవి అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రకారం. ప్రభుత్వ బడ్జెట్‌లోటు సంపన్న పశ్చిమ దేశాల్లో కొవిడ్ ముందు కన్నా మూడు శాతం పర్సంటేజ్ పాయింట్లు ఉండటం కీలకాంశం. క్యాపిటల్ ఎకనామిక్స్ ప్రకారం.దీని అర్థంపాక్షికంగా అధిక వడ్డీరేట్లు,అధిక వ్యయం కొవిడ్‌తో సంబంధం లేకుండా ఉండటం అన్నారు. అగ్రరాజ్యం అమెరికా అన్నింటా ఉన్నట్లే ఈ రుణ విషయంలోను అగ్రస్థానంలో ఉంది.ఐఎంఎఫ్ విస్తృత కొలమానం ప్రకారం ఇక్కడ ఈ రుణభారం జిడిపికి 123 శాతం. 2019లో 108 శాతం నుండి పెరిగి పెరిగి ఈ స్థాయికి వచ్చింది.ఇదే సమయంలో ఫెడరల్ రిజర్వ్ రుణభారం 78 శాతం నుండి 97శాతానికి పెరిగింది. అయినప్పటికీ ప్రస్తుత అధ్యక్ష పోటీలో ఉన్న ట్రంప్ గాని ఉంటారో లేదో తెలియని ఊగిసలాడే డెమొక్రటిక్ అభ్యర్థి బైడన్‌గాని ఈఅంశాన్ని తమ ప్రాధాన్యత క్రమంలో ఉంచలేదు. ఐఎంఎఫ్ అంచనాల ప్రకారం అమెరికా వార్షికబడ్జెట్‌లో జిడిపిలో 6.5 శాతం. ఇది దగ్గర దగ్గర సంపన్న దేశాల్లో అధికంగాగల జపాన్‌కు సమీపంలో



ఉండడం గమనార్హం. అయితే అమెరికా యూరోప్ కన్నా వివిధ రీతుల్లో మెరుగుదలలో ఉంది.అవి అధికఆర్థిక వృద్ధి, వయో దామాషాల సమతుల్యత, అంతర్జాతీయ ప్రమాణాలు రీత్యా అధిక పన్నులు విధించే అవకాశం లాంటివి. ఇవికాక భౌగోళిక, సాంకేతిక నైపుణ్య, విశ్వవ్యాప్త మేధోఆకర్షిత లక్షణాలు లాంటివి ఉన్నాయి. ఇక అధిక విలువగల, నిలువ సామర్థ్యం గల డాలర్ల ఆధిపత్యం ఉండనే ఉంది. అస్థిర ప్రపంచ లావాదేవీలలో పెట్టుబడిదారులు సహజంగానే వీరి బాండ్ల కొనుగోలుకు మొగ్గుచూపే అవకాశం ఎలాగూ ఉంటుంది. గతంలో రెండోప్రపంచ యుద్ధం అనంతరం ప్రభుత్వ రుణభారం జిడిపిలో అధికంగానేఉండేది. కానీ అప్పుడు ఆయా ప్రభుత్వాలు అధిక ఆర్థికవృద్ధి ద్వారా,సైనిక వ్యయం తగ్గించడం ద్వారాదాన్ని అధిగమించగలిగాయి అప్పటి ప్రభుత్వాలు. కానీ ఇప్పుడు ఎక్కడ ఖర్చు తగ్గించాలో తెలియని దిక్కుతోచని స్థితి. ఈ దేశాల్లో పెరుగుతున్న వయోవృద్ధులు, ఆరోగ్య సంరక్షణపై పెరుగుతున్న వ్యయం, పెన్షన్లు లాంటివి నానాటికీ పెరుగుతూనే ఉన్నాయి. ప్రజా ఆరోగ్య సంరక్షణ రీత్యా అవన్నీ తప్పనిసరి.ప్రభుత్వ వ్యయం తగ్గించడానికి అంచనాలు తగ్గి ప్రభుత్వం పాత్ర ప్రజారోగ్యంలో తగ్గటమే. ఈఅంచనాలు రెండో ప్రపంచయుద్ధం అనంతరం గణనీయంగా పెరిగాయి. ఇవి వృద్ధిలోటుతో సర్దుబాటుకు తోడ్పడటం లేదు అంటున్నారు అధికారులు.ఇవన్నీ పెట్టుబడిదారుల రిస్క్‌ను పెంచుతాయి. ముఖ్యంగా ప్రభుత్వ బాండ్ల కొనుగోళ్ల వ్యవహారంలో వీటిపై వచ్చే ఆదాయంపై సంశయాలు రేకెత్తిస్తాయి.2022లో బ్రిటన్ అప్పటి ప్రధాని లీజ్‌ట్రస్ టాక్స్ తగ్గింపుతో పెరిగిన రుణాల వలన అంతలోనే ఉపసంహరించారు. ఇదేవిధంగా ఇటలీలో 2018లో అధిక వ్యయంతో కూడిన జారీ చేసిన బాండ్స్ అంతలోనే ఉపసంహరించారు. అక్కడి ప్రధాని గియోర్గియో మెలోని ఇంతవరకు పెట్టుబడిదారుల వ్యతిరేకతని తప్పించుకోగలిగారు. ఖర్చులను తగ్గించడం ద్వారా, బ్రెష్సెల్స్ ఒప్పందాలకు రాజీగా దీని ద్వారానే ఇటలీ ఫ్రాన్స్‌లాగా లోటు గైడెన్స్‌ని ఉల్లంఘించినట్లు ప్రకటించింది. కానీ అక్కడసంక్షేమ సమర్థకులు మెలోడీ స్థానంలోకి వస్తే ఈమె వారికి ప్రాతినిధ్యం వహించకపోవచ్చు.2023లో ఒక అధ్యయనం ప్రకారం 51 దేశాలలో ప్రజాదరణ గల అధ్యక్షులు, ప్రధానుల కాలంలో 1900-2020మధ్య కనుగొన్నది వారుఆర్థికంగా ఆశించిన దాని కన్నా దిగువస్థానంలో ఉన్నారని గమనించింది. గత 15 సంవత్సరాలలో తలసరి జిడిపి, తలసరి వినిమయం 10శాతం తగ్గిపోయింది.సంక్షేమ రాజ్యాలలో అవికానీ వాటితో పోల్చినప్పుడు.అదేసమయంలో రుణభారం,ద్రవ్యోల్బణం పెరుగుదల అనివార్యమవుతుంది. ఆయాదేశాల్లో రుణభారాన్ని అంతిమంగా, కారకులెవరైనా ఏ విధంగానైనను మోయవలసింది మాత్రం అక్కడి ప్రజానీకమే. రుణం వ్రణం లాంటిది.ఎప్పుడైనా, ఎక్కడైనా, ఎవరికైనా స్థల, కులాలకు అతీతంగా వ్యక్తి కుటుంబం,సమాజం, ఏదేశంలోనైనా పరిమాణం మారవచ్చు. పర్యవసాన పరిణామాలు మాత్రం ప్రమాదకరం.ఈ మానని వ్రణం అన్నిస్థాయిల్లో సదా సలుపుతూనే ఉంటుంది. పైన పేర్కొన్నవి అన్నీ ప్రజాస్వామిక దేశాలు.పెట్టుబడి దేశాలే. రెండూ పర్యాయపదాలుగా పరిఢవిల్లుతుంటాయి. సమస్త వనరులు కొందరికి, అష్టకష్టాలు అందరికీ పంచుతుంటాయి. ఇంతకాలం ఈ రుణభారాలు అన్నీ ఏదో లాటిన్ అమెరికా, ఆఫ్రికన్, ఆసియాలోని కొన్ని బడుగు దేశాలకే పరిమితంగా భావించేవారు. పై వివరాలు పశ్చిమ సంపన్నదేశాలు సైతం వీటికి అతీతం ఏమీ కాదని రుజువు పరుస్తున్నాయి. అయితే అంకెల వివరాలు ఇచ్చే సంస్థలు,నిపుణులు, మేధావులు ఎవరు కూడా వాటి వెనుక ఉన్న 'ఆర్తి' తాలూకు వాస్తవాలు, వాటి కారణంగా ఆయా దేశాల్లోని బడుగు జీవుల అవస్థలు, దైనందిన జీవితంలో వారు ఎదుర్కొనే సమస్యలు ప్రస్తావన, విశ్లేషణలు ఇవ్వరు. తెచ్చిన రుణాలను సద్వినియోగంచేసి నప్పుడేకదా సామాన్యులకు మేలుజరిగేది.ప్రపంచ మానవాళి శ్రేయస్సు దృష్ట్యా ఇకముందు అయినా వీటిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.ఎంతో నమ్మకంతో మార్పును ఆశించి ఆయాదేశాల్లోని ప్రభుత్వాలను మారుస్తున్నప్పటికీ అక్కడి ప్రజానీకం జీవన స్థితిగతులు నానాటికి దిగజారటం మానవాళి పట్ల ఆయా ప్రభుత్వాల, అక్కడి నేతల నైతికత,విజ్ఞత,మానవీయ విలువలపట్ల విశ్వసనీయతను ప్రశ్నార్థకం గావిస్తున్నాయి. ●

# ప్రజావాక్కు



## నరకాలుగా మారుతోన్న నగరాలు

ఢిల్లీ నడిబొడ్డున పేరు మోసిన ఒక కోచింగ్ సెంటర్‌లో వరదనీటిలోమునిగి ముగ్గురువిద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం అత్యంతబాధాకరం. సివిల్‌సర్వీస్ పరీక్షలకు మంచి కోచింగ్ సెంటర్‌గా ఆ సంస్థకు దశాబ్దాల చరిత్ర ఉంది. రాజధాని నగరంలో ఉన్న ఆ సెంటరు నిబంధనలకు వ్యతిరేకంగా భవనం బేస్‌మెంట్‌లో లైబ్రరీ నిర్వహిస్తోంది. విద్యార్థులుముగ్గురూ అందులో చిక్కుకుని మరణించిన వారే. బేస్‌మెంట్‌ని పార్కింగుకోసం, లేదా స్టోర్‌రూమ్‌గా మాత్రమే వినియోగించాలని ఒక నిబంధన. దాన్ని లైబ్రరీగా మార్చి సొమ్ము చేసుకోవడం ఆ సంస్థ కక్కుర్తి. అలా ప్రాణాపాయం కలిగే అవకాశం ఉన్నా నిబంధనల్ని అతిక్రమించినా పట్టనట్టు వ్యవహరించడం, లేదా లంచాలు తినిఉపేక్షించడం నగరపాలక సంస్థనిర్వాకం.సంస్థ నిర్వాహకులైన వారిజోలికి ఎవరూ వెళ్లలేదు. ఇదీ పరిస్థితి.

-డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరం

## పనులు వేగవంతం కావాలి!

**అమరావతి** రాజధాని రైలుమార్గానికి కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించడం, ఆపై సంబంధిత డిపిఆర్ సిద్ధంగా ఉందని రైల్వే అధికారులు ప్రకటించడం రాష్ట్ర రాజధాని నిర్మాణానికి మరో అడుగుపడినట్లే. అయితే పనులు వేగవంతం కావడానికి రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు రైల్వేశాఖతో పూర్తి సమన్వయంతో పని చేయాలి. ఎక్కడా ఎటువంటి అవాంతరాలు రాకుండా అందరి సమిష్టి కృషితోనే అభివృద్ధి ప్రాజెక్టులు సాకారంఅవుతాయి. ఇదేసందర్భంలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని రాజధానికి కొత్త రైలు మార్గంతో అన్ని వైపుల నుంచి ఇప్పటికే ఉన్న రైలు మార్గాలకు అనుసంధానం చేయాలి. ఈ దిశగా సమగ్ర సర్వే చేపట్టాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## అమ్మకు అక్షరమాల

అమ్మ ప్రేమ అనంతం అంటే అతిశయోక్తికాదు. నవమాసాలు మోసి, కనిపెంచి, విద్యాబుద్ధులు నేర్పి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యతతో సఫలీకృతులవుతారు. రెండక్షరాల అనురాగానికి హద్దులుండవు.తల్లి వయో భారంతో తుదిశ్వాస ఎంత బాధలోకి నెడుతుందో అనుభవపూర్వకంగా తెలిసింది. అలాంటి వారిని తరతరాలుగా గుర్తుంచుకుంటారు.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

## రాయల్టీ రాష్ట్రాల హక్కు

మైనింగ్, ఖనిజ కార్యకలాపాలపై రాయల్టీ విధించే హక్కు రాష్ట్రాలకున్నదని సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం గురువారం వెలువరించిన తీర్పు చారిత్రాత్మకమైనది. తీర్పుతో పదమూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ అతిపురాతనమైన కేసు పరిష్కృతంకావడం మరోరికార్డు. రాయల్టీ అనేది పన్నువంటిది కాదని, రాయల్టీని విధించే అధికారం రాష్ట్రాలకు ఉన్నదని ధర్మాసనం స్పష్టం చేయడం ఫెడరలిజానికి బలంచేకూర్చే అంశం. ఖనిజాలను కలిగి ఉన్న భూమిపై రాయల్టీని వసూలు చేసే రాష్ట్ర ప్రభుత్వ హక్కును ఈ తీర్పులో భాగంగా సుప్రీంకోర్టు సమర్థించింది. అక్కడి ప్రభుత్వాలు ఇప్పుడు తమ భూభాగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న మైనింగ్ కంపెనీలపై అదనపు సుంకాలు వసూలు చేసేందుకు దీని ద్వారా అవకాశం ఏర్పడుతుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## కేరళకు ఆపన్న హస్తం అందించాలి

**దేవభూమి** కేరళకు ప్రకృతి విపత్తులు కొత్తేమీకాదు. కొండచరియలు విరిగి నదిలోపడి బురద మట్టి నీటి ప్రవాహం ఊళ్లను ముంచెత్తిన వయనాడ్ విపత్తు మాత్రం అతిపెద్ద విపత్తు. ఊళ్లు ఆనవాలు లేకుండా మారిపోయాయి. కొండరాళ్లు, బురద మట్టితో నిండిపోయాయి. ఈఘటనలో 270మందికి పైగా మృతదేహాలను వెలికితీశారు. మృతులసంఖ్య అంతకంతకూ పెరుగుతోంది.ఇంత భారీస్థాయిలో వర్షబీభత్సం జరుగుతుందని వాతావరణ శాఖ కూడా అంచనా వేయలేకపోయింది. బాధితులను ఆదుకోవడానికి ప్రముఖ వ్యాపారవేత్తలు,కార్పొరేట్ సంస్థలు క్రికెటర్లు, సినిమా హీరోలు ఆర్థికంగా సహాయం చేయాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## టిటిడి ధర్మకర్తల మండలిని పునరుద్ధరించాలి

**తిరుమల** క్షేత్రానికి సంబంధించి ముఖ్యమైన విధాన నిర్ణయాలు తీసుకోవడంలో ధర్మకర్తల మండలి కీలకపాత్ర పోషిస్తుంది. భక్తులకు నాణ్యమైన సేవలు,పూజలు,ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడంలో కీలకపాత్ర పోషిస్తారు. మండలి పునరుద్ధరణ ద్వారా, ఈసేవలు మరింత ప్రామాణికంగా, సమర్థవంతంగా నిర్వహించబడతాయి.నిధుల సక్రమ నిర్వహణకు, ఆర్థిక పారదర్శకతను పెంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. నూతనసభ్యులు తీసుకొచ్చే కొత్తఆలోచనలు, ఆర్థిక విధానాలు, నిధుల వినియోగం ఉత్తమంగా ఉండేలా చేయగలవు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

MN 5 PAGE-GNT:MN 5 PAGE-GNT 01/01/01 8:50 AM Page 1



# గుంటూరు వార్త

## లబ్ధిదారుల జీవనానికి పింఛన్ ఎంతో భరోసా నిస్తుంది

**జిల్లా కలెక్టర్**

**బాపట్ల,ఆగస్టు 1,ప్రభాతవార్త:** ఎన్టీఆర్ భరోసా పథకం లో 24 విభాగాల్లో వారికి రాష్ట్ర ప్రభుత్వంపెన్షన్ సదుపాయం కల్పించిదని ,ప్రభుత్వం అందించే పెన్షన్ కుటుంబ అవసరాల కోసం వినియోగించాలని జిల్లాకలెక్టర్ జె.వెంకట మురళీ తెలిపారు.బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం ,కర్లపాలెం పంచాయతి ఇందిరా నగర్లో గురువారం ఉదయం 6గంటలకే పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నేరుగా జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళీ ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత ఇందిరా నగర్లోని లబ్ధిదారులు బి.మర్రమ్మ ,షేక్ అత్తారున్నీసా, తిన్నలూరి సత్యనారాయణ తదితరులకు నేరుగా ఇంటికి వెళ్లి పింఛన్ను అందించారు. లబ్ధిదారుల యోగక్షేమాలను అడిగి తెలుసు కున్నారు. పింఛన్ను ఏ ఏ అవసరాలకు వినియోగిస్తున్నారు అంటూ లబ్ధిదారులను అడిగి తెలుసు కున్నారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం జులై నెల నుంచి పెన్షన్ దారులకు నేరుగా ఇంటి వద్దకే వెళ్ళినగదును ప్రభుత్వ యంత్రాంగం అందజేస్తుందన్నారు.లబ్ధిదారుల జీవనానికి ఈ పదకం ఎంతో భరోసా కల్పిస్తుందన్నారు. బాపట్ల జిల్లాలో 2,32,045 మంది పెన్షన్ లబ్దిదారులు ఉన్నారన్నారు. వీరికి 96,56,98.000 కోట్లు నగదు ప్రభుత్వం ఖర్చు పెడుతుందన్నారు. లబ్ది దారులు తమ జీవిత అవసరా లకు ఈ నగదు సద్విని యోగం చేసు కోవాలన్నారు. అదే విధంగా పంచాయితీలలో పారిశుద్యం అధ్వాన్నంగా ఉందని ఈగలు, దోమలు ముసురుతు న్నాయని పంచాయితీ అధికారులు ఏమి చేస్తున్నారని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు నిర్లక్ష్యం వీడి పరిస రాలు పరిశుభ్రంగా ఉంచక పోతే చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో పిడి బుచ్చిరెడ్డి, ఆర్డీఓ రవీందర్, డిపిఓ ఎంపిడివో ఇతర అధికారులు పాల్గొన్నారు.



లబ్ధిదారునకునేరుగా ఫించన్ను అందిస్తున్న జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి

## యార్డుకు 41వేలకు పైగా మిర్చిబస్తాల రాక

**గుంటూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త :** గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 41,894 బస్తాల మిర్చి గురువారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి. వీటిలో 40,795 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి. ఇంకా 20,905 బస్తాల మిర్చి నిల్వ ఉంది. కామన్ వెరైటీ 334 రకం రూ.8,000నుంచి 17,000వరకు, బడవ నంబర్ రకం రూ.9,500నుంచి 14,000 వరకు, 273 నంబర్ రకం రూ.9,000 నుంచి 12,000వరకు, 341 నంబర్ రకం రూ.9,000 నుంచి 17,000వరకు, తేజ రకం రూ.7,500నుంచి 18,700వరకు, బాడిగ రూ.8,000 నుంచి 14,500వరకు, తాలురకం రూ.4,000 నుంచి 12,000వరకు ధర పలికింది.

# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ అందేలా చూస్తాం

**మంత్రి మనోహర్**

**తెనాలి, ఆగస్టు 1 (ప్రభాతవార్త) :** కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పెన్షన్ల పంపిణీ ప్రహసనంగా మారుతుందని గత ప్రభుత్వ నాయకులు అవాకులు, చవాకులు పేలినా ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ల పంపిణీని 1వ తారీకునే ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయడంతో ప్రజలు పాలకుల చిత్తశుద్ధికి సంతోషం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. గురువారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పాల్గొన్నారు. ఉదయం నుండి రాత్రి 7గంటల వరకు మంత్రి నాదెండ్ల మనోహర్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలిస్తూ ప్రజల నుండి సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. కొల్లిపర మండలం చక్రాయపాలెం నుండి ప్రారంభమైన మంత్రి నాదెండ్ల మనోహర్ పెన్షన్ పంపిణీ పర్యటన తెనాలి మండలం అంగలకుదురు గ్రామంలో ముగిసింది. ప్రతి గ్రామంలోను మంత్రి నాదెండ్ల మనోహర్కు తెలుగుదేశం, జనసేన శ్రేణులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ పెన్షన్ పంపిణీ విధానం ప్రతి నెల 1వ తేదిన జరుగుతుందన్న సంకేతాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ రాబోయే రెండు నెలల్లో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్లు, రేషన్ కార్డులు అందించనున్నట్లు పేర్కొన్నారు. సంక్షేమ కార్యక్రమాలు ఒక నిరంతర ప్రక్రియ అని అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారురికి సంక్షేమం అందించడంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందన్నారు. ఎటువంటి సమస్య లేకుండా సచివాలయ ఉద్యోగులతోనే గత నెలలో ఏ విధంగా అయితే పెన్షన్లు ఒక రోజులో పంపిణీ చేశామో అదే విధంగా ఈనెలలో కూడా ఒక్కరోజులోనే 90శాతం పెన్షన్ల పంపిణీ చేయడం జరిగిందన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా కూటమి ప్రభుత్వం తగు ప్రాధాన్యం ఇస్తుందన్నారు. రాష్ట్రంలో రోడ్లు, సైడ్ కాల్వలు, మంచినీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు తగు ప్రాధాన్యం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, ఆయా గ్రామాల్లోని పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.





## బహుజన దళిత నాయకులు వంకధర శ్రీనివాస్ సేవలు ఎనలేనివి

**గుంటూరు విద్య,ఆగస్టు 1,ప్రభాతవార్త :** దళిత సమాజానికి బహుజన దళిత నాయకులు వంకధర శ్రీనివాస్ ఎనలేని సేవలు అందించారని పలు దళిత ప్రజా రాజకీయపార్టీల నాయకులు ప్రశంసించారు.గురువారం అంబేద్కర్ విగ్రహం ఎదుట శ్రీనివాస్కు చిన్నం డేవిడ్ విలియమ్స్ ఆధ్వర్యంలో దళిత ప్రజాసంఘాల నాయకులు పెద్దఎత్తున సత్కార కార్యక్రమాన్ని గావించారు.రాబోయే రోజుల్లో మరిన్ని దళిత ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఈ సందర్భంగా పలువురు ప్రజాసంఘాల నాయకులు సూచించారు.సమాజసేవలో మరింతగా వంకధర శ్రీనివాస్ పాల్గొనాలని నాయకులు అభిప్రాయాలను వ్యక్తంచేశారు.అంబేద్కర్,జ్యోతిబా ఫూలే వంటి మహోన్నతుల ఆశయ సాధనకు శ్రీనివాస్ చేస్తున్న కృషి ఎనలేనిది అన్నారు.రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శిగా విస్తృతమైన రీతిలో దళిత బహుజనులకు సేవలు అందించిన శ్రీనివాస్ ఎంతైనా అభినందనీయులని పలువురు ప్రశంసల జల్లు కురిపించారు.కార్యక్రమంలో ఎంపి ఎంవై రాష్ట్ర అధ్యక్షులు మేళం సునీల్ప్రకాష్,చారువాక యువజన సంఘం రాష్ట్రం అధ్యక్షుడు చిన్నం డేవిడ్ విలియమ్స్ ,నాయీబ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర జేఏసి నాయకులు తాటికొండ నరసింహారావు,రావినూతల కమలకుమారి,తదితరులు పాల్గొన్నారు.

## వర్సిటీలో ఆలిండియా స్టూడెంట్ లీడర్ ప్రవాస్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు 1,ప్రభాతవార్త : ఆలిండియా స్టూడెంట్ లీడర్ ప్రవాస్లో భాగంగా రెండురోజులు విశ్వవిద్యాలయానికి ఏబివిపి తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ వచ్చారు.ముందుగా విశ్వవిద్యాలయం విసి ప్రొఫెసర్ కె.గంగాధరరావు,రెక్టార్ ప్రొఫెసర్ రత్న షీలామణి,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సింహాచలం లను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం హాస్టల్లో మహిళా విద్యార్థులను,స్పోర్ట్స్ విద్యార్థులతో



సంభాషించారు.ఇండోర్ స్టేడియం,వ్యాయామశాల,వసతి గృహాలను,ఫైన్ఆర్ట్స్ ,గ్రంధాలయం, బొటానికల్ గార్డెన్స్ లో మొక్కలు నాటారు.క్లాసికల్ డ్యాన్స్ అండ్ మ్యూజిక్ విభాగాలను సందర్శించారు.కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మల్లవరపు పవన్కుమార్,విశ్వవిద్యాలయ అధ్యక్షురాలు దావులూరి హర్షిత,ఇన్చార్జ్ మోహన్,సెక్రటరీ మణికంఠ,గుంటూరు టెక్నికల్ సెల్ కన్వీనర్ శివగణేష్,అంబటి శాంభవి,హేమంత్రామ్,సాయి,హరిష్, శివరామరాజు,నానాజీ, భానుప్రకాష్, శ్రీనివాస్,యుగంధర్,దత్త,సిద్దు,వినయ్,గంగాధర్,తదితర కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ

**గుంటూరు విద్య, ఆగస్టు 1,ప్రభాతవార్త :** ఏఈఎల్సి 182వ ఫౌండేషన్ డే ను పురస్కరించుకొని ఏఈఎల్సి స్టీరింగ్ కమిటీ కన్వీనర్ రెవ.ఇసుకపాటి శ్యామ్కుమార్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు స్థానిక అమరావతి రోడ్డులోని ఆంజనేయ పేట,3వ లైను జోనాథన్ రెసిడెన్సిలో వస్త్రదాన కార్యక్రమం నిర్వహించినట్లు స్టీరింగ్ కమిటీ కన్వీనర్ రెవ.ఇసుకపాటి తెలిపారు.ఫాదర్ హైయ్యర్ ఆంధ్రప్రదేశ్లో అందించిన సువార్త సేవలను గుర్తుచేసుకుంటూ ఓ మహానీయుడా నీ సేవలు అజరామరం అంటూ ఇసుకపాటి ఈ సందర్భంగా కీర్తించారు. మహనీయులను తలచుకోవడం ఎంతో ఘనమని, ఫాదర్ హైయ ్యర్ ఆశయస్ఫూర్తితో ఈ తరహా సమాజ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఇసుకపాటి పేర్కొన్నారు.రానున్న రోజుల్లో ఏఈఎల్సి సంస్కరణ బాటలో నడవడానికి స్టీరింగ్ కమిటీ తనవంతు కృషి ఒక ప్రణాళికాబద్ధంగా చేస్తుందని రెవ.ఇసుకపాటి పేర్కొన్నారు.గుంటూరు నగరంలోని పలు ప్రాంతాల నుంచి మహిళలు పెద్దసంఖ్యలో విచ్చేసి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని దేవుని నామానికి కృతజ్ఞతలు తెలిపారు.



## కళ్ళం కాలేజీలో "అమ్మ పేరుతో ఒక మొక్క"

**గుంటూరు విద్య,జూలై 1,ప్రభాతవార్త :** గుంటూరు రూరల్ చౌడవరంలోని కళ్ళం ఇంజనీరింగ్ కళాశాల జాతీయ సేవ పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో కళాశాలలో ఘనంగా "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమాన్ని నిర్వహించారు.కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.ఉమాశంకరరెడ్డి మాట్లాడుతూ చెట్లు మనకు స్వచ్ఛమైన గాలీ,నీరు,ఆహారాన్ని అందిసాయని,నువ్వు చెట్టుని కాపాడితే ఆ చెట్టు నిన్ను కాపాడుతుందని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఎస్.బి.రెడ్డి మాట్లాడుతూ తల్లి పేరుమీద ఒక్క చెట్టు నాటాలని కళాశాల విద్యార్థిని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 100మొక్కలను కళాశాల ఆవరణలో నాటి మొక్కల పెంపకం ఆవశ్యకత గురించి వివరించారు.కార్యక్రమానికి కళాశాల సివిల్ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ ఎం.సతీష్ కుమార్,ఫిజికల్ డైరెక్టర్ పి.పున్నారెడ్డి ,ఎన్ఎస్ఎస్ అధికారి అసోసియేట్ ప్రొఫెసర్ దొరశీల శ్రీనివాసులు పాల్గొన్నారు.



## కనీస నిల్వలు లేని ఖాతాలపై బ్యాంకుల జరిమానా

గుంటూరు కల్చరల్.ఆగస్టు 1,ప్రభాతవార్త : సగటు నెలవారీ బ్యాలెన్స్ నిర్వహించని ఖాతాదారుల నుంచి ప్రభుత్వరంగ బ్యాంకులు కొట్లాదిరూపాయలు అపరాధ రుసుము వసూలు చేస్తన్నాయని అవగాహన సం స్థ విమర్శిస్తుంది.పేద,మద్యతరగతి ప్రజల జేబులు ఖాళీ చేసేందుకు ఎన్నిరకాల అవకాశాలు ఉన్నాయో అన్నింటిని కేంద్రం,బ్యాంకులు ఉపయోగించుకుంటున్నాయని అవగాహన సంస్థ ఆరోపిస్తుంది.2023-24ఆర్థిక సంవత్సరంలో జరిమానా పేరుతో రూ.2,331కోట్లు వసూలు చేశాయని ఆర్థికమంత్రిత్వ శాఖ గణాంకాలే తెలియజేశాయని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.గత మూడేళ్ళలో రూ.5,164కోట్లు వసూలు చేశాయని, ఒక్క ఎస్బిఐ మాత్రం జరిమానా విధించడాన్ని నిలిపివేసిందని అవగాహన సంస్థ తెలియజేస్తుంది.ఖాతాదారులకు వారి కనీస బ్యాలెన్స్ గురించి తెలిలయజేయకుండా,పాత డిపాజిట్ల గురించి వారి బంధువులకు వివరాలివ్వకుండా బ్యాంకులు చేస్తున్న అస్తవ్యస్త వ్యవహారాలపై కేంద్రం దృష్టి సారించాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## పేదల సంక్షేమానికి చంద్రబాబు కట్టుబడి ఉన్నారు : ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు క్రైమ్,ఆగస్టు 1,ప్రభాతవార్త :** పేదల సంక్షేమానికి ఇచ్చినమాటకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నసీర్ అన్నారు.గురువారం పలు వార్డుల్లో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మహ్మద్ నసీర్ పాల్గొని స్వయంగా ఆయన చేతుల మీదుగా అవ్వ తాతాలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ 2014లో రూ.200లు ఉన్న పెన్షన్ ని రూ.1000లు చేసింది రూ.1000లను రూ.2000లు చేసింది మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో పెంచిన రూ.1000లు మొత్తాని 5సంవత్సరాలు విడతల వారీగా అందిస్తే నేడు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి నెలలోనే రూ.1000లు పెంచి ఇవ్వడమే కాకుండా గడిచిన మూడు నెలలుగా కూడా కలిపి రూ.7000లు ఇచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ది అన్నారు.ఈనెల రూ.2800కోట్లు కేవలం ఒక్కరోజులోనే పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.గత ప్రభుత ్వంలో అసమర్ధుడైన ముఖ్యమంత్రి వలన రాష్ట్రం అతలాకుతలం అయిపోయిందని నేడు సమర్ధుడైన పాలకుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటే ఢిల్లీ నుంచి రాష్ట్రానికి ఏం సాధించారు.ప్రజలకు మొన్న ఇచ్చిన కేంద్ర బడ్జెట్లో చంద్రబాబు చూపించారని తెలిపారు.రాష్ట్ర రైల్వేకు రూ.9,000కోట్లు కేటాయించడం అమరావతి రాజధాని అభివృద్ధికోసం రూ.15,000కేటాయించడం పోలవరం నిర్మాణం మొత్తం ఖర్చు కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇవ్వడం మనందరం చూశామని ఈ ఘనత కేవలం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి సాధ్యమన్నారు.గత ప్రభుత్వంలో ఈ రాష్ట్రం



రాక్షస రాజ్యాంగం మారితే నేడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంక్షేమం,అభివృద్ధి,పారిశ్రామిక రంగాలతో రామరాజ్యంగా మారబోతుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఎల్లావుల అశోక్,బిజేపి నాయకురాలు శనక్కాయల రాజకుమారి,మాజీ కార్పొరేటర్ గోళ్ళప్రభాకర్,గౌస్,జాగర్లమూడి శ్రీనివాస్,ఐలా శ్రీనివాస్,దాసరి రాజా మాస్టారు ,వాణి,సలీం,హాఫీజ ,ఉస్మాన్,జమీర్,చిలుక వెంకటేశ్వర్లు,వంగర ఏడుకొండలు,నాగేశ్వరరావు జానీ,గుప్తా, అన్వర్,సూర్ శ్రీను,చల్లా అంజ నేయప్రసాద్,శంకర్,జనసేన నాయకులు సురేష్,శంకర్,ప్రసాద్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైన్స్ కళాశాల నూతన ప్రిన్సిపాల్గా ప్రొఫెసర్ వీరయ్య

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు 1,ప్రభాతవార్త :** ఆచార్య నాగారు ్జన విశ్వవిద్యాలయంలోని సైన్స్ కళాశాల నూతన ప్రిన్సిపాల్గా జువాలజీ విభాగానికి చెందిన సీనియర్ ప్రొఫెసర్ ఆచార్య కె.వీరయ్య నియమితులయ్యారు.ఈ మేరకు ఇన్చార్జ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావు నియామక పత్రాలను అందజేశారు.ఇప్పటివరకు ప్రిన్సిపాల్గా విధులు నిర్వహించిన గంగాధరరావు విసిగా నియమితులవడంతో వైస్ ప్రిన్సిపాల్ వీరయ్య ప్రిన్సిపాల్గా పదోన్నతి పొందారు.అలాగే వీరయ్య స్థానంలో వైస్ ప్రిన్సిపాల్గా ప్రస్తుతం ఓఎస్డీగా విధులు నిర్వహిస్తున్న ఫిజిక్స్ విభాగానికి చెందిన ఆచార్య ఆర్.వి.ఎస్.ఎస్.ఎన్.రవికుమార్ నియమితులయ్యారు.సీనియర్ ఫ్యాకల్టీ కేటగిరిలో ప్రిన్సిపాల్ హోదాలను భర్తీ చేసే క్రమంలో రవికుమార్ నియమితులయ్యారు.వీరి ఇరువురికి విసి గంగాధరరావు,రెక్టార్ ప్రొఫెసర్ కె.రత్నషీలా మణి,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం,ఇతర అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలు వెంటనే నిర్వహించాలి

**గుంటూరు కల్చరల్,ఆగస్టు 1,ప్రభాతవార్త :** నగర సమస్యలపై చర్చించేందుకు ఉపయోగపడే మున్సిపల్ కౌన్సిల్ సమావేశం గత 5నెలలుగా జరగటం లేదని దీంతో ప్రజలు ఎన్నుకున్న కార్పొరేటర్లు,కౌన్సిల్ వల్ల ఏమి ఉపయోగం లేకుండా పోయిందని వెంటనే కౌన్సిల్ సమావేశాలు జరిపేలా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని అవగాహన సంస్థ విజ్ఞప్తిచేస్తుంది.లోక్సభ సభ్యులు,శాసనసభ్యులు,మేయర్లు రాజకీయ విభేదాలు వీడి మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలు జరిగేలా ప్రయత్నాలు ప్రారంభించాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## కర్లపాలెం తహశీల్దార్గా సింగంశెట్టి వెంకటరత్నం బాధ్యతలు

**కర్లపాలెం,ఆగస్టు 1,ప్రభాతవార్త:** కర్లపాలెం మండల నూతన తహశీల్దార్గా సింగంశెట్టి వెంకటరత్నం గురువారం బాధ్యతలు చెపట్టారు.ఈ సందర్భంగా తహశీల్దార్ వెంకటరత్నం మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ మండల ప్రజల సమస్యలను పరిష్కరించేదిశగా కృషి చేస్తానన్నారు.రెవిన్యూ సేవల విషయంలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ప్రకాశం జిల్లాలోని పామూరు,యద్దనపూడి,కారంచేడు మండలాలల్లో తహశీల్దార్గా పనిచేశారు.అనంతరం ఎన్నికల సమయంలో నెల్లూరు జిల్లాలో బాధ్యతలు నిర్వహించారు. ఎన్నికల అనంతరం సాదారణ బదీలలో భాగంగా కర్లపాలెం తహశీల్దార్గా ఉన్నతాధికారులు అ దేశాలుఅ ందించడంలోబాధ్యతలు చెపట్టారు.నూతన తహశీల్దార్ వెంకటరత్నంను డిటి సలీమా తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.అనంతరం మండల టిడిపి అధ్యక్షులు ఏపూరి భూపతిరావుఅ ద్వర్యంలో పలువులు టిడిపి నాయకులు అయనను కలిసి అభినందనలు తెలిపారు.



### ఎంఎస్ నారాయణ కుమారుడికి డాక్టరేట్ ప్రధానం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు 1,ప్రభాతవార్త :** వర్సిటీలోని సెంటర్ ఫర్ డాక్టర్ అంబేడ్కర్ చైర్ విభాగంలో పరిశోధన చేసినందుకు ప్రముఖ సినీ నటులు ఎం.ఎస్.నారాయణ కుమార్డు ఎమ్ఎస్ విక్రమ్కు పిహెచ్డి డిగ్రీని ప్రధానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. సుధాకర్ తెలిపారు.ఏ స్టడీ ఆన్ చైల్డ్ లేబర్ ఇన రంగారెడ్డి డిస్ట్రిక్ట్ అనే అంశంపై విక్రమ్ పరిశోధన చేశారు.పరిశోధనకు పర్యవేక్షకులుగా అంబేడ్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య వై.అశోక్కుమార్ వ్యవహరించారు.విక్రమ్ హీరోగా,నటుడిగా క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటిస్తూనే న్యాయశాస్త్ర విభాగంలో పీజీ పూర్తిచేశారు. ప్రస్తుతం న్యాయవాద వృత్తిలో ఉంటూనే తనకున్న నటన పట్ల ఆసక్తితో వెబ్ సిరీస్లలో నటిస్తున్నారు.

## వర్గీకరణ తీర్పుపై మాల మహానాడు నిరసన

గుంటూరు విద్య,ఆగస్టు 1,ప్రభాతవార్త : ఎసీ ్స,ఎస్టీ వర్గీకరణపై ఆయా రాష్ట్రప్రభుత్వాలకు అధికారం ఉందని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గోళ్ళ అరుణ్కుమార్ లాడ్జి సెంటర్లోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర ్భంగా గోళ్ళ అరుణ్కుమార్ మాట్లాడుతూ వర్గీకరణ బిల్లు రాజ్యాంగ వ్యతిరేకమని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేవలం ఓటు బ్యాంకు రాజకీయం కొరకే ఇలాంటి ఎత్తుగడలు వేస్తున్నారని ఆరోపించారు.ఈనెల 9వ తేది హాలో మాల చలో ఢిల్లీ కార్యక్రమంతో ఢిల్లీలో వర్గీకరణపై పెద ్దఎత్తున ఉద్యమించనున్నట్లు పేర్కొన్నారు.కనీసం ఇప్పుడైనా మాల శాసనసభ్యులు స్పందించి మాలజాతికి జరుగుతున్న అన్యాయంపై గళమెత్తాలని,అలా జరగనప్పుడు మాలలు వారిని క్షమించరని హెచ ్చరించారు.ఈ సందర్భంగా వర్గీకరణ బిల్లులను నిరసిస్తూ నినాదాలు చేశారు.మాల మహానాడు కార్యకర్తలు పెద్దసంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తంచేస్తున్న మాల మహానాడు నాయకులు,కార్యకర్తలు


## దేశంలోనే అత్యధికంగా ఫించన్ అందిస్తున్న ఘనత సీఎం చంద్రబాబుదే

మంగళగిరి.ఆగస్టు 1,ప్రభాతవార్త : ఎన్టీఆర్ భరోసా ద్వారా దేశంలోనే అత్యధికంగా ఫించన్ లబ్ధిదారులకు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదేనని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు.మంగళగిరి నియోజక వర్గంలోని అన్ని మండలాలు,గ్రామాలు,వార్డుల్లో గురువారం వేకువజాము నుంచే కూటమి నాయకులు,కార్యకర్తలు ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.పట్టణంలోని కొత్తపేట,ఆంజనేయకాలనీ,సాయినగర్లోని ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ పాల్గొన్నారు.స్థానిక నాయకులు అధికారులతో కలిసి స్వయంగా లబ్ధిదారుల ఇళ్ళవద్దకే వెళ్ళి అవ్వతాతల్ని ఆప్యాయంగా పలకరిస్తూ ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీచేశారు. వృద్ధులు, వితంతువులు,చేనేత కార్మికులకు రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేలు,దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి రూ.10వేలు పూర్తిస్థాయిలో వైకల్యానికి గురైన వారికి రూ.15వేలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పంచుమర్తి మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో మంగళగిరి పట్టణంలో ఇంటింటికి వెళ్ళి ఫించన్లు పంపిణీలో పాల్గొనడం జరిగిందన్నారు.పింఛన్ లబ్దిదారులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం మొదటి నెల నుంచే నిలబెట్టు కుందన్నారు.మంగళగిరి లో 13,130మంది లబ్ధిదారులకు రూ.5.5కోట్ల నగదు పంపిణీచేసినట్లు తెలిపారు.పించన్ పెంపుతో లబ్ధిధారుల కళ్ళల్లో ఆనందం కనబడుతోందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు 64.82లక్షల మందికి రూ.2,737కోట్లు అందజేయడం గొప్ప విషయమన్నారు.గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఫించన్ను రూ.2వేలకు,ఇప్పుడు రూ.4వేలకు పెంచిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి,పట్టణ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు,పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్,పట్టణ బిజేపి అధ్యక్షుడు కాంద్రు భానుకిషోర్,రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు,ఎంటిఎంసీ కమీషనర్ ఆలీమ్ భాషా,డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్,అసిస్టెంట్ కమీషనర్ ప్రకాశరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విశ్రాంత బిసి ఉద్యోగులకు సన్మానం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు 1,ప్రభాతవార్త : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం బిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూలై 31,2024వరకు రిటైర్ అయిన బిసి ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం జరిగింది.వారిలో రమాదేవి, ఏడుకొండలు, టి.శివన్నారాయణ,వెంకటరత్నమ్మ,బి.తిరుపతయ్య,టి.తిరుపతయ్య లకు సన్మానం చేశారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా రాష్ట్ర బిసి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశన శంకర్రావు,యూనివర్ ్సటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సింహాచలం,సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.వీరయ్య అతిధులుగా ప్రొఫెసర్ త్రిమూర్తిరావు, ప్రొఫెసర్ మల్లికార్జునరావు,అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ రెడ్డి ప్రకాష్,బిసి యువజన సంఘం అధ్యక్షులు కుమ్మరక్రాంతికుమార్,గుంటూరు జిల్లా బిసి సంఘం అధ్యక్షుడు మల్లికార్జున,వికాస వైస్ ప్రెసిడెంట్ ఎన్.ప్రసాదరావు చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది.కేశన శంకరరావు మాటా ్లడుతూ బిసి ఉద్యోగులకు కానీ బిసి స్టూడెంట్స్కి కానీ ఏదైనా బెనిఫిట్ చేసేందుకు నేను ముందుంటానని తెలియజేశారు.రిజిస్ట్రార్ మాట్లాడుతూ యూనివర్సిటీ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బిసి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు,బోధనేతర సిబ్బంది ఎవరికైనా న్యాయం జరిగేటట్లు చూస్తానని చెప్పారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బివి ఉమా మహేశ్వరరావు,కార్యదర్శి ఎన్.శ్రీనివాస రావు,ప్రొఫెసర్ ధనలక్ష్మీ, ప్రొఫెసర్ పూర్ణచంద్రరావు,ప్రొఫెసర్ తులసీదాస్, డాక్టర్ మాధవి,టీచింగ్,నాన్ టీచింగ్, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్,డైలీ వేజెస్,టైంస్కేల్,ఎన్ఎమ్ఆర్ ఉద్యోగమిత్రులు పాల్గొన్నారు.

MN 6 PAGE-GNT:MN 6 PAGE-GNT 01/01/01 9:22 AM Page 1



# బాపట్ల జిల్లా వార్త



## కొల్లూరు తహశీల్దార్‌గా వెంకటేశ్వర్లు



**కొల్లూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త :** నెల్లూరు అర్బన్ నుండి బదిలీపై కొల్లూరు తహశీల్దార్‌గా బి.వెంకటేశ్వర్లు గురువారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా విలేఖర్లతో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సంబంధించిన సర్టిఫికెట్లు వారికి ఇబ్బంది లేకుండా త్వరగా అవకాశం కల్పిస్తామని, అంతే కాకుండా ప్రజలకు సంబంధించిన అర్జీలను తమ పరిధిలోని వాటిని పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని డిప్యూటీ తహశీల్దార్ నిరంజన్‌బాబు, రెవెన్యు ఇన్‌స్పెక్టర్ త్రివేణి, విఆర్వోలు, కార్యాలయ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## తెనాలి మండల తహశీల్దార్‌గా గోపాలకృష్ణ



**తెనాలి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అధికారుల బదిలీ అనంతరం తాజాగా గురువారం తెనాలి మండల రెవెన్యూ కార్యాలయ తహశీల్దార్‌గా గోపాలకృష్ణ ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది గోపాలకృష్ణ ఆత్మీయ స్వాగతం పలికారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి హరిదాసు గౌరీశంకర్ తహశీల్దార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం తహశీల్దార్ గోపాలకృష్ణ మీడియాతో మాట్లాడుతూ తన జన్మస్థలం విజయవాడ అయినా తెనాలితో తనకు సంబంధాలు ఉన్నాయన్నారు. ఉద్యోగ రీత్యా గుంటూరు జిల్లా చేబ్రోలు తహశీల్దార్‌గా, బాపట్ల జిల్లా కేంద్రం తహశీల్దార్‌గా, ఎన్నికల సమయంలో తిరుపతి జిల్లా తహశీల్దార్‌గా పని చేసిన తాను కలెక్టర్ ఉత్తర్వుల మేరకు తెనాలి తహశీల్దార్‌గా రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా తమ విభాగం ద్వారా మెరుగైన సేవ అందించడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఎవరూ కూడా దళారులను నమ్మి మోసపోవద్దని, వారికి ఏ సమస్య ఉన్నా రెవెన్యూశాఖ పరంగా తనను నేరుగా కలసి సమస్య పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. పేదలకు సేవ చేసే తహశీల్దార్‌గా రాణించాలన్నదే తమ అభిలాషగా తెలిపారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం: మంత్రి నాదెండ్ల మనోహర్

**కొల్లిపర,అగస్టు 1 ప్రభాతవార్త:** అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేసారు.గురువారం మండల పరిధిలోని క్రాయపాలెం,జెముడుబాడు,దావులూరు,నాగరాజుపాలెం,తూములూరు,కొల్లిపర గ్రామాల్లో మనోహర్ సబ్‌కలెక్టర్ ప్రఖార్‌జైన్‌తో కలసి లబ్ధిదారుల గృహాలకు వెళ్ళి పెన్షన్లు పంపిణీ చేసారు.ఈ సందర్భంలో పలువురు గ్రామస్తులు పెన్షన్లు ఇప్పించాలని...రోడ్లు వేయించాలని..పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా మనోహర్ మాటా ్లడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గత రెండు నెలలుగా ప్రతి నెలా 1 వ తేదీనే 90 శాతం మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో పెన్షన్లు పంపిణీ జరిగిందన్నారు.మండలంలో 9 వేల 821 మందికి పెన్షన్లు గాను రూ.4 కోట్ల 5 వేలు నగదు రూపంలో అందించామన్నారు. రానున్న రెండు నెలల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు. .రేషన్‌కార్డులు అందిస్తామన్నారు.సంక్షేమ పథకాలు అభివృద్ధితో ముందుకు వెళతామన్నారు. రోడ్లు..డ్రైనేజీ,మంచినీటికి తొలి ప్రాధాన్యత ఉంటుందన్నారు.కొల్లిపర మండలానికి రూ.3 కోట్లుతో సీసీరోడ్లు..డ్రైనేజీలు నిర్మాణాలు చేయటానికి ప్రణాళిక సిద్ధం చేసామన్నారు.అదే విధంగా రక్షిత మంచినీటిని ప్రతి ఇంటికీ అందించేందుకు రూ.70 లక్షలు మంజూరు చేయటం జరిగిందన్నారు.అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో మనోహర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యుఎస్,హౌసింగ్,అంగన్‌వాడీ,విద్య,వెలుగు,వ్యవసాయ,విద్యుత్ అధికారులతో శాఖల వారీగా రివ్యూ నిర్వహించారు.మండలంలో ఏ స్థాయిలో అభివృద్ధి పనులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి గ్రామాలను అభివృద్ధి చేయాలన్నారు.సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజల నుండి ఎటువంటి సమస్యలు రాకూడా చూచుకోవాలన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టాలన్నారు.50 శాతం సబ్సిడీపై పట్టాలను ఇప్పించకాలని రైతులు తన దృష్టికి తెచ్చారని కావున అందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని మండల వ్యవసాయాధికారి వెంకట్రావును ఆదేశించారు.కార్యక్రమంలో ఎంపీడీఓ విష్ణుప్రసాద్,ఇన్‌చార్జి తహశీల్ధార్ మూర్తి,డీఆర్‌డీపే ఎపిఎం ప్రియదర్శిని,నాయకులు గుదిబండి గోవర్ధనరెడ్డి,అడపా నారాయణరెడ్డి,భీమవరపు కిషోర్‌రెడ్డి,యర్రు వెంకయ్య నాయుడు,కట్టా శ్రీహరిరెడ్డి,అడపాల నాగేశ్వరరావు,దాసరి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు పెన్షన్లను పంపిణీ చేస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

## 17న అర్బన్ బ్యాంకు సాధారణ మహాజన సభ

బాపట్ల,ఆగస్టు01,ప్రభాతవార్త: బాపట్ల పట్టణంలోని ది బాపట్ల కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ సధారణ మహాజన సభ బ్యాంకు అవరణలో ఈ నెల 17వ తేది సాయింత్రం 4 గంటలకు నిర్వహిస్తునట్లు బ్యాంకు ఇన్‌చార్జ్ కార్యదర్శిఎ.రామగోపాల్ తెలిపారు.స్థానిక బ్యాంకు కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ రిజర్వు బ్యాంకు చే లైసెన్సు పొందిన అర్బన్ బ్యాంకు అవరణలో నిర్వహించే సాధాన మహాజనసభకు బ్యాంకు ఎ తరగతి సభ్యులందరూ హాజరు కావాలని ఆయన కోరారు.ఈ మహాజన సభలో బ్యాంకు యొక్క 2023 24 సంవత్సరానికి లెక్కలను తనిఖీ చేసి బ్యాంకు యొక్క స్టాట్యుటరీ అడిటర్ శివరామప్రసాద్ పి.అండ్ కో ఇచ్చిన అడిట్‌రిపోర్టులను ,అడిట్ సర్టిఫికెట్‌లను అమోదించట ,నికర లాభము,ఆస్తి,అప్పుల పట్టి నుమహాజన సభ అమోదం గురించి చర్చించటం,,2023 24 సంవత్సంలో బ్యాంకు కు వచ్చిన లాభాలను,బ్యాంకు బైలానెంబర్ 43 ప్రకారం పంపిణి చేయుటకు మహాజన సభ అమోదం కోరకు,బ్యాంకు ఎ తరగతి సభ్యులకు 2023 24 డివిడెంట్లు చెల్లించుటకు గురించి.అధ్యక్షుల చే తేబడు ఇతర విషయాల గురించి చర్చిండం జరుగుతుందని ఆయన తెలిపారు. కోరంలేక ఏ ఇతరకారణాల వలన మహాజన సభ వాయిదా పడినయెడల ఈ సభను మరళా ఈనెల 18వ తేదిన బ్యాంకు అ వరణలో నే నిర్వహించడం జరుగుతుందని ఆయనతెలిపారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### - ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, ఆగస్టు 1,ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో గురువారం పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ ద్వారా వృద్దులకు, వితంతువులుకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు అందించడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇంటింటికి పెన్షన్ ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ సిబ్బంది అందుబాటులో ఉన్నా బ్యాంకుల్లో వేసి లబ్దిదారులకు ఇబ్బంది పెట్టారన్నారు. ప్రతిపక్షాలపై నెపం వేసి రాజకీయ లబ్ది పొందడానికి వైకాపా ప్రభుత్వం ప్రయత్నించిందన్నారు. వారు చేసినకుట్రలను గ్రహించి ప్రజలు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. పేదలకు సంబంధించిన అంశాలను రాజకీయం చేసి లబ్ది పొందాలని చూసిన జగన్‌కు ఈ దుస్థితి వచ్చిందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికి తిరిగి లబ్దిదారులకు పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ పిన్నింటి రత్నజ్యోతి, టిడిపి నాయకులు బొర్రు రామారావు, బండ్లమూడి బాబూరావు,మాదల వెంకటేశ్వరరావు తదితరులున్నారు.



ఇంటింటికి తిరిగి పెన్షన్ అందజేస్తున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

## కొల్లూరులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ

**కొల్లూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కొల్లూరులో గురువారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో



ఎంపీడీవో లక్ష్మీకుమారి, డిప్యూటీ తహశీల్దార్ నిరంజన్‌బాబు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ త్రివేణి, విఆర్‌ఓ సురేష్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాస్వర్డ్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదు: ఎస్పీ



బాపట్ల,ఆగస్టు 1,ప్రభాతవార్త: పాస్వర్డ్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని,తేలికైన పాస్‌వర్డ్స్‌ను పెట్టుకుంటే సైబర్ కేటుగాళ్ళ చేతికి తాళాలు మనమే ఇచ్చినట్లు అవుతుందని జిల్లా ఎస్పీ తుషార్‌డూడి తెలిపారు.స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలు ఇంటర్నెట్ బ్యాంకింగ్, యూపిఐ,ఫోన్ పాస్‌వర్డ్‌ల విషయంలో కూడా చాలా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. గూగుల్,ఫేస్‌బుక్,జిమెయిల్, ఇన్‌స్టాగ్రాం,ఇంటర్నెట్,మొబైల్ బ్యాంకింగ్ ఇలా అన్నింటికి సంబందించిన పాస్‌వర్డ్‌లను గుర్తించుకోవడం చాలా కష్టమని బావించిఅన్నింటికి ఒక్కటే పాస్‌వర్డ్ పెట్టుకుంటున్నారన్నారు.ఒక్కదానిపాస్‌వర్డ్ తెలిస్తే అన్ని ఖాతాల గుట్టుసైబర్ కేటుగాళ్ళ చేతికి చిక్కుతుందన్నారు.ఇప్పటికైనా ప్రతి ఒక్కరూ అప్రమత్తం కావాలని ఆయన కోరారు.సైబర్ క్రైమ్ బారినపడకుండా ఉండెందుకు స్ట్రాంగ్‌పాస్‌వర్డ్ పెట్టుకోవడం వల్ల అధిక భద్రత లబిస్తుందన్నారు.లేదంటే బ్యాంకు ఖాతా ఖాలీ అవుతుందన్నారు.బలమైన పాస్‌వర్డ్ ఎలాసెట్ చేసుకోవాలో తెలుసుకోవాలన్నారు.పుట్టిన తేది,పెళ్ళి రోజు,పిల్లల,భాగస్వామి పేర్లు వంటివి పాస్‌వర్డ్స్‌లో పెట్టుకోవద్దన్నారు. వీటి వలన సులభంగానే పాస్‌వర్డ్‌ను హ్యాక్ చేసే ప్రమాదం ఉందన్నారు.పాస్‌వర్డ్‌ను కచ్చితంగా 8 అంకెలకంటే తక్కువ ఉండ కూడదన్నారు. అక్షరాలతో పాటు నెంబర్లు ,గుర్తుల్ని జత చేయాలన్నారు. అప్పుడే పాస్‌వర్డ్‌ని బ్రేక్ చేయడానికి హ్యాకర్‌కి కొన్ని సంవత్సరాలు పడుతుందన్నారు. ప్రతి మూడు నెలలకోసారి మీ పాస్‌వర్డ్‌ను మార్చుకుని రీ సెట్ చేసే అలవాటును పెంచు కోవాలన్నారు. అన్నిపాస్‌వర్డ్‌లను సెపరేట్‌గా ఉంచాలన్నారు .పాస్‌వర్డ్ ని ఇతరులతో ఎప్పుడూషేర్ చేయ కూడదన్నారు. పాసవర్డ్‌ని గుర్తించుకోవడం కోసం కాగితాల పై రాసిపర్సులో పెట్టుకోవడంవంటివి చేయకూడదన్నారు. సైబర్ క్రైమ్ బారిన పడిన వారు తక్షణ సహాయం కోసం 1930 కు కాల్ చేయాలని లేదా సంభందిత పోలీస్ స్టేషన్‌లలో పిర్యాదు చేయాలన్నారు.బాదితులకు అండగా పోలీస్ శాఖ అందుబాటులో ఉంటుందన్నారు.

## వేకువజామునే ఫింఛన్లు అందిస్తున్న ఘనత సీఎం బాబుదే

### -మైనార్టీ నాయకుడు పఠాన్ ఫిరోజ్‌ఖాన్

**పొన్నూరు, ఆగస్టు 1,ప్రభాతవార్త:** వేకువజామునే సామాజిక ఫించన్లను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుదేనని ముస్లీం మైనార్టీ నాయకుడు పఠాన్ ఫిరోజ్‌ఖాన్ అన్నారు. పట్టణంలోని నాల్గవ వార్డులో ఇంటింటికి తిరిగి ఫించన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఫిరోజ్‌ఖాన్ మాట్లాడుతూ అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేయగల సత్తా ఒక్క చంద్రబాబునాయుడికే ఉందన్నారు. విజన్ ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడని చెప్పారు. గత ఐదేళ్ళలో రాష్ట్రం ఎంతో వెనుకబడిందన్నారు. చంద్రబాబురాకతో మళ్ళీ రాజధాని పనులు ఊపందుకున్నాయన్నారు.కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏపి ఎంతో అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. సామాజిక పించన్లను అర్హులందరూ పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయ సిబ్బంది తదితరులున్నారు.

## డెయిరీ అభివృద్ధికి కృషి చేస్తున్న ఘనత ధూళిపాళ్ళదే

### -సంగం డెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు

**పొన్నూరు, ఆగస్టు 1,ప్రభాతవార్త:** పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి, సంగం డెయిరీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్న ఘనత సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌కే దక్కుతుందని సంగం డెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు అన్నారు. మండల పరిధిలోని మునిపల్లె, వెల్లలూరు, బ్రాహ్మణకోడూరు, జూపూడి గ్రామాల్లో సంగం పాల ఉత్పత్తిదారులకు బోనస్‌ను అందజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ సంగం డెయిరీ ఉత్పత్తిదారుల సంక్షేమ పథకానికి అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. మునిపల్లె గ్రామంలో 68మంది రైతులకు రూ.2.15లక్షలు, వెల్లలూరులో 97మంది రైతులకు రూ.1.25లక్షలు, బ్రాహ్మణకోడూరులో 45మంది రైతులకు రూ.40వేలు, జూపూడి గ్రామంలో 33మంది రైతులకు రూ.15వేలు అందజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మంచాల గ్రామంలో 50మంది పాల ఉత్పత్తిదారులకు రూ.96వేలు బోనస్‌గా అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డెయిరీ మేనేజర్ పాతూరి ఆదినారాయణ, పాల ఉత్పత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ముర్రుపాలు బిడ్డకు శ్రేష్టం

### - ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్యామల



**పొన్నూరు, ఆగస్టు 1,ప్రభాతవార్త:** పుట్టిన ప్రతి బిడ్డకు కాన్పు అయిన గంలోపు ముర్రుపాలు తాపించినట్లయితే వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కె.శ్యామల సూచించారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా జరిగిన అవగాహనా ర్యాలీలో ఆమె మాట్లాడారు. అంటువ్యాధులు సోకకుండా బిడ్డకు రక్షణ కవచంగా ఉంటుందన్నారు. చిక్కని ముర్రు పాలల్లో ప్రోటీన్స్, కార్బోహైడ్రేట్స్, మినరల్స్ ఉంటాయన్నారు. 90శాతం నీరు పాలలో ఉంటుందన్నారు. ఏడ్చినప్పుడు బిడ్డ త్రాగటానికి తగిన వేడి కలిగి ఉంటుందన్నారు. దీనివల్ల ఐక్యూ పెరుగుతుందన్నారు. ర్యాలీలో ప్లకార్డులు ధరించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డి.అక్కయ్య,గర్భిణీస్త్రీలు, బాలింతలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు అభినందనీయం - షాలెంరాజు

వేమూరు ఆగస్టు 1 ప్రభాతవార్త : రిజర్వేషన్లు వర్గీకరణ రాష్ట్ర పరిధిలో చేసుకోవచ్చని సుప్రీం కోర్టు తీర్పునివ్వడం ఎంతో అభినందనీయమని గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి షాలెంరాజు పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ గురించి సుప్రీం కోర్టు తీర్పు వెలువరించడం పట్ల వేమూరులో గ్రేస ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణ మాదిగల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా షాలెంరాజు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం గత 30ఏళ్ళుగా కృష్ణ మాదిగ అలుపెరగని పోరాటం చేశారన్నారు. నేడు సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పు వలన మాదిగ ఉప కులాలకు న్యాయం చేకూరుతుందన్నారు. టిడిపి నాయకుడు ఎల్లమాటి రాజేంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చొరవతో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు న్యాయం చేకూరిందన్నారు. దీని ద్వారా ఎస్సీ ఉపకులాలు అందరికీ సమన్యాయం చేకూరుతుందన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్‌రావుల స్ఫూర్తితో అందరికీ సమన్యాయం జరిగే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బందెల సురేష్, కూచిపూడి సుబ్బారావు, పచ్చిగళ్ళ అనీల్, దేవరాజ్, గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలుకు చంద్రబాబు కట్టుబడి ఉన్నారు: ఎమ్మెల్యే ఆనందబాబు



**వేమూరు ఆగస్టు 1(ప్రభాతవార్త :** ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్‌ను ఇంటికి చేరవేసే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం విజయ వంతంగా నిర్వహిస్తుందని మాజీ మంత్రి, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో భాగంగా గురువారం కూచిపూడి, పెరవలిపాలెం గ్రామాల్లో అధికారులతో కలసి ఆయన ఇంటింటికి తిగిరి పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.3వేలు పెన్షన్‌ను రూ.4వేలకు పెంచిన ఘనత చంద్రబాబునాయుడుకి దక్కుతుందన్నారు. గత నెలలో పెంచిన మొత్తంతో కలిపి ఏడు వేల రూపాయలు అందించామని, ఈ నెలలో యధావిధిగా రూ.4వేలు అందించడం జరిగందని గుర్తు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పటిష్టంగా నిర్వహిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాలా తీసే విధంగా మార్చిందని, అలాంటి ఒడిదుడుకులు అన్నిటిని అధిగమించుకొని రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని ఆనందబాబు తెలియజేశారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలియజేశారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ వంగా సాంబిరెడ్డి, వేమూరు మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు, జనసేన సమన్వయకర్త రాజేష్, తహశీల్దార్ సుశీల, ఎంపీడీవో శేషగిరిరావు, గ్రామ మాజీ సర్పంచ్ పుసులూరు సాంబశివరావు, సీతారామయ్య, సొసైటీ మాజీ ఛైర్మన్ ఉక్కుర్తి నాగయ్య, దాది లక్ష్మణరావు, చావలి సర్పంచ్ విష్ణుమొలకల శ్రీనివాసరావు, కుచ్చెళ్ళపాడు సర్పంచ్ గాజుల వెంకటసుబ్బయ్య, జనసేన పార్టీ నాయకులు దాసరి రమేష్, దాది సీతారామయ్య, వివిధశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై హర్షం

గురజాల, ఆగస్టు 1: ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చిందని బార్ అసోసియేషన్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు బీఎన్‌వి హనుమంతురావు, షేక్ జానీబాషా, ప్రధాన కార్యదర్శి కావూరి రామకృష్ణ, జక్కా చెన్నకేశవరావు, కనకం ఆదినారాయణ, డివి రాధాకృష్ణమూర్తి, సుందర జ్యానమ్మ, సుబ్బమ్మ, కత్తి చలమరాజు, కర్రా చిన కోటేశ్వరరావు, చాగంటి సురేష్, బండ్ల కిరణ్, వేల్పుల గురు ప్రసాద్, పేరుపోగు సురేష్, చల్లా తిరుమలేశ్వరరావు, షేక్ నాగూర్‌మస్తాన్, సైదా, రజాక్, ఝాన్సీ, పెరుమాళ్ల సాయి మణికంఠ, బండి ఝాన్సీ తదతరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

పిడుగురాళ్ల, ఆగస్టు1: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కల్యాణ్, గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు సూచనల మేరకు గురువారం పిడుగురాళ్ల పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు కామిశెట్టి రమేష్, టీడీపీ సీనియర్ నేతలు ఫరీద్ మేస్త్రి, గుదే నాగవెంకటసతీష్, షేక్ రజాక్, బండారుపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులు

**గుంటూరు విద్య,ఆగస్టు 1,ప్రభాతవార్త :** విద్యార్థులకు విద్యాబుద్ధులు, క్రమశిక్షణ,నైతిక విలువలను నేర్పి,సమాజానికి ఉత్తమ పౌరులను అందించే అనిర్వచనీయమైన పాత్రను పోషిస్తూ,ప్రతిపౌరుడ్ని ఒక శక్తిగా మలచి,ఉత్తమ సమాజాన్ని నిర్మించే ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని అలాంటి ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన కొల్లా నాగేశ్వరరావు జీవితం ధన్యమని పెదనందిపాడు మండల విద్యాశాఖ అధికారి డి.బాలసుబ్రహమణ్యం పేర్కొన్నారు.పెదనందిపాడు మండల పరిధిలోని ఉప్పలపాడు జెడ్పిహెచ్‌ఎస్ లో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న కొల్లా నాగేశ్వరరావు పదవి విరమణ సన్మాన మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఏబిపాలెం జెడ్పిహెచ్‌ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు జగదీశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాలొ ్గన్న పెదనందిపాడు ఎంఈవో-1 డి.బాలసుబ్రహ్మణ్యం మాటా ్లడుతూ గత 34సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఎందరో విద్యార్థులను ఉత్తమపౌరులుగా తీర్చిదిద్ది ఉపాధ్యాయ వృత్తికే వెన్నె తెచ్చిన నాగేశ్వరరావు జీవితం ధన్యమని తెలిపారు.పెదనందిపాడు మండల విద్యాశాఖ అధికారి-2 జాకబ్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి నాగేశ్వరరావు ఎంతగానో కృషిచేశారన్నారు.ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు మాట్లాడుతూ స్నేహశీలి,మృదుస్వభావి,విద్యార్థుల అభ్యున్నతి కోసం నిరంతరం పరితపించే వ్యక్తి నాగేశ్వరరావు అని అన్నారు.ఈ సందర్భంగా కొల్లా దంపతులను ముఖ్యఅతిధులు,ఉపాధా ్యయులు,గ్రామ ప్రజలు,విద్యార్థులు పూలదండలు, దుశ్శాలు వాలు,జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు,ఉప్పలపాడు ఎంపిటీసీ సభ్యులు బి.లక్ష్మీ ప్రసన్న,ఉపాధ్యాయులు ఎన్ వెంకట శివనాగేశ్వరరావు.అశోక స్కూల్ డైరెక్టర్ పోపూరి లక్ష్మీ నారాయణ,సీనియర్ ఉపాధ్యాయులు కోనేశ్వరరావు,కె.చంద్రశేఖర్ ,బి.శ్రీనివాసరావు,సురేష్‌బాబు,గ్రామప్రజలు,బంధువులు,స్నేహితులు,విద్యార్థులు,మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## వైద్య భీమా ప్రీమియంపై జిఎస్టీ నిలిపివేయాలి


గుంటూరు కల్చరల్,ఆగస్టు 1,ప్రభాతవార్త : బీమా అనేది నేడు సామాజిక అవసరం అయిపోయిందని,జీవిత,వైద్య,భీమాల ప్రీమియాలపై విధిస్తున్న 18శాతం జిఎస్టీని ఉపసంహరించుకోవాలని అవగాహన సంస్థ కార్యాలయంలో జరిగిన ఆరోగ్యసభ బృందం డిమాండ్ చేసింది.సమావేశంలో ఆహార,ఆరోగ్య ప్రచారకులు టి.భిక్షపతి మాట్లాడుతూ విపరీతంగా పెరిగిపోయిన హాస్పటల్స్,ఇతర వైద్య ఖర్చులను తట్టుకునేందుకు నేటి పరిస్థితుల్లో హెల్త్ ఇన్సూరెన్స్ అందరికి తప్పనిసరైందని,అయితే భీమా కంపెనీలు ప్రీమియాలను 40శాతానికి పెంచాయని అదేమంటే 18శాతం జిఎస్టీ చెల్లించాల్సి వస్తుందంటున్నారన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ జీవితభీమా పై పన్ను వేయటమనేది జీవితంలోని అనిశ్చితిపై పన్ను వేయటమేనని కుటుంబానికి రక్షణ ఇచ్చేందుకు తీసుకునే ఈ భీమాపై పన్ను ఉండరాదన్నారు.

## ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం

### మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

రెంటచింతల, ఆగస్టు 1: ఎన్నికల హామీని అమలు చేస్తూ ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛన్ ఇంటి వద్దకే అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మండలంలోని పాలువాయిగేట్‌లో గురువారం పింఛన్ పంపిణీలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ క్రమం తప్పకుండా ప్రతి నెలా 1వ తేదీనే పింఛన్ అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వం కుంటి ఆసకులతో పింఛన్‌దారులను ఇబ్బంది పెట్టి సుమారు 30 మంది వృద్ధులు, వికలాంగులు మరణానికి కారణమయ్యారన్నారు. నేడు సచివాలయ సిబ్బందితోనే ఇంటింటికి పింఛన్ అందిస్తున్నామన్నారు. చంద్రబాబు నాయకత్వంతోనే ఏదైనా సాధ్యం అవుతుందని ప్రజలు నమ్ముతున్నారన్నారు. ఒకే రోజు అన్ని పింఛన్లు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం చేతగానితనం వలన రాష్ట్రం ఆర్థికంగా చితికిపోయిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కూడా ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ పింఛన్ దారులందరికీ రూ. 2737 కోట్లను ఒకే రోజు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రజల ఉపాధి పట్ల విజన్ లేని వ్యక్తి వలన రాష్ట్రం అదోగతి పాలైందన్నారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు చంద్రబాబు పయత్నిస్తున్నారన్నారు. అసెంబ్లీకి రాకుండా తప్పించుకుంటున్న జగన్ ప్రభుత్వంపై అబద్ధపు బురద జల్లుతున్నారన్నారు. జగన్‌కు దమ్ముంటే రాష్ట్రానికి ఏం మేలు చేశారో చెప్పాలన్నారు. తాము విడుదల చేసిన శ్వేత పత్రాల్లో తప్పుంటే రుజువు చేయాలన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో ఇచ్చిన అవకాశాన్ని, ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఇమేజ్‌ను డ్యామేజ్ చేయడానికి అబద్ధాలు ప్రచారం చేస్తే మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. రాష్ట్రానికి వైసీపీ చీకటి రోజులు తొలగిపోయి కూటమి ప్రభుత్వం రూపంలో వెలుగులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అబ్బిరెడ్డి, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గొంటు సుమంత్‌రెడ్డి, నంబూరి శేషగిరిరావు, సాంబశివరావు, బెల్లంకొండ శ్రీనివాసరావు, అర్జున్, మండలపు హనిమిరెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## తెల్లవారుజామునుండే పింఛన్ల పంపిణీ



**యడ్లపాడు, అగష్టు 1, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామ పంచాయితీలో పంచాయితీ సెక్రటరీ కె సాంబశివరావు తన సిబ్బంది గురువారం ఉదయం అయిదు గంటల నుండే ఎన్టీఅర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. లబ్దిదారుల ఇంటికి వెళ్లి వారికి పింఛన్లను అందజేసారు. చీకటిలోనే పింఛన్లను ఇంటికి అధికారులు తీసుకు వచ్చి ఇవ్వటంతో లబ్ధిదారులు అనందం వ్యక్త పరుస్తున్నారు. ఉదయం పదకొండు గంటల కళ్లా గ్రామ పంచాయితీ పరిధిలో 99శాతం పూర్తి అయ్యిందని తెలిపారు. అదేవిధంగా అన్ని గ్రామ పంచాయితీలలో అధికారులు ఉదయం నుండే పింఛన్ల పంపిణీ చేపట్టారు.

## నిబద్ధతతో సంక్షేమం అందించేది కూటమి ప్రభుత్వం-ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఆగష్టు 1, ప్రభాతవార్త:** పేద ప్రజలకు నిబద్దతతో సంక్షేమం అందించేది కూటమి ప్రభుత్వం అని మాజీ మంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి అన్నారు. గురువారం ఉదయం పట్టణంలోని 19,12,11 వార్డులలో మండలంలోని వేలూరు, కుక్కపల్లివారి పాలెం, యడ్లపాడు మండలంలోని సందెపూడి, జాలాది, మరియు నాదెండ్ల మండలంలోని చందవరం, సాతులూరు గ్రామాలలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా పాల్గొని ఫించన్లను పంపిణీ చేశారు. పట్టణంలోని 3 వార్డులలో మండల పరిధిలోని 6 గ్రామాలలో 50 మంది లబ్దిదారులకు వారి గృహల వద్దకు వెళ్లి పెన్షన్లను స్వయంగా ప్రత్తిపాటి. మరియు జనసేన పార్టీ సమన్వయకర్త తోట రాజారమేష్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో పెంచిన రూ1000 మొత్తాన్ని 5 సంవత్సరాలు విడతల వారీగా అందిస్తే నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం తొలి నెలలోనే రూ1000 పెంచి ఇవ్వడమే కాకుండా గడిచిన 3 నెలలకు కూడా కలిసి రూ7వేలు ఇచ్చిన విషయాన్ని ప్రత్తిపాటి గుర్తుచేశారు. అలాగే పెన్షన్ రూ 4వేలలో రూ 3వేలు మొత్తాన్ని తెలుగుదేశం ప్రభుత్వ హయంలోనే పెంచిన విషయాన్ని గుర్తుచేశారు. అలాగే ఈనెల కూడా రూ 2800 కోట్లు మొత్తాన్ని కేవలం ఒక్క రోజులో పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకున్నారని వివరించారు. 96శాతం లబ్దిదారులకు ఒక్క రోజులోనే ఫించన్లు పంపిణీ చేస్తున్నామని ప్రత్తిపాటి అన్నారు. రాష్ట్ర ఆర్దిక పరిస్దితి ఎంతమాత్రం అనుకూలంగా లేకపోయినప్పటికి, చిత్తశుద్దితో సంక్షేమాన్ని అమలు పరుస్తున్నామని అన్నారు. జగన్ సాక్షిపత్రిక, టివి ద్వారా నిత్యం అసత్యాలు ప్రచారం చేస్తూ, వినుకొండ పట్టణంలో ఇద్దరు రౌడీషీటర్ల మద్య పాతగొడవల కారణంగా జరిగిన హత్యను రాజకీయ హత్యగా



చిత్రీకరించాలని చూస్తున్నారని జగన్ వైఖరిని దుయ్యబట్టారు. ఢిల్లీలో ధర్నాలపేరుతో డ్రామాలు మొదలుపెట్టి రాష్ట్ర ఇమేజ్‌ను డ్యామేజ్ చేయాలని చూస్తున్నారని, రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా ఆర్దికంగా రాష్ట్రాన్ని మరింత అధోగతిపాలు చేయాలని జగన్ కుట్రపన్నారని తెలిపారు. సమర్ధడైన పాలకుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటే ఢిల్లీ నుండి రాష్ట్రానికి ఏం సాధించగలరో ప్రజలకు మొన్నటి బడ్జెట్ ద్వారా బాబు చూపించారని తెలిపారు. రాజధానికి రూ 15వేలకోట్లు సాధించిన విషయం, పోలవరం నిర్మాణానికి ఖర్చు మొత్తం కేంద్రమే భరిస్తామని చెప్పిన విషయం, విభజన హామీలు మొత్తం అమలు పరచటానికి నిధులు కేటాయిస్తున్న విషయం సాక్షి పత్రికకు, వైసిపి నేతలకు కనిపించకపోవడం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యంగా ప్రత్తిపాటి అభివర్ణించారు. మీరు నాశనం చేసిన వ్యవస్దలను గాడిలో పెట్టి ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు చంద్రబాబు నాయుడు ఆహర్నిశలు కృషి చేస్తున్నారని, అందుకు ఆ దేవుని ఆశీస్సులు కూడా తోడై రాష్టంలో వర్షాలు పుష్కలంగా పడుతున్నాయని, అన్ని జలాశయాలు నిండుతున్నాయని తెలిపారు.

## పరిపాలన గాడిలో పడాలంటే మంచి అధికారులు నియమించాలి : ప్రత్తిపాటి

**యడ్లపాడు, అగష్టు 1, ప్రభాతవార్త :** రాష్ట్ర పరిపాలన గాడిలో పడాలంటే మంచి అధికారులు నియమించుకోవల్సిన అవసరం ఉందని, చాలామంది అధికారులను అవినీతి పరులుగా చేసి పోవటం జరిగిందని స్దానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. మండల పరిధిలోని జాలాది, సందెపూడి గ్రామాలలో గురువారం ఎన్టీ అర్ భరోసా పింఛన్లల పంపిణికార్యక్రమంలో పాల్గొని పింఛన్ల పంపిణీ నాయకులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మూడు నెలలు వెయ్యి చోప్పున జూన్ మాసంలో 7వేలు ఇవ్వటం జరిగిందని, అదేవిధంగా జులై మాసంలో 4వేల చొప్పున పింఛన్ల అందివ్వటం జరిగిందన్నారు. జాలాది గ్రామంలో మాజీ ఎంపీపీ కందిమళ్ల రఘురామారావు అధ్వర్యంలో పార్టీ క్యాడర్ నడుస్తుందని, పార్టీకి అండగాఉన్నారని, ప్రతి వక్కరి కష్టం తీర్చటం జరుగుతుందన్నారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలోనే ఎస్సీ రిజ్వరుడు స్దానం అయిన జాలాదిలో కూరాకుల బాబు విజయం సాధించటం అభినందనీయ మన్నారు. 283కొండమోడు కేటాయించారు యార్డులో ఇసుక రేటు కేటాయించారని, టన్ను వచ్చి 583చోప్పున ఇస్తున్నారు. అదే రేవు దగ్గరకు వెళితే 150రూపాయలకు వస్తుందని, దీనికి ప్రధానంగా బాడుగలు అధికంకావటంతో ఇబ్బందులు వస్తున్నాయి. ఉచిత ఇసుక ఇస్తున్నా పేటకు వచ్చేసరికి వెయ్యి రూపాయలు పడుతుందన్నారు. రేవు నుండి యార్డుకు



**జాలాది గ్రామంలో పింఛన్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**

చేరిన ఖర్చు మాత్రమే తీసుకుంటున్నారని, కానీ ఇది ఎవరూ చేయలేని పరిస్తితని, కానీ ప్రతిపక్ష పత్రిక మాత్రం రోజు ఊదరకొట్టుడు మాత్రం మానలేదని, గడచిన అయిదు సంవత్సరాలు ఏవిధంగా రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారో అదే చేస్తుందని, వారు ఎవరిపైనా అయినా దుష్టప్రచారం చేస్తారని, రాష్ట్ర అస్తవ్యస్తంగా తయారుచేసారని, దీనిని ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ వ్యవస్దలను గాడిలో పెట్టడానికి కష్టపడుతున్నారని అన్నారు. ఎవరూ అధైర్యపడనవసరం లేదని ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ నిదానంగా అమలుచేయటం జరుగుతుందని తెలిపారు. తదుపరి మాజీ మండల ఎంపీపీ కందిమళ్ల రఘురామారావు మాట్లాడుతూ గ్రామ అభివృద్దికి అందరం కలసి కష్టపడి అభివృద్ది పధంలోకి తీసుకుపోదామని అన్నారు. జనసేన నాయకుడు తోట రాజారమేష్ మాట్లాడుతూ గడచిన 25సంవత్సరాలు నియోజక వర్గ అభివృద్ది జరిగిందంటే ప్రత్తిపాటి వల్లేనని, గడచిన అయిదు సంవత్సరాలు మాత్రం అభివృద్ది శూన్యమన్నారు. గడచని శాసన సభ్యురాల అవినీతీ ఇంతా అంతకాదన్నారు. ప్రభుత్వం ఓడిపోయిన తరువాత వెంటనే గుంటూరు వెళ్లిపోయారని, వారి అవినీతికి అంతేలేదన్నారు. పేట అభివృద్దికి కృష్టిచేసిన వ్యక్తి ప్రత్తిపాటి పుల్లారావు మాత్రమేనని అన్నారు. ఇచ్చిన మాటను ప్రతి మాటను నెరవేర్చటమే కూటమి ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల కలిగిన నాయకులు, కార్యకర్తలు, గ్రామ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు కామినేని సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వన్‌టౌన్ సి.ఐ.గా విజయ్‌చరణ్



**నరసరావుపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త :** నరసరావుపేట వన్‌టౌన్ సి.ఐ.గా విజయ్‌చరణ్ నియమితులయ్యారు. ఆయన పల్నాడు జిల్లా సైబర్ క్రైంలో విధులు నిర్వహిస్తూ తాజా బదిలీలలో భాగంగా వన్‌టౌన్‌కు వచ్చారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వన్‌టౌన్ పరిధిలో శాంతి భద్రతలకు సంబంధించి పూర్తి స్థాయిలో పర్యవేక్షణకు తగిన చర్యలు తీసుకుంటా మన్నారు. పల్నాడు జిల్లాలో సైబర్ క్రైంతో పాటు సోషల్ మీడియా నేరాలకు సంబంధించి పోలీస్ అధికారిగా పని చేయడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, సిబ్బంది సహకారంతో ముందుకు వెళ్తానని ఈ సందర్భంగా సి.ఐ. విజయ్‌చరణ్ తెలియజేశారు.

## నూలు మిల్లులో ఒరిస్సా కార్మికుడు మృతి

**యడ్లపాడు, అగష్టు 1, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ సమీపంలో ఉన్న వసంతా నూలు మిల్లులో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన కార్మికుడు నీలం అదాబ్ స్వైన్(36) అత్మహత్యకు పూనుకున్న సంఘటన గురువారం ఉదయం వెలుగు చూసింది. సంఘటనకు సంబంధించి స్దానిక ఇన్‌చార్జీ ఎస్సై బాలకృష్ణ వివరిస్తూ ఒరిస్సా రాష్టానికి చెందిన నీలం అదాబ్ సైన్ గచిన నాలుగు సంవత్సరాల నుండి నూలు మిల్లులో కుటుంబంతో కలిసి ఉంటూ విధులు నిర్వహించుకుంటున్నాడని, అయితే ఇటీవల కుటుంబంతో స్వరాష్టం ఒరిస్సా వెళ్లటం జరిగిందని, తిరిగి మిల్లుకు మాత్రం ఒక్కడే వచ్చాడని, గడచిన కొంత కాలం నుండి కుటుంబ కలహాలు జరుగుతున్నాయని, ఇదే క్రమంలో ఒంటరీగా ఉన్న సమయంలో మధ్యం సేవించి అత్మహత్యకు పూనుకోవటం జరిగిందన్నారు. ఇతనితో సన్నితంగా ఉండే సూర్యనారాయణ గౌడ్ ఉదయం చూసేసరికి వేలాడుతూ ఉన్నాడని, వెంటనే మిల్లులో సమాచారం ఇవ్వటంతో వారు సమాచారాన్ని స్టేషన్‌కు తెలిపిన వెంటనే సంఘటన స్దలంకు వెళ్లి పరిశీలించటం జరిగిందన్నారు. కుటుంబ సభ్యులు ఒరిస్సాలో ఉంటున్నారని ఇతనికి భార్య ఇరువురు పిల్లలు ఉన్నారని, భార్య బయలు దేరి వస్తుందని తెలపటం జరిగిందన్నారు. అమె వచ్చిన తదుపరి అమె ఫిర్యాదు అదారంగా కేసు నమోదుచేసుకొని దర్యాప్తు నిర్వహించటం జరుగుతుందన్నారు.



## ఆసుపత్రిలో ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు

**చిలకలూరిపేట, ఆగష్టు 1, ప్రభాతవార్త:** చిలకలూరిపేట ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీకుమారి తల్లిపాల ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ సందర్బంగా తల్లిపాల ప్రాధాన్యతను తెలియచేసే ఫ్లెక్సీలను క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి నార్నె జయలక్ష్మీ, డైరక్టర్ టి రమాదేవి, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ సత్యదీప్తి, డాక్టర్ సుప్రజ, డాక్టర్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. అనంతరం ఆసుపత్రిలోని గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు బ్రెడ్లు.పండ్లు పంపిణీ చేశారు.

## శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ల పంపిణీ

**నరసరావుపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త :** ఏపిఎస్ ఆర్టీసీ నరసరావుపేట డిపోలో హెవీ మోటార్ వెహికల్ విభాగంలో శిక్షణ పూర్తి చేసుకున్న 16 మందికి డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి వివరించారు. ప్రమాదాలు జరగకుండా తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. భారీ వాహనాలు నడిపే డ్రైవర్ల కొరత అధికంగా ఉందన్నారు. హెవీ లైసెన్స్ ఉన్న డ్రైవర్లకు భవిష్యత్తులో మంచి అవకాశాలు, వేతనాలు ఉంటాయన్నారు. 17వ బ్యాచ్ అడ్మిషన్లు జరుగుతున్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి తెలియజేశారు.

## వినుకొండ మండల తహాశీల్దార్‌గా సురేష్



వినుకొండ, ఆగస్టు1, ప్రభాతవార్త: వినుకొండ మండల తహాశీల్ధార్‌గా ఎస్. సురేష్ బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా వినుకొండ మండలంకు తహాశీల్ధార్‌గా వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, పలువురు పుర ప్రముఖులు నూతన తహాశీల్ధార్‌కు అభినందనలు తెలియజేశారు. గతంలో శావల్యాపురం మండలంలో జూనియర్ అసిస్టెంట్, ఆర్ఐగా రెంటచింతల, సత్తెనపల్లి మండలాల్లో తహాశీల్ధార్‌గా సురేష్ విధులు నిర్వహించారు.

## ఎస్‌కెఆర్‌బిఆర్ ఏసిఏ క్రికెట్ గ్రౌండ్‌లో పోటీలు

**నరసరావుపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త :** పట్టణంలోని ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో గురువారం అంతర్‌జిల్లాల క్రికెట్ పోటీలు జరిగాయి. బాలుర అండర్-19 పోటీలలో భాగంగా కర్నూలు - తూర్పు గోదావరి జిల్లాల జట్ల మధ్య పోటీ జరిగింది. కర్నూలు జట్టు మొదట బ్యాటింగ్ చేసి పది వికెట్ల నష్టానికి 145 పరుగులు చేసింది. దీనికి సమాధానంగా తూర్పు గోదావరి జిల్లా జట్టు ఐదు వికెట్లను కోల్పోయి 176 పరుగులు సాధించింది. ఆ జట్టులోని సూర్యదిలీప్ 127 పరుగులను చేశారు. మొదటి రోజున తూర్పు గోదావరి జిల్లా జట్టు తన ప్రత్యర్థి కర్నూలు జట్టుపై 31 పరుగుల ఆధిపత్యం సాధించింది.

## స్త్రీ శక్తి భవనాలను వైకాపా నిర్లక్ష్యం చేసింది

### ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు


నరసరావుపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త : వైకాపా నిర్లక్ష్యానికి స్త్రీ శక్తి భవనాల పరిస్థితి అద్దం పడుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మండల పరిధిలోని ఇస్సపాలెం గ్రామంలో ఉన్న భవనాన్ని ఆయన గురువారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైకాపా చేతకాని తనం, కక్ష్యకు అభివృద్ధి బలైపోయిందన్నారు. మహిళా శక్తిని గౌరవించుకోవడంలో భాగంగా టిడిపి హయాంలో స్త్రీ శక్తి భవనాలను నిర్మించడం జరిగిందన్నారు. అయితే వైకాపా ఆ భవనాలను నిర్లక్ష్యం చేసి సదుపాయాలు ఏర్పాటు చేయకుండా అధ్వాన్నంగా మార్చారన్నారు. మహిళలు స్వచ్ఛందంగా ఆర్థిక లావాదేవీలు నిర్వహించుకునేందుకు టిడిపి ఈ భవనాలకు శ్రీకారం చుట్టిందన్నారు. వైకాపా మోసానికి ఇటువంటి భవనాల ఉనికి కనుమరుగైందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు.

**ములకలూరు ఉర్దూ పాఠశాల పరిశీలన...**

ములకలూరు గ్రామంలోని ఉర్దూ పాఠశాలను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ ఉర్దూ భాషకు అగ్ర తాంబూలం ఇచ్చిన ఘనత సిఎం చంద్రబాబునాయుడుకు దక్కుతుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని ములకలూరు ఉర్దూ పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులు ఉండాలన్నారు. అక్కడి ఇబ్బందులను విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు.

## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పరామర్శ

**నరసరావుపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం మండలంలో పర్యటించారు. అల్లూరివారిపాలెం గ్రామంలో వైకాపాకు చెందిన పార్టీ కార్యకర్త కటారి నాగయ్య మృతిచెందిన వార్త తెలుసుకొని



వారి ఇంటికి వెళ్లారు. నాగయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన మృతిపట్ల సంతాపాన్ని ప్రకటించారు. అనంతరం గ్రామంలో పార్టీ నాయకులతో కొద్దిసేపు మాట్లాడారు. పార్టీ మండల, గ్రామ నాయకులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వెంట ఉన్నారు.

## నియోజకవర్గంలో పెన్షన్ల పండుగ : ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త :** నియోజకవర్గంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ల పండుగ సిఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం నిర్వహించడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. గురువారం నియోజకవర్గంలోని పలు వార్డుల్లో, గ్రామాల్లో స్వయంగా ఆయన ఇంటింటికి వెళ్ళి పెన్షన్‌లను అధికారులు, పార్టీ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. పట్టణంలోని 11,32,33,34 వార్డులలో పెన్షన్లను అందించారు. అదే విధంగా మండలంలోని ములకలూరు, ఇస్సపాలెం గ్రామాలలో పెన్షన్లు అందించారు. రొంపిచర్ల మండలంలోని విప్పర్ల గ్రామంలోనూ పెన్షన్ల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పెన్షన్ల పంపిణీ పేరుతో లబ్ధిదారుల జీవితాలతో చెలగాటం ఆడారన్నారు. రాజకీయాలు చేశారన్నారు. అయితే సిఎం చంద్రబాబునాయుడు 1వతేదీనే 90 శాతం పెన్షన్‌లను పంపిణీ చేసి ఇంటికి పెద్ద కొడుకులా తన బాధ్యతను నెరవేర్చారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులతో పాటు జనసేన నాయకులు అద్దేపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్, కృష్ణంశెట్టి గోవిందు, ఆర్కే యాదవ్, అన్నం మధు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పట్ల వైసీపీకి చిత్తశుద్ధి లేదు

### -మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల, ఆగస్టు 1 ప్రభాతవార్తః** ప్రజా సమస్యల పట్ల వైసీపీకి చిత్తశుద్ధి లేదని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 26వ వార్డులో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొ న్న అనంతరం నెహ్రూనగర్‌లోని పార్టీ కార్యాల యంలో విలేకరులతో మాట్లాడారు. ప్రజా సమస్య లపై అసెంబ్లీలో చర్చించకుండా ప్రజాస్వామ్యం హత్యకు గురైంది అంటూ స్పీకర్ పోడియం వద్ద హడావుడి చేసి వెళ్లడం వారి చేతకానితనానికి నిదర్శనమన్నారు. వైసీపీ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలకు అధికారపక్షం అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పలాయనం చిత్తగించారన్నారు. 36 మంది చనిపోయారంటూ దేశ రాజధాని ఢిల్లీలో నానా యాగీ చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్ తన హయాంలో జరిగిన విధ్వంసంపై ఏనాడైనా బయటకు వచ్చారా అని ప్రశ్నించారు. వరదలు వచ్చినా, ఎవరైనా చనిపోయినా చిక్కటి చిరునవ్వుతోనే అభివాదం చేయడం పైశాచిక ఆనందమని ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. శవాల మీద రాజకీయం చేయడం వైసీపీకి అలవాటన్నారు. తునిలో రైలు దహనం, వివేకానందరెడ్డి హత్య, కోడికత్తి, ఆంధ్రాల్లో అల్లర్లు వైసీపీ రాజకీయ వికృతి క్రీడలో భాగాలన్నారు. నియోజకవర్గాల వారీగా సోషల్ మీడియాలను క్రియేట్ చేసుకొని ప్రభుత్వంపై విషప్రచారాలు చేస్తున్నా రన్నారు. విధ్వంసాలు చేయాలని చూస్తే తాట తీస్తామని హెచ్చరించారు. ప్రజలు, కులాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్న వైసీపీ నైజాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. వైసీపీ రాక్షస క్రీడల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆంధ్రప్రదేశ్ అంటే అరాచకం కాదు అభివృద్ధి అని కొత్త సిరాతో కొత్త చరిత్రను ఎన్డీఏ కూటమి లిఖిస్తుం దన్నారు. గోదావరి జిల్లాలో వరదలు సంబవిస్తే మంత్రులు, ఎమ్మెల్యేలు ఏసీ గదులకు పరిమితం కాకుండా అహర్నిశలు ఆ ప్రాంత ప్రజలు సహాయ సహకారాలు అందించడంలో మునిగిపోయా రన్నారు. రాష్ట్రం శాంతి భద్రతలకు విఘాతం సృష్టించాలని వైసీపీ కుట్రలు పన్నుతోందని, అందుకు వినుకొండ సంఘటన ఉదాహరణ అన్నారు. పరామర్శించేందుకు వచ్చిన టీడీపీ శ్రేణుల ఫ్లెక్సీలను చించివేయడం, రెచ్చగొట్టే విధంగా శ్రేణులను ఉసిగొల్పడం ఇందులో భాగమేనన్నారు. వినుకొండలో ఇరువురు రౌడీ సీటర్లు పరస్పరం దాడులు చేసుకొని ఒకరు చనిపోతే వారిని పరామర్శించడానికి వెళ్లడం ప్రజాస్వామ్య వ్యవస్థ పట్ల జగన్‌కు ఏమాత్రం విలువుందో అర్థమవుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణకు



సుప్రీంకోర్టు సానుకూలంగా తీర్పునివ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశ్యారు. అనంతరం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యాన విలేకరులు ఏర్పాటు చేసిన పుస్తకాలు, బ్యాగులు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొమెర దుర్గారావు, మదార్‌సాహెబ్, కుర్రి శివారెడ్డి, మున్నా రాంబాబు, మద్దిగపు పెద వెంకట రామిరెడ్డి, యెనుముల కేశవరెడ్డి, యాగంటి మల్లికార్జునరావు, శ్రీరామ్మూర్తి, గాజుల గణేష్, షేక్ జానీ, గుత్తికొండ సత్యనారాయణరెడ్డి, శాంతి, శివపార్వతి, మధుబాబు, వలి తదితరులు పాల్గొన్నారు.

## పేదల జీవితాల్లో చంద్రన్న వెలుగులు నింపారు :ఎమ్మెల్యే జీ.వీ

**వినుకొండ, ఆగస్టు1, ప్రభాతవార్త:** సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే సామాజిక పింఛన్లు రూ. 4వేలుకు పెంచి ఇవ్వడం దేశంలో ఒక చారిత్రక ఘట్టం అని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. గురువారం సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జీ.వీ స్వయంగా పాల్గొన్నారు. వినుకొండ పట్టణం, శావల్యాపురం, నూజెండ్ల, బొల్లాపల్లి, ఈపూరు మండలాల పరిధిలోని లబ్ధిదారులకు నేరుగా ఇంటికి వెళ్లి పెంచిన పింఛన్లు అందజేశారు. వారితో ఆపాయ్యంగా మాట్లాడి వారి సమస్యలు బాగోగులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల అభ్యున్నతికి నిరంతరం పని చేస్తుందన్నారు. ఐదేళ్ళ వైకాపా పాలనలో సామాజిక పింఛనుదారులు, ప్రజలు దారుణంగా మోసపోయారన్నారు. జగన్ అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా ప్రజలకు ఇచ్చిన వాగ్ధానం మేరకు తమ ప్రభుత్వం పింఛన్లు పెంచి పేదల



జీవితాల్లో చంద్రన్న వెలుగులు నింపారన్నారు. పేదలకు అండగా ఉండే ప్రభుత్వం తమదన్నారు. సంక్షేమం-అభివృద్ధి రెండు కళ్ళుగా సీఎం చంద్రబాబు పాలన చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, పట్టణ తెదేపా నాయకులు,ఆయా మండలాలకు చెందిన నాయకులు, జనసేన,బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎమ్మార్పీయస్ నాయకులు

నరసరావుపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త : ఎస్సీ వర్గీకరణకు సంబంధించి సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పలు ఎమ్మార్పీయస్ సంఘాల నాయకులు గురువారం హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రా ఎమ్మార్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షులు కాల్వ రవి ఈ సందర్భంగా మట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీలకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి రాష్ట్రాల వారీగా వర్గీకరణ అమలుపరచవచ్చని తీర్పు రావడం సంతోషమని కాల్వ రవి తెలియజేశారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సాధనసమితి పల్నాడు జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య, వి.మరియదాసు మాట్లాడుతూ వర్గీకరణకు సంబంధించి సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు తమకు ఎంతో సంతోషం కలిగించిందన్నారు. సిఎం చంద్రబాబునాయుడు 1995లో సుప్రీం కోర్టు తీర్పుకు పునాది వేశారని గుర్తు చేశారు. మాదిగల ఉప కులాలకు ఇటువంటి నిర్ణయం వలన గతంలోనే 22 వేల పోస్టులు వచ్చాయన్నారు. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉంటామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల నాయకులు మీరయ్య, మరియదాసు, రూబేను, సి.హెచ్.కోటి, దేవదానం హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మార్పీయస్ (మందాకృష్ణ) నియోజకవర్గ ఇన్‌ఛార్జి చిరుగూరి నాగరాజు నాయకత్వంలో సుప్రీం కోర్టు తీర్పుకు హర్షం వ్యక్తం చేస్తూ కేక్ కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ ఆనంద్, నాగూర్, రవితేజ, నవీన్, బాలరాజు, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు. మందాకృష్ణ వలనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందన్నారు. ఆయన ఎస్సీలకు మరో అంబేద్కర్ అని తెలిపారు. దేశంలోని అన్ని కులాలకు ఆదర్శంగా నిలిచారని తెలియజేశారు.

## పెన్షన్ పెంపు ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే

### టీడీపీ సీనియర్ నేత యాగంటి

మాచర్ల, ఆగస్టు 1 ప్రభాతవార్తః పెన్షన్ పెంపు ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని టీడీపీ సీనియర్ నేత, మార్కెట్‌యార్డు మాజీ



చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. పట్టణంలో గురువారం 6 గంటల నుంచే ఆయన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని నిర్వహించారు. ఈ సందర్భంగా యాగంటి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు రూ. 64.82 లక్షల పెన్షన్ల పంపిణీ జరిగిందన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ రూ. 6 వేల పెన్షన్ అందిస్తున్నామన్నారు. లబ్ధిదారులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. పేద ప్రజలు సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వైసీపీ ప్రభుత్వం వల్ల ఒక్కో పింఛనన దారుడు రూ. 1.80 లక్షలు నష్టపోయారన్నారు. వైసీపీ పాలనలో ప్రజలను అణగదొక్కారన్నారు. జగన్ రూ. 10 లక్షల కోట్ల అప్పుతో రాష్ట్రాన్ని ఆర్థికంగా కుదేలు చేశారని యాగంటి మల్లికార్జునరావు అన్నారు.

## నేడు నాదెండ్ల మండలంలో విద్యుత్ సరఫరాకి అంతరాయం

నాదెండ్ల, ఆగష్టు1, ప్రభాతవార్త: మండలంలోని గణపవరం సబ్‌స్టేషన్ మరమ్మత్తుల కారణంగా శుక్రవారం ఉదయం 9గంటలనుంచి 11 గంటల వరకు గణపవరం, వేలూరు, రాజీవ్‌గాంధి కాలనీ, సినిమాహల్ సెంటర్, ఇండస్ట్రీస్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్‌శాఖ డిఈఈ ఆర్ అశోక్‌కుమార్ గురువారం తెలిపారు. కావున వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

# 'బడ్డీ' క్లాస్, మాస్ అందరినీ ఎంటర్‌టైన్ చేస్తుంది

అల్లు శిరీష్ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ బడ్డీ. గాయత్రి భరద్వాజ్, ప్రిషా రాజేశ్ సింగ్ హీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై కేఈ జ్ఞానవేల్ రాజా, అదన జ్ఞానవేల్ రాజా నిర్మించారు. శామ్ ఆంటోన్ దర్శకత్వం వహించారు. నేడు బడ్డీ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ అవుతోంది. ఇంటర్వ్యూలో చిత్ర విశేషాలను తెలిపారు హీరో అల్లు శిరీష్. బడ్డీ మూవీని లాస్ట్ ఇయర్ మార్చిలో మొదలు పెట్టి జులైలో సినిమా కంప్లీట్ చేశాం. డిసెంబర్‌లోనే రిలీజ్‌కు తీసుకురావాలని అనుకున్నాం. నా మూవీస్‌కు గ్యాప్ వస్తోంది. ఫాస్ట్‌గా చేసి డిసెంబర్ 31 సక్సెస్ పార్టీ చేసుకోవాలని నేనూ నిర్మాత జ్ఞానవేల్ అనుకున్నాం. అయితే ఈ సినిమాలో 3 వేలకు పైగా సిజి షాట్స్ ఉన్నాయి. డైరెక్టర్ శామ్ ఆంటోనీ ఈ కథతో నా దగ్గరకు వచ్చి టెడ్డీ బేర్ పాయింట్‌తో ఉంటుందని చెప్పారు. టెడ్డీ మూవీ తమిళంలో వచ్చింది. అలాగే ఇంగ్లీష్ లోనూ ఇలాంటి సినిమా ఉందని చెప్పాను. మీరు కథ వినండి మీకు కొత్తగా అనిపిస్తుంది. స్టోరీ విన్నాక మళ్లీ ఒటిటిలో టెడ్డీ మూవీ చూడండి అన్నారు శామ్ ఆంటోనీ. హీరోయిన్‌కు విలన్‌కు ఉండే కాన్ ఫ్లిక్ట్, హీరో క్యారెక్టరైజేషన్, కథకు ఇచ్చిన జస్టిఫికేషన్స్ అన్నీబాగా స్క్రిప్టింగ్ చేశాడు. బడ్డీ పోస్టర్ రిలీజ్ నుంచి ఇది రీమేక్ కదా అని కామెంట్స్ వచ్చాయి. తెలుగు ఆడియెన్స్ మూవీ లవర్స్. వాళ్లు ఇప్పటికీ థియేటర్స్‌లోనే సినిమా చూసి ఎంజాయ్ చేయాలనుకుంటారు. బడ్డీలో లవ్ స్టోరీ ఉంటుంది. కానీ చాలాతక్కువ పార్ట్‌ఉంటుంది. కథకు ఎంత కావాలో అంతే ఉంచాడు దర్శకుడు శామ్. లవ్ స్టోరీ ఎక్కువ ఉంటే కథ డీవీయేట్ అవుతుందని ఆయన భావించాడు. బడ్డీలో 4మేజర్ యాక్షన్ సీక్వెన్సులుఉంటాయి. వాటిని చాలా న్యాచురల్‌గా ఉండేలా డిజైన్ చేయమని చెప్పాను.



హీరో అల్లు శిరీష్

# 'విరాజి'లో నా క్యారెక్టర్ ఆండీ

మహా మూవీస్, ఎమ్3 మీడియా పతాకంపై వరుణ్ సందేశ్ ప్రధాన పాత్ర ఆద్యంత్ హర్ష దర్శకత్వంలో మహేంద్ర నాథ్ కూండ్ల నిర్మించిన చిత్రం 'విరాజి'. ఈచిత్రం ఆగస్టు 2న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మూవీ హైలెట్స్‌ను ఇంటర్వ్యూలో తెలిపారు హీరో వరుణ్ సందేశ్. 'విరాజి' మూవీలో నా లుక్ కొత్తగా ఉండేలా మా డైరెక్టర్ ఆద్యంత్ హర్ష డిజైన్ చేశారు. రెండు డిఫరెంట్ కలర్స్‌లో వెరైటీగా హెయిర్‌స్టైల్, ముక్కుపుడక, టూటూస్‌తో ఒక కొత్త మేకోవర్ చేయించారు. నాకు కథ కంటే ముందు నేను సినిమాలో చేసిన ఆండీ క్యారెక్టర్ లుక్ ఎలా ఉంటుందో డైరెక్టర్ వివరించారు. సినిమా కంప్లీట్ అయ్యాక ఇప్పుడు ప్రమోషన్ కోసం మళ్లీ ఆ లుక్ కనిపిస్తున్నా. మీకు త్వరగా రిజిస్టర్ అయ్య రీచ్ అవ్వాలంటే కొత్తగా కనిపించాలి. నాగురించి, నా సిని మాల గురించి, నాకెరీర్ గురించి ఎవరైనా ఎద్దైనా అంటే భరిస్తాను. నటుడిగా నా కెరీర్‌లో విమర్శలు కూడా ఒక భాగం. కానీ నా వైఫ్ వితిక ఫైర్ బ్రాండ్. అందుకే నా కెరీర్ గురించి స్పందిస్తూ మాట్లాడింది. 'విరాజి' ఒక మంచి సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ. ఈ కథలో అంతర్లీనంగా సోషల్ మెసేజ్ ఉంటుంది. 'విరాజి' సినిమా చూశాక నేను ఎందుకు ఈ మేకేవర్‌లో ఉన్నాను అని తెలుసుకుంటారు. ఈ సినిమా చూశాక ఆండీ క్యారెక్టర్ పట్ల గర్వపడతారు. 'విరాజి' కథలో చాలా ట్విస్టులు టర్న్ ఉంటాయి. ఒక మంచి మూవీ చేశామని మేమంతా కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. 'విరాజి' సినిమా చూశాక ఎమోషన్ అయ్యాను. చివరలో హార్ట్ టచింగ్‌గా అనిపించింది. నా వైఫ్ వితికా చూసి అలాగే ఫీలయ్యింది. ప్రతీ సినిమాకు నెంతవరకు అడాప్ట్ అవగలనో అంతవరకు ప్రయత్నిస్తుంటారు. ఎబనెజర్ పాల్ 'విరాజి'కి అద్భుతమైన బీజీఎం ఇచ్చారు. ఏపీలో 'విరాజి' టూర్ చేశాం. ఆ టూర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆ టూర్ విశేషాలు ఇన్‌స్టాలో షేర్ చేసుకున్నా. చీకట్లో ఉన్నవారికి వెలుగు పంచువాడు విరాజి. ఇదే టైటిల్ జస్టిఫికేషన్. సస్పెన్స్, థ్రిల్లర్, హారర్ ఎలిమెంట్స్, డ్రామా, ఎమోషన్స్ అన్ని అంశాలు కథలో కలిపి రూపొందించారు. దర్శకుడు హర్ష. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా మా 'విరాజి' మూవీ రిలీజ్ కావడం సంతోషంగా ఉంది. ఫస్ట్‌వాళ్లను నేను అప్రోచ్ అయ్యాను. మంచి మూవీ చూడమని చెప్పాను. వాళ్లు చూసి మేము రిలీజ్ చేస్తామని ముందుకొచ్చారు ప్రేక్షకులు ఏదో కొత్తదనం ఉంటేనే ఆదరిస్తున్నారు. అలాంటి కొత్తదనం ఉన్న సినిమా 'విరాజి'.ఈ వారంలో ఓ పదీ పన్నెండు సినిమాలు రిలీజ్‌కు వస్తున్నాయి.


హీరో వరుణ్ సందేశ్


# 'గేమ్ ఛేంజర్' లుక్ పోస్టర్



గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీబడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. ఈ మూవీ మీద ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్ బ్యానర్స్‌పై దిల్ రాజు,శిరీష్ నిర్మిస్తోన్న ఈసినిమాలో కియారా అద్వాని హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే వదిలిన పోస్టర్స్, 'జరగండి జరగండి ..' సాంగ్, వస్తోన్న అప్డేట్లతో గేమ్ ఛేంజర్‌పై మరింత హైప్ ఏర్పడింది. క్రిస్మస్ సందర్భంగా భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా రిలీజ్ చేస్తున్నారు. తాజాగా జులై 31న కియారాఅద్వానీ పుట్టినరోజు ఈ సందర్భంగా గేమ్ ఛేంజర్ నుంచి ఆమె లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. మేకర్స్. చూపు తిప్పుకోవటం కష్టం అనేంతంగా కియరా గ్లామర్ లుక్ అభిమానులు, సినీ ప్రేక్షకులను కట్టిపడేస్తోంది. వినయవిధేయ రామ చిత్రంలో జోడీగా మెప్పించిన రామ్‌చరణ్, కియారాఅద్వానీ.. గేమ్ ఛేంజర్‌లో అలరించటానికి రెడీ అయ్యారు. ఈ క్యూట్ పెయిర్ సందడిని సిల్వర్‌స్క్రీన్‌పై చూడాలనే ఉత్సాహం అందరిలోనూ కనిపిస్తోంది. రీసెంట్‌గానే గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణను పూర్తి చేసేశారు. డైరెక్టర్ శంకర్ మిగిలిన చిత్రాన్ని పూర్తి చేసే పనిలో ఉన్నారు.

# 'మిస్టర్ బచ్చన్' థర్డ్ సింగిల్

మాస్ మహా రాజా రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్‌శంకర్ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'మిస్టర్ బచ్చన్' పై ఎక్సయిట్మెంట్ పెరుగుతోంది. షోరీల్, మొదటి రెండు సింగిల్స్, టీజర్ థంపింగ్ రెస్పాన్స్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. మేకర్స్ ఇప్పుడు మూవీ థర్డ్ సింగిల్ - జిక్కికి సంబంధించిన అప్‌డేట్‌తో వచ్చారు. లేటెస్ట్ పోస్టర్ సూచించినట్లుగా, థర్డ్ సింగిల్ జిక్కీ మెలోడియస్ రొమాంటిక్ నెంబర్. పోస్టర్ రవితేజ, భాగ్యశ్రీ బోర్స్ మెస్మరైజింగ్ కెమిస్ట్రీని ప్రెజెంట్ చేస్తోంది. ఈ సాంగ్ వారి ఆన్ స్క్రీన్ రొమాన్స్‌కు సెలబ్రేషన్‌గా మాగ్నటిక్ పెర్ఫార్మెన్స్ మెలోడీని బ్లెండ్ చేసేలా ఉండబోతోంది. ఈచిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ అయాంక్ బోస్ అద్భుతమైన విజువల్స్ అందిస్తున్నారు.




దీపికా పదుకొణె నయా లుక్

# 'విశ్వం' నుంచి జర్నీ ఆఫ్ విశ్వం

మాచో గోపీ చంద్, స్టైలిష్ డైరెక్టర్ శ్రీను వైట్ల ఆప్ కమింగ్ మూవీ విశ్వం. ఈ ప్రాజెక్ట్ ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. మేకర్స్ - ది జర్నీ ఆఫ్ విశ్వం అనే వీడియోతో ప్రమోషన్స్‌ని కిక్ స్టార్ట్ చేశారు. ఆడియన్స్‌లో ఎక్సయిట్మెంట్‌ని క్రియేట్ చేస్తూ సినిమా ఎలాంటి ఎలిమంట్స్ ఉంటాయో తెలియజేసేలా ఈ వీడియోని అద్భుతంగా డిజైన్ చేశారు. వండర్ ఫుల్ విజువల్స్, డైనమిక్ అండ్ స్టైలిష్ కొరియోగ్రఫీ చేసిన యాక్షన్ సన్నివేశాలు ఈ వీడియోలో వున్నాయి. ప్రేక్షకులను అలరించే ఇంపార్టెంట్ హ్యూమర్ స్వీక్వెన్ వుంది. అలాగే ప్రేక్షకులని సీట్ ఎడ్జ్‌లో ఉంచు ఆడ్రినలిన్ - పంపింగ్ మూమెంట్స్ వున్నాయి. శ్రీను వైట్ల మార్క్ హ్యూమర్, యాక్షన్, కామెడీని అద్భుతంగా బ్యాలెన్స్ చేస్తోంది. ప్రమోషనల్ వీడియోలో ప్రజెంట్ చేసిన విధంగా సినిమా విజువల్‌గా అద్భుతమైన లొకేషన్స్ చిత్రీకరించారు. గోపిచంద్ యాక్టింగ్, సైలిష్ ఇంటెన్స్ రెండిట్లో అదరగొడతారు. తన క్యారెక్టర్‌లో హ్యామర్ ఎలిమెంట్ వున్నాయి. కావ్యాథాపర్ లీడింగ్ లేడీగా పరిచయమైంది. మొత్తం మీద ది జర్నీ ఆఫ్ విశ్వం అద్భుతమైన లోకేషన్స్, హై -ఆక్టేన్ యాక్షన్, హిలేరియస్ హ్యూమర్‌తో



ఆడియన్స్ ఆకట్టుకుంది. ఈ హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడిస్‌పై టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి కెవి గుహన్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తుండగా, చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. శ్రీను వైట్ల పలు బ్లాక్ బస్టర్‌తో అనుబంధం ఉన్న గోపీ మోహన్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ఎడిటర్‌గా అమర్‌రెడ్డి కుడుముల, ఆర్ట్ డైరెక్టర్ కిరణ్‌మన్నె. సినిమా రిలీజ్‌కి రెడీ అవుతోంది. నటీనటులు: 'మాచో స్టార్' గోపీచంద్, కావ్య థాపర్, వెన్నెలకిషోర్. సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: శ్రీనువైట్ల, సమర్పణ: దోనెపూడి చక్రపాణి, నిర్మాతలు: టీజీ విశ్వప్రసాద్ అండ్ వేణు దోనేపూడి, క్రియేటివ్ ప్రొడ్యూసర్:కృతిప్రసాద్, బ్యానర్: పీపుల్ మీడియా.

# ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'తిరగబడరసామీ'

యంగ్ అండ్ ప్రామెసింగ్ హీరో రాజ్ తరుణ్ హీరోగా, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'తిరగబడరసామీ' మాల్వి మల్హోత్రా కథానాయికగా నటిస్తోంది. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. యూత్‌ని ఆకట్టుకునే రోమాన్స్‌తో పాటు ఫ్యామిలీని ఆకర్షించే సెంటిమెంట్, మాస్‌ని అలరించే హైవోల్టేజ్ యాక్షన్, ఎమోషన్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రాన్ని రూపొందించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు మంచి బజ్ క్రియేట్ చేసి సినిమా పై క్యూరియాసిటీని పెంచాయి. ఈ చిత్రం నేడు విడుదలైంది. ఈ నేపథ్యంలో మేకర్స్ గ్రాండ్‌గా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సినిమాషో రీల్ ని స్కిన్ చేశారు. ప్రి రిలీజ్ ఈవెంట్‌లో హీరో రాజ్ తరుణ్ మాట్లాడుతూ, ఈ ఈవెంట్‌కు విచ్చేసిన అందరికీ థాంక్ యూ. మా దర్శకుడు రవికుమార్ చౌదరి తిరగబడరసామీ కథ చెప్పగానే నచ్చి వెంటనే చేస్తానని చెప్పాను.ఆయన చాలా హార్డ్ వర్క్ చేశారు. సినిమా చాలా బాగా వచ్చింది. ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్ అన్ని వున్న సినిమా ఇది. ఫ్యామిలీ చూడదగ్గ మంచి ఎంటర్‌టైనర్. మా సినిమాని అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి మాట్లాడుతూ, చాలా గ్యాప్ తర్వాత వస్తున్నాను. చాలా రోజుల తర్వాత నాకు దర్శకత్వం అవకాశం ఇచ్చిన నిర్మాత శివకుమార్‌కి థాంక్స్. రాజ్‌తరుణ్ ప్రాణం పెట్టి చేశాడు. ఈ క్యారెక్టర్‌ని చాలా బ్యాలెన్స్‌గా చేశారు. మాల్వి తెలుగమ్మాయిలానే వుంటుంది. చాలా అద్భుతంగా నటించింది. ఈ సినిమాలో పనిచేసిన అందరికీ థాంక్స్ చెప్పారు.హీరోయిన్ మాల్వి మల్హోత్రా మాట్లాడుతూ, మంచి టీమ్‌తో కలిసి వర్క్ చేసినందుకు హ్యాపీగా వుంది. అందరూ బాగా సపోర్ట్ చేశారు. తెలుగులో పరిచయం చేస్తున్నందుకు ఈ టీమ్‌కు ధన్యవాదాలు. ఇక్కడ మరెన్నో చిత్రాల్లో మరెన్నో చిత్రాల్లో యాక్ట్ చేయాలని ఉంది. మీ అందరి సపోర్ట్‌కావాలి అన్నారు. నిర్మాత మల్కాపురం శివకుమార్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. భార్యభర్తల అనుబంధం గురించి సినిమాలో అద్భుతంగా చూపించాం. తన భార్యను కాపాడుకోవడానికి ఒక వ్యక్తి ఏ విధంగా పోరాటం చేశాడనే అంశం దర్శకుడు తెరకెక్కించాడు. అందరూ థియేటర్స్‌లో చూసి సపోర్ట్ చేయాలన్నారు. యాక్టర్ రఘుబాబు మాట్లాడుతూ, 'తిరగబడరసామీ' సినిమా చాలా ఎక్స్‌ట్రార్డినరీగా వచ్చింది. అందరూ థియేటర్స్‌లో సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నానని అన్నారు. ఈ ఈవెంట్‌లో సినిమా యూనిట్ అంతా పాల్గొన్నారు.

తారాగణం: రాజ్‌తరుణ్, మాల్వీమల్హోత్రా, మన్నారాచోప్రా, మకరంద్ దేశ్‌పాండే, రఘుబాబు, జాన్‌విజయ్, అంకిత ఠాకూర్, పృధ్వి, ప్రగతి రాజా రవీంద్ర, బిత్తిరిసత్తి. సాంకేతిక విభాగం: రచన, దర్శకత్వం: ఎఎస్ రవి కుమార్ చౌదరి.



# ఆగస్టు 4న 'డబుల్ ఇస్మార్ట్' ట్రైలర్ రిలీజ్

ప్రతి కొత్త అప్‌డేట్‌తో డబుల్ ఇస్మార్ట్ కోసం యాంటిసిపేషన్ పెరుగుతూనే ఉంది. ఉస్తాద్ రామ్ పోతినేని, డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ పవర్‌ఫుల్ కాంబినేషన్‌లో తెరకెక్కిన ఈ హైబడ్జెట్ మూవీ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ పవర్ ఫుల్ పాత్రలో నటించి ఈ సినిమా మరింత ప్రతిష్టాత్మకంగా మారింది. మెంటల్‌మాస్ మ్యాడ్‌నెస్ లోడింగ్. డబుల్ ఇస్మార్ట్ థియేట్రికల్ ట్రైలర్ ఆగస్టు 4న రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ తాజాగా అనౌన్స్ చేశారు. ట్రైలర్ పోస్టర్‌లో రామ్ పోతినేని ఇంటెన్స్, మాస్ అప్పీల్ లుక్‌లో కనిపించారు. రామ్ కమాండింగ్ ప్రజెన్స్ అదిరిపోయింది. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ నిర్మిస్తున్న ఈ సినిమాలో రామ్ పోతినేనికి జోడీగా కావ్య థాపర్ నటించింది. మాస్ట్రోమణిశర్మ సంగీతం అందించారు. సామ్ కెనాయు, జియాని జియాన్నెలీ సినిమాటోగ్రఫీ అందించారు. డబుల్ ఇస్మార్ట్ ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీభాషల్లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఇండిపెండెన్స్‌డేకి మూవీ విడుదల కానుండడంతో ఎక్సయిట్మెంట్,యాంటిసిపేషన్ మరింతగా పెరిగాయి. నటీనటులు: రామ్ పోతినేని, సంజయ్‌దత్, కావ్య థాపర్, అలీ, గెటప్ శ్రీను తదితరులు. రచన, దర్శకత్వం: పూరి జగన్నాథ్, నిర్మాతలు: పూర్తి జగన్నాథ్, ఛార్మికౌర్, బ్యానర్: పూరి కనెక్ట్స్, వరల్డ్ వైడ్ రిలీజ్: ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్, సిఇఒ: విషు రెడ్డి, సంగీతం: మణిశర్మ, సినిమాటోగ్రఫీ: సామ్ కె నాయుడు, జియాని జియాన్నెలి, స్టంట్ డైరెక్టర్: కేచ, రియల్ సతీష్, పిఆర్ఒ: వంశీ-శేఖర్.



# 'ఉరుకు పటేల' టీజర్ లాంచ్ ఈవెంట్

హుషారు వంటి వైవిధ్యమైన చిత్రంతో ప్రేక్షకులను మెప్పించిన యంగ్ అండ్ టాలెంటెడ్ యాక్టర్ తేజస్ కంచర్ల, తేజస్ చేస్తోన్న తాజా చిత్రం 'ఉరుకు పటేల'. గెట్ ఉరికిఫైడ్' సినిమా ట్యాగ్‌లైన్. లీడ్ ఎడ్జ్ పిక్చర్స్ బ్యానర్‌పై వివేక్ రెడ్డి దర్శత్వంలో కంచర్ల బాల భాను ఈ సినిమాను నిర్మించారు. సన్నీ కూరపాటి సినిమాటోగ్రఫీ అందించిన ఈ సినిమాకు ప్రవీణ్ లక్కరాజు సంగీతాన్ని సమకూర్చారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన టీజర్‌ను అడివిశేష్ రిలీజ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన కార్యక్రమంలో.. తేజస్ కంచర్ల మాట్లాడుతూ, మా టీజర్ లాంచ్ చేసిన అడవిశేష్‌కి థాంక్స్. మంచి కంటెంట్‌ను ఇవ్వాలని కాస్తా టైం తీసుకున్నాను. మా నాన్నను చాలా కష్టపెట్టాను. ప్రవీణ్ లక్కరాజు మంచి సంగీతాన్ని ఇచ్చారు. ఆగస్ట్ నుంచి పాటల్ని రిలీజ్ చేస్తాం. సినిమాకు పనిచేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మా దర్శకుడు వివేక్ చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. కెమెరామెన్ సన్నీ అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. కుష్బూతో నటించడం ఆనందంగా వుంది. సినిమాకు పని చేసిన ప్రతి ఒక్కరికీ థాంక్స్ అన్నారు. దర్శకుడు వివేక్ రెడ్డి మాట్లాడుతూ, 'టీజర్ లాంచ్ చేసిన అడవి శేష్‌కి థాంక్స్. మా సినిమాను ఒదరూ ఎంజాయ్ చేస్తారు. మా నిర్మాతే మా చిత్రానికికి ఒరిజినల్ పటేల. ఆ తరువాత హీరో తేజస్. మేం అంతా కలిసి మంచి చిత్రాన్ని తీశాం. నా మొదటి చిత్రానికే మంచి నిర్మాత దొరికారు. ఈ కథను ముందుగా నా ఏడీ మారుతి చెప్పాను. నాలుగైదేళ్ల నుంచి వాళ్లనా తోనే ప్రయాణం చేశారు. తేజస్ కథ చెబుతూ డెవలప్ చేశాం. నిర్మాత మాకే కావాలో ఎంత కావాలో అంతా ఇచ్చారు' అన్నారు. కుష్బు చౌదరి మాట్లాడుతూ, 'టీజర్‌లో పూర్తి కథను చెప్పలేదు. సినిమా స్టోరీ చాలా బాగుంటుంది. మీకు వన్ పర్సెంటేజ్ మాత్రమే చూపించాం. బాలాభాను విజనరీ ప్రొడ్యూసర్. వివేక్ మంచి కథను రాశారు. షూటింగ్ అప్పుడే అయిపోయిందా? అని అనిపించింది. తేజస్‌తో పనిచేయడం ఆనందంగా వుంది' అని అన్నారు. నిర్మాత బాల భాను మాట్లాడుతూ.. 'ఇది మా మొదటి సినిమా. లీడ్ ఎడ్జ్ పిక్చర్స్ మీద మా అబ్బాయి తేజస్ ఈ చిత్రాన్ని తీస్తున్నాం. వివేక్ మంచి కథను రాశారు. అందరూ ఆదరించండి' అని అన్నారు. ఎడిటర్ శశాంక్ మాట్లాడుతూ.. 'మా టీజర్ లాంచ్ ఈవెంట్‌కు వచ్చిన అందరికీ థాంక్స్. ఇంత మంచి సినిమాలో అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్' అని అన్నారు. ఆదిత్య మ్యూజిక్ మాధవ్ మాట్లాడుతూ, బాల భాను తన తనయుడికి మంచి సినిమా ఇవ్వబోతోన్నారు. ఇందులో మంచి పాటలున్నాయి. ప్రవీణ్ లక్కరాజు మంచి సంగీతాన్ని ఇచ్చాకు' అని అన్నారు. ప్రవీణ్ లక్కరాజు మాట్లాడుతూ, 'యంగ్ టీంతో పనిచేయడం ఆనందంగా వుంది. నాకు అవకాశం ఇచ్చిన బాల భాను థాంక్స్. నాకు ఎంతో ఫ్రీడం ఇచ్చిన టీంకు థాంక్స్. చాలా ట్రాక్స్ క్రియేట్ చేశాను. ఆర్ఆర్ బాగా వచ్చింది' అని అన్నారు.



2-8pg5.qxd:2-8pg5.qxd 01/01/01 6:54 AM Page 1



# 'దేవభూమి'లో వరద భీభత్సం

## విరిగిపడుతున్న కొండచరియలు

### ప్రమాదకర స్థాయిదాటి ప్రవహిస్తున్న నదులు

### 10 మంది మృతి, రంగంలోకి ఎన్డీఆర్ఎఫ్



**డెహ్రాడూన్, ఆగస్టు1:** దేవభూమి ఉత్తరాఖండ్‌ను వర్షాలు ముంచెత్తుతున్నాయి. నదులన్నీ ప్రమాకరస్థాయి దాటి ప్రవహిస్తున్నాయి. పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. ఇళ్లు కూలిపోయాయి. వర్షం కారణంగా కేదార్‌నాథ్‌లో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. డెహ్రాడూన్, హల్ద్వాని, చమోలి జిల్లాల్లో నలుగురు గల్లంత య్యారు. డెహ్రాడూన్‌లో పరిస్థితులు భయా నకంగా మారాయి. పలుచోట్ల ఇళ్లలోకి వర్షం నీరు చేరింది. రహదారులపై నీరు నిలిచిపో వడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. హరిద్వార్ ప్రాంతంలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. కన్‌ఖాల్ పోలీస్టేషన్ నీట మునిగింది. భూపత్వాలా, హరిద్వార్, నయా హరిద్వార్, కన్‌ఖాల్, జవల్‌పూర్ ప్రాంతాల్లో భారీగా నీరు నిలిచిపోయింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టేందుకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ రంగంలోకి దిగాయి. భారీ వర్షాల కారణంగా కేదార్‌నాథ్ మార్గంలోని భింబలి చౌకి ప్రాంతంలో కాలిబాట కొట్టుకుపోయిందని పర్యావరణ విపత్తు ప్రతిస్పందన శాఖ కార్యదర్శి వినోద్‌కుమార్ వెల్లడించారు. మరోవైపు కొండ ప్రాంతాల్లో రాళ్లు కూలిపోతున్న కారణంగా కేదార్‌నాథ్‌కు వెళ్లే 200 మంది ప్రయాణికులను నిలిపివేసినట్లు చెప్పారు. మార్గమధ్యంలో ఉన్న వారిని హెలికాప్టర్ సాయంతో వెనక్కి తీసుకొచ్చినట్లు తెలిపారు. రోడ్ల మరమ్మతులు పూర్తయ్యే వరకు యాత్రికులు ప్రయాణాన్ని వాయిదా వేసుకోవాలని కోరారు. మరోవైపు చార్‌ధామ్ యాత్ర కోసం నూతన రిజిస్ట్రేషన్లను తాత్కా లికంగా నిలిపివేసినట్లు చెప్పారు. డెహ్రాడూన్ లోని విపత్తు నివారణ కార్యాలయాన్ని ముఖ్య మంత్రి పుష్కర్‌సింగ్ ధామి సందర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పరిస్థితుల గురించి ఆరా తీశారు. అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

మరోవైపు రానున్న అయిదు రోజులపాటు ఉత్తరా ఖండ్‌లో భారీ వర్షాలు కురిస్తే అవకాశముందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. మరో వైపు హిమాచల్‌ప్రదేశ్‌లో కురుసున్న ఎడతెరిపి లేని వర్షాలకు పార్వతినదిపై నిర్మించిన మలానా డ్యామ్ కూలిపోయింది. దీంతో ఒక్కసారిగా దిగువ ప్రాంతాలకు నీరు పోటెత్తింది. ప్రవాహం ధాటికి నది ఒడ్డున నిర్మించిన ఓ భారీ భవనం పేకమేడలా కూలిపోయింది.

**హిమాచల్‌లో కుంభవృష్టి.. 50 మంది గల్లంతు**

హిమాచల్ ప్రదేశ్‌లో కుంభవృష్టి కారణంగా మెరుపు వరదలు పోటెత్తాయి. శిమ్లా జిల్లా రాంపూర్ ప్రాంతంలోని సమేజ్ ఖాడ్ వద్ద గురు వారం తెల్లవారుఝామున ఈ ఘటన జరిగింది. దాదాపు 50మంది ఆచూకీ గల్లంతైంది. ఎన్డీ ఆర్ఎఫ్, ఎన్‌డిఆర్ఎఫ్, ఇండో టిబెటన్ సరిహద్దు పోలీసులు, హోంగార్డులు సహా ఇతర సహాయక బృందాలు రంగంలోకి దిగినట్లు డిప్యూటీ కమిషనర్ అనుపమ్ కశ్యప్ వెల్లడిం చారు. గల్లంతైన వారికోసం ముమ్మర గాలింపు చేపట్టినట్లు కశ్యప్ తెలిపారు. వారి జాడను కనిపెట్టేందుకు డ్రోన్లను సైతం మోహరించినట్లు చెప్పారు. ఒక్కసారిగా పోటెత్తిన వరదల కారణంగా రోడ్లన్నీ తుడిచిపెట్టుకుపోయాయి. ఓ జల విద్యుత్ కేంద్రం సైతం దెబ్బతింది. అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయి. తీవ్ర ఆస్తిన నష్టం వాటిల్లింది.



## ఇప్పటికీ విధ్వంస ప్రాంతాలను చేరుకోలేకున్నాం

### హోంమంత్రి ప్రకటనపై సందేహించాల్సిన అవసరం లేదు

### కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్‌ఖాన్

**వాయనాడు, ఆగస్టు 1:** కేరళలోని వాయనాడు జిల్లాలో కొండచరియలు విరిగిపడి భారీ ఎత్తున ప్రాణనష్టం జరిగినప్రాంతానికి కనీసం ఇప్పటికీ కూడా చేరుకోలేకపోయామని కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్‌ఖాన్ వ్యాఖ్యానించారు. ముంద స్తుగానే కేరళను హెచ్చరించామని కేంద్ర హోంమంత్రి చెపుతున్నందున ఆయన చేసిన ప్రకటనలో నాకు ఎలాంటి అవాస్తవాలు కనిపిం చడంలేదని ఆయన అన్నారు. అయితే ఇప్పటికీ బాధితులకు రక్షణచర్యలు అందడంలేదని గవర్నర్ పేర్కొన్నారు. 200 మందికిపైగా ఈ విధ్వంసంలోప్రాణాలు కోల్పోయారన్నారు. చాలి యార్ నది వరదలు భారీగా పెరగడంతో కొండ చరియలు తోడయి ఈ గ్రామం పూర్తిగా తుడిచి పెట్టుకుపోయిందని, ఈ గ్రామనుంచి మాత్రమే మృతదేహాలు రికవరీ అయ్యాయన్నారు. అయితే ఇప్పటికీ మొట్టమొదట ధ్వంసం అయిన గ్రామాన్ని చేరుకోలేకపోయామని, ఇప్పటికీ అక్కడ రహదారి కార్యక్రమాలు లేవన్నారు. గ్రామానికి ఇతరప్రాంతాలతో కనెక్టివిటీ పూర్తిగా కట్ అయిందన్నారు. ఈగ్రామంలోనే ఒక వంతెన కూడా కొట్టుకునిపోయిందని, బెయిలీ వంతెనను నిర్మించి ఆర్మీ గొప్ప సాహసం చేసిందన్నారు. ఈ వంతెన పూర్తిగా అమల య్యేంతవరకూ కూడా నష్టం ఏస్థాయిలో ఉందో కూడా గుర్తించలేకుండా ఉన్నామన్నారు. కొండచరియలు విరిగిపడిన గ్రామం మారు మూల గ్రామం ఏమీ కాదని, కొండప్రాంతంలో ఉందని, అయినా కూడా అది మారుమూల ప్రాంతం ఏమీ కాదని, పట్టణప్రాంతంలో ఒక భాగమని, వందేళ్ల సెటిల్‌మెంట్ కుగ్రామంగా ఉందనిఅన్నారు.

ఇపుడు విమర్శలు ప్రతివిమర్శలకు సమయం కాదని, ముందు బాధితులకు రక్షణ కల్పించడమే బాధ్యత అని అన్నారు. ఇపుడు నదీతీరంలో ఉన్న అందరినీ కూడా సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని, శాశ్వత ప్రాతిపదికన వారికి అక్కడినుంచి పునరా వాసం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈప్రాంతాల్లోనే ప్రైవేటు, ప్రభుత్వ వైద్యులు అందరూ కూడా నిరంతరం పనిచేస్తున్నారని, మన త్రివిధ దళాల సిబ్బంది కృషి కూడా అనిర్వచనీయమని గొప్ప కృషిచేస్తున్నారని అన్నారు.



## పూజా ఖేద్కర్‌కు దక్కని ఊరట

### ముందస్తు బెయిల్ నిరాకరించిన ఢిల్లీ కోర్టు

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** వివాదాస్పద ఐఎఎస్ ప్రొబెషనరీ ఆఫీసర్ పూజా ఖేద్కర్‌కు ముందస్తు బెయిల్ మంజూరు చేసేందుకు ఢిల్లీ కోర్టు నిరాకరించింది. యుపిఎస్సీ సివిల్స్ పరీక్షలో తప్పుడు రీతిలో ఒబిసి, దివ్యాంగ కోటాను వాడుకున్నట్లు ఖేద్కర్‌పై ఆరోపణలు ఉన్నాయి. యుపిఎస్సీలోని సభ్యులు ఎవరైనా పూజా ఖేద్కర్‌కు సాయం చేశారా అన్న కోణంలో విచారణ చేపట్టాలని అదనపు సెషన్స్ జడ్జి దేవేంద్ర కుమార్ ఆదేశించారు. ఈ కేసులో విచారణ మరింత విస్తృతం చేయాలన్నారు. యుపిఎస్సీ రిక్రూట్‌మెంట్ సమయంలో ఎవరైనా ఒబిసి, దివ్యాంగ కోటాను తప్పుడు రీతిలో వాడుకున్నారో లేదో దర్యాప్తు చేయాలని జడ్జి తన ఆదేశాల్లో పేర్కొన్నారు.

పూజా ఖేద్కర్ అభ్యర్థిత్వాన్ని బుధవారం యుపిఎస్సీ రద్దు చేసిన విషయం తెలిసిందే. భవిష్యతులో మరోసారి పరీక్ష రాయకుండా కూడా ఆమెపై నిషేధం విధించారు. పూజా ఖేద్కర్ దాఖలు చేసిన అప్లికేషన్ వాదనలు విన్న జడ్జి బుధవారం తన తీర్పును రిజర్వు చేశారు. తనను తక్షణమే అరెస్టు చేస్తారని, అందుకే తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోర్టులో ఆమె పిటిషన్ వేశారు. అయితే యుపిఎస్సీ బోర్డు తరఫున వాదించిన ప్రాసి క్యూషన్.. పూజాఖేద్కర్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేశారు. మొత్తం వ్యవస్థను చీటింగ్ చేశారని ప్రాసిక్యూషన్ పేర్కొన్నది.

# హమాస్ మాస్టర్‌మైండ్ డెయిఫ్ హతం



### నిర్ధారించిన ఇజ్రాయెల్ !

**టెహ్రాన్, ఆగస్టు 1 :** ఇజ్రాయెల్ సైన్యానికి భారీ విజయం. యూనిస్ ప్రాంతంపై జులైలో జరిపిన దాడుల్లో హమాస్ మిలిటరీ వింగ్ కమాండ్ మహమ్మద్ డెయిఫ్ హతమైనట్లు టెల్ అవీవ్ నిర్ధారించింది. హమాస్‌పై యుద్ధంలో ఇజ్రా యెల్‌పై సాధిస్తోంది. గతేడాది అక్టోబర్ 7 నాటి మెరుపులకు ప్రధాన సూత్రధారిగా భావిస్తోన్న హమాస్ సైనిక విభాగాపతి మహమ్మద్ డెయిఫ్‌ను అంతమొందించినట్లు టెల్ అవీవ్ ప్రకటించింది. గాజాలోని ఖాన్ యూనిస్ ప్రాంతంలో జులై 13న జరిపిన దాడుల్లో అతడు హతమైన విషయాన్ని నిర్ధరించింది. పలుమార్లు చిక్కినట్లే చిక్కి చేజారిపోగా.. డెయిఫ్ లక్ష్యంగా గాజాలో చేసిన దాడిలో అతడి ప్రాణాలు కోల్పోయినట్లు తమ నిఘా విభాగం అంచనాకు వచ్చిందని వెల్లడించింది. గాజాలోని ఖాన్ యూనిస్ శరణార్థి శిబిరంలో 1965లో డెయిఫ్ జన్మించారు. పూర్తి పేరు మహమ్మద్ డియాబ్ ఇబ్రహీం అల్‌మస్రీ. 1980ల చివర్లో హమాస్‌లో చేరాడు. హమాస్ ఉగ్రవాదులు తమ ఉనికి ఇజ్రాయెల్ దళాలకు తెలియకుండా రోజుకో సానుభూతిపరుడి ఇంట్లో దాక్కొంటారు. అందుకనే మస్రీ పేరు డెయిఫ్‌గా మారింది.

డెయిఫ్ అంటే అరబిక్ భాషలో 'అతిథి' హమాస్ మిలిటరీ యూనిట్ 'అల్ కస్సబ్రిగేడ్స్'లో పని చేశాడు. అతడు ఎక్కడ చదువుకున్నాడు. ఏంచదువుకున్నాడు తదితర వివరాలు ఎవరికీ తెలియవు. హమాస్ బాంబుల తయారీ నిపు ణుడు అయ్యాష్‌కు సన్నిహితుడు. అయ్యాష్ గతంలో ఇజ్రాయెల్ దళాలపై పలు బాంబు దాడులు చేశాడు. అతడు ఇజ్రాయెల్ దళాల చేతిలో హతయ్యాక..2002లో హమాస్‌లోని మిలిటరీ వింగ్ బాధ్యతలు డెయిఫ్ చేపట్టాడు. హమాస్ వాడే 'కస్సాం' రాకెట్ల తయారీ వెనుక కీలక పాత్ర పోషించారు. ఇజ్రాయెల్ దళాలకు తలనొప్పిగా మారిన గాజా టన్నెల్ నెట్‌వర్క్ నిర్మాణం వెనుక మాస్టర్ మైండ్ కూడా అతడే. ఇజ్రాయెల్ దళాలకు చిక్కకుండా ఎక్కువ సమయం ఆ సొరంగాల్లో గడుపుతామని సమా చారం. ఇజ్రాయెల్ దళాలు డెయిఫ్‌కోసం తీవ్రంగా గాలించాయి. అత్యాధునిక కమ్యూని కేషన్ వ్యవస్థలు, కంప్యూటర్లకు దూరంగా నిఘా సంస్థలకు డెయిఫ్‌ను గుర్తించడం అసాధ్యమైంది. అతడి రహస్య జీవితం నుంచి అస్సలు బయటకు రాలేదట. ఇప్పటి వరకు అతడిపై ఇజ్రాయెల్ దళాలు ఏడుసార్లు దాడులు చేశాయి. ప్రతీసారి వెంట్రుకవాసిలో ప్రాణాలతో బయట పడ్డాడు.

2000లో జరిగిన దాడిలో తీవ్రంగా గాయప డ్డాడు. ఆ సమయంలో ఒక కన్ను పోవడంతో పాటు కొన్ని అవయవాలు దెబ్బ తిన్నట్లు తెలిసింది. 2006లో హమాస్ సభ్యుడి ఇంట్లో ఉండగా జరిగిన దాడిలో డెయిఫ్ మరోసారి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనల్లో తప్పించు కున్న విధానంతో హమాస్‌లో అతడు పాపులర్ అయ్యాడు. అందుకే అతడిని 'ది క్యాట్ విత్ నైన్ లైవ్స్' అని పిలుస్తారు. 2014లో ఐదోసారి జరిగిన దాడిలో నుంచి కూడా బయటపడ్డాడు. ఈ దాడిలో అతని భార్యపిల్లలు మరణించారు. 2021 గాజాపై జరిపిన ఆపరేషన్‌లో కూడా రెండుసార్లు తప్పించుకున్నాడు గతేడాది అక్టోబర్‌లో 'ఆపరేషన్ ఆల్ ఆక్సీ స్ట్రామ్స్' మొదలైందంటూ ప్రకటించిందీ అతడే. ఇజ్రా యెల్‌పై రాకెట్ల వర్షానికి రూపకర్త కావడంతో మరోసారి తీవ్రంగా జల్లెడపట్టిన ఇజ్రాయెల్ ఎట్టకేలకు అతడిని హతమార్చింది.

## మరణంలోనూ కుమారుడి చేయి వీడని తల్లి!

**న్యూఢిల్లీ, ఆగస్టు1 :** ఢిల్లీలో కురుస్తున్న వర్షాలు ఓ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపాయి. తల్లీ కుమారుడి ఆయువు తీశాయి. దేశ రాజధాని ఢిల్లీలో భారీ వర్షాలు మరోకుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపాయి. మూడేళ్ల కూడా నిండని ఓ పసివాడు తల్లితో సహా ప్రాణాలు కోల్పో యాడు. వానల ధాటికి జలమయంగా మారిన మురుగుకాల్వ వారిని కబళించింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఢిల్లీకి చెందిన తనూజ బిష్త్.. వారపుసంతలో కూరగాయలు కొనేందుకు తన మూడేళ్ల కుమారిడితో కలిసి బయటకు వచ్చారు. ఇంటికి తిరిగి వస్తుండగా వర్షం ప్రారంభమైంది. భారీ వానకారణంగా రోడ్డంతా నీట మునిగింది. దాంతో కాలువను గమనించలేకపోయిన తనూజ, ఆమె కుమారుడు దానిలోకి జారిపోయారు. కొన్ని గంటల తర్వాత 500 మీటర్ల దూరంలో వారు విగతజీవులుగా కనిపించారు. ఈ దృశ్యాన్ని చూసి ప్రతి ఒక్కరి కళ్ల చెమర్చాయి. మరణంలోనూ ఆమె కుమారిడి చేయిని పట్టుకొని ఉండటం చూసి అక్కడ ఉన్నవారి మనసులు కళుక్కుమన్నాయి. ఈ మరణవార్త తెలిసిన తనూజ కుటుంబం కన్నీరు మున్నీరైంది. స్థానిక యంత్రాంగం నిర్లక్ష్య వైఖరిపై ఆక్రోశం వెళ్లగక్కింది.

అధికారులు వెంటనే స్పందించి ఉంటే వారు బతికేవారని వాపోయింది. ఈ ఘటన జరిగిన సమయంలో తనూజ భర్త గోవిందసింగ్ తన ఉద్యోగ విధుల్లో ఉన్నారు. ప్రతి ఏడాది ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా.. ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మాకు రాత్రి 7.30 గంటల సమ యంలో ఈ విషయం తెలిసింది. వెంటనే 100 నంబర్‌కు ఫోన్ చేశా. పోలీసులు, సహాయక సిబ్బంది వచ్చినప్పటికీ వారి వద్ద తగిన పరికరాలు లేవు. వారు ప్రయత్నించినప్పటికీ, ప్రయోజనం లేకపోయింది రెండు గంటల తర్వాత వారి మృతదేహాలను వెలికితీశారు. చిన్న ఆశతో వారిని ఆసుపత్రికి తరలించే సమయంలో అంబులెన్స్ కూడా అందుబాటులో లేదు. మరణంలోనూ ఆమె తన కుమారుడి చేయి పట్టుకొనే ఉంది' అని మృతురాలి బంధువు ఒకరు ఆవేదన వ్యక్తం చేశారు.



## ఇజ్రాయెల్‌పై ప్రత్యక్షదాడికి ఇరాన్ సుప్రీం లీడర్ ఆదేశం!

**టెహ్రాన్, ఆగస్టు 1 :** హమాస్ నేత హనియా హత్యకు ప్రతీకారం తీర్చుకోవాలని ఇరాన్ అగ్రనేత ఖమేనీ ఆదేశించినట్లు సమాచారం. టెహ్రాన్‌లో హమాస్ నేత ఇస్మాయిల్ హనియా హత్యకు ప్రతీకారంగా ఇజ్రాయెల్‌పై ప్రత్యక్ష దాడికి ఇరాన్ అగ్రనేత అయతుల్లా అలీ ఖమేనీ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. హనియే మృతి నేపథ్యంలో ఇరాన్ భద్రతా మండలి అత్యవసరంగా భేటీ అయినట్లు తెలుస్తోంది. హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియా (62)ను ఇజ్రాయెల్ అంతమొందించిన విషయం తెలి సిందే. దీనికి ఇరాన్ వేదిక కావడం చర్చకు తెర తీసింది.

ఇరాన్ ఎలా స్పందిస్తుందోనని యావత్ ప్రపంచం ఆందోళనకు గురవుతోంది. ఈ నేపథ్యంలో ఖమేనీ తాజా ఆదేశాల సమా చారాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఇరాన్ గనక దాడులకు దిగితే పశ్చిమాసియా మరోసారి తీవ్ర ఘర్షణలకు వేదిక కానుంది. హమాస్ మద్దతుకు హెజ్‌బొల్లా సహా మరికొన్ని తీవ్ర వాద సంస్థలతో ఇరాన్ దాడి చేయిస్తున్నట్లు ఆరో పణలు ఉన్నాయి. తద్వారా ఇజ్రాయెల్‌పై ఒత్తిడి పెంచి యుద్ధం విరమించేలా చేయాలనేది ఇరాన్ ప్రణాళిక అనే విశ్లేషణలు వెలువడ్డాయి. ఈ క్రమంలో సిరియాలోని ఇరాన్ దౌత్య కార్యా లయంలో ఏప్రిల్‌లో ఇజ్రాయెల్ దాడి చేసింది.

## ట్రంప్ విమర్శలకు కమలా హారిస్ కౌంటర్!

### ఆమె భారతీయురాలా, నల్లజాతీయురాలా? అని వ్యాఖ్యానించిన ట్రంప్



**వాషింగ్టన్,ఆగస్టు 1 :** తన జాతీయతను ప్రశ్నిస్తూ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్య లను అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ తిప్పికొట్టారు. అమెరికా అధ్యక్షుడు ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ తరఫున సిద్ధమవుతున్న ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌పై మాజీ అధ్య క్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ మళ్లీ నోరుపారేసు కున్నారు. ఆమె భారతీయు రాలా, నల్లజాతీయు రాలా, అంటూ ప్రశ్నిం చారు. తన జాతీయతను ప్రశ్నిస్తూ ఆయన చేసినవ్యాఖ్యలకు ధీటుగా బదులిచ్చారు. ఆయన మళ్లీమళ్లీ పాతపాటే పాడుతున్నారంటూ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అసలేం జరిగిం దంటే. షికాగోలోని నేషనల్ అసోసియేషన్ ఆఫ్ బ్లాక్ జర్నలిస్టుల సదస్సులో ట్రంప్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కమలా హారిస్‌పై తీవ్ర పదజాలంలో విమర్శలు చేశారు. 'ఆమె ఎల్ల ప్పుడు భారతీయ వారసత్వానికి చెందిన వారే. దాన్ని ఇనాళ్లు ప్రచారం చేస్తూ వచ్చారు. ఆమె నల్లజాతీయురాలని కొన్నాళ్ల క్రితం వరకు నాకు తెలియదు. నాకు రెండిటిపై గౌరవం ఉంది. కానీ ఆమె ఉన్నట్టుండి నల్లజాతీయురాలిగా మారారు. ఆ విధమైన గుర్తింపును కోరుకుంటున్నారు. ఇంతకీ ఆమె భారతీయురాలా, నల్లజాతీయు రాలా, అని ట్రంప్ ప్రశ్నించారు. ఈ విమర్శలు తీవ్ర వివాదస్పదమయ్యాయి. దీనిపై తాజాగా కమలా హారిస్ స్పందించారు. 'ట్రంప్ మళ్లీ తన పాత విధానాలైన విభజన సిద్ధాంతం, అగౌరవపర్చే ధోరణినే ప్రదరిస్తున్నారు. అందుకే ఇలాంటి వారు కాకుండా అమెరికా ప్రజలకు ఐకమత్యంగా ఉంచాలి. అదే మనబలం. వాస్తవా లను చెప్పాల్సి వచ్చినప్పుడదు శత్రుత్వం, కోపంతో స్పందించేవారు మనకు వద్దు. వాస్తవాలను అంగీకరించి వాటిని ధైర్యంగా చెప్పే నాయకులే కావాలి' అని ఉపాధ్యక్షురాలు గట్టిగా కౌంటర్ ఇచ్చారు.

## ఎన్నికల్లో పోటీకి కనీస వయసు 21 యేళ్లకు తగ్గించాలి: ఆప్ ఎంపి

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** దేశంలో జరిగే ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల కనీసవయసును 21 యేళ్లకు తగ్గించాలని ఆప్ ఎంపి రాఘవ్‌చద్దా డిమాండ్ చేశారు. ఎన్నికల బరిలో నిలిచేందుకు అభ్యర్థుల కనీస వయసు ప్రస్తుతం 25 యేళ్లుగా ఉంది. 'మనది యువ భారతం. మన వద్ద 35 యేళ్ల వయసున్న జనాభా 65 శాతంగా ఉంది. 25 యేళ్లలోపువారు 50శాతం మంది ఉన్నారు. స్వాతంత్ర్యం తర్వాత ఎన్నికైన లోక్‌సభలో 40 యేళ్ల లోపు వారు 26 శాతం మంది ఉన్నారు. ప్రస్తుత లోక్‌సభలో అది 12 శాతం మాత్రమే. వయసు మళ్లిన నాయకులతో ఉన్న యువ దేశం మనది. యువ నాయకులతో ఉన్న దేశంగా మారాలి. అందుకోసం నా తరఫు నుంచి కేంద్ర ప్రభుత్వానికి ఒక సూచన చేస్తున్నాను. ఎన్నికల్లో పోటీ చేసేందుకు కనీస వయసు 25 నుంచి 21 యేళ్లకు తగ్గించాలి' అని సూచించారు.



## నాలుగు రాష్ట్రాల్లో ప్రబలుతున్న మెదడువాపు

### వీటిలో 51 మందికి చాందిపుర వైరస్



**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** దేశంలోని నాలుగు రాష్ట్రాల్లో అక్యూట్ ఎన్‌సెఫలిటిస్ సిండ్రోమ్(ఎఇఎస్) ప్రబలంగా వ్యాపిస్తోందని కేంద్ర ఆరోగ్యశాఖ హెచ్చరించింది. ఎఇఎస్‌గా పిలుచుకునే ఈ వైరస్ పరంగా ఇప్పటివరకూ 148 కేసులు వచ్చాయి. గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్రల్లో ఈకేసులు మరింత ఎక్కువ ఉన్నట్లు తేలింది. 15ఏళ్లలోపువారికి ఎక్కువగా చందిపుర వైరస్ సిహెచ్‌పివి సోకుతోంది. ఇప్పటి వరకూ 51 కేసులు గుర్తించినట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. ప్రభలుతున్న ఈ రెండు వైరస్‌లపై హెల్త్‌సర్వీసెస్ డైరెక్టర్ జనరల్, నేషనల్ సెంటర్‌ఫర్ డిసీజ్ కంట్రోల్, ఐసిఎంఆర్ డైరెక్టర్ జనరల్ నలుగురూ కలిసి సమీక్షచేసారు. ఎఇఎస్ కారణంగా 59 మంది చిన్నారులు చనిపోయారని తేలింది. ఎక్కువగా మెదడు వాపు వల్లనే ఈ మరణాలు సంభవిస్తు న్నాయి. గతనెలాఖరునాటికి మొత్తం 148 ఎఇఎస్ కేసులు వచ్చాయి. వీటిలో 140 కేసులు గుజరాత్‌లోని 24 జిల్లాల్లోను నమోదుకాగా నాలుగు మధ్యప్రదేశ్, మూడు రాజస్థాన్, ఒకకేసు మహారాష్ట్రనుంచి వచ్చాయి. వీటిలో ఇప్పటివరకూ 59 మంది చనిపోయారు. 51 కేసుల్లో చాందిపుర వైరస్ ఉన్నట్లు పరీక్షల్లో బయటపడింది. ప్రత్యేకించి చాందిపుర వైరస్ 15 ఏళ్లలోపు చిన్నారులకే ఎక్కువ వ్యాపిస్తోంది. ఎక్కువ కేసుల్లో కోమాకు వెళుతున్నారు. మరికొందరు చనిపోతున్నట్లు వైద్యులు ధృవీక రించారు. ఈ చాందిపుర వైరస్ నివారణకు ప్రత్యేకించి మందులులేవు. ముందస్తుగా గుర్తిస్తే కొంతమేర కట్టడిచేయవచ్చని వైద్యులు చెపుతు న్నారు. ముందుగా మురుగు జలాలను పంపింగ్‌చేయడం, దోమలమందులు పిచికారి చేయడం వంటివి చేపట్టడమే అందుబాటులో ఉన్న చికిత్స విధానంగా వైద్యులు చెపుతున్నారు.

## జార్ఖండ్ అసెంబ్లీ నుంచి 18 మంది బిజెపి ఎమ్మెల్యేల సస్పెన్షన్

### బలవంతంగా బయటకు తీసుకెళ్లిన మార్షల్స్

**రాంచీ, ఆగస్టు 1:** బిజెపికి చెందిన 18 మంది ఎమ్మెల్యేలను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారు. సభ నుంచి వెళ్లేందుకు ఆ ఎమ్మెల్యేలు నిరాక రించారు. దీంతో మార్షల్స్ బలవంతంగా వారిని అసెంబ్లీనుంచి బయటకుతీసుకెళ్లారు. జార్ఖండ్‌లో ఈ సంఘటన జరిగింది. పలువురు బిజెపి ఎమ్మెల్యేలు బుధవారం అసెంబ్లీలో నిరసనకు దిగారు. పలు కీలక సమస్యలపై ప్రశ్నలకు సిఎం హేమంత్ సొరెన్ సమాధానం ఇచ్చేందుకు నిరాకరించడంతో సభలో గందరగోళం సృష్టిం చారు. ఈ నేపథ్యంలో మార్షల్స్ ద్వారా వారిని బయటకు పంపారు. దీనికి నిరసనగా బిజెపి ఎమ్మెల్యేలు బుధవారం రాత్రి అసెంబ్లీ లాబీలోనే నిద్రించారు. కాగా, గురువారం అసెంబ్లీ ప్రారంభం కాకముందు బిజెపి ఎమ్మెల్యేలు స్పీకర్ వెల్‌లోకి దూసుకెళ్లారు. సిఎం హేమంత్ సొరెన్ రాజీ నామా చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. కొన్ని పత్రాలను చించివే



శారు. దీంతో సభ ప్రారంభానికి ముందు అధి కార, ప్రతిపక్ష సభ్యులు వాగ్వాదానికి దిగారు. సభలో గందర గోళ పరిస్థితి కొనసాగడంతో స్పీకర్ రవీంద్రనాథ్ మహతో చర్యలు చేపట్టారు. 18 మంది బిజెపి ఎమ్మెల్యేలను శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల వరకు సస్పెండ్ చేశారు. అయితే వారు సభ నుంచి బయటకు వెళ్లేందుకు నిరాకరించారు. ఈ నేపథ్యంలో బిజెపి ఎమ్మెల్యే లను మార్షల్స్ బలవంతంగా బయటకు తీసుకెళ్లారు.

## సాయుధదళాల వైద్యసేవలకు మొదటి మహిళా డైరెక్టర్‌జనరల్

**న్యూఢిల్లీ,ఆగస్టు 1:** సాయుధదళాలకోసం ఏర్పాటు చేసిన వైద్యసేవల విభాగంలో మొట్టమొదటి సారిగా రక్షణశాఖ మహిళా డైరెక్టర్‌జనరల్ నియామకానికి ప్రాధాన్యతనిచ్చింది. పశ్చిమ ఎయిర్‌కమాండ్‌లో మొట్టమొదటి ప్రిన్సిపల్ మెడికల్ అధికారిణిగా కూడా కొనసాగారు. ఇపుడు లెఫ్టినెంట్ జనరల్ సాధనా సక్సేనా నాయర్‌ను వైద్యసేవల విభాగం డైరెక్టర్ జనరల్‌గా నియమించారు. సాయుధదళాల వైద్యకళాశాలనుంచి డిగ్రీ పొందిన ఆమెకు మంచి అకడమిక్ రికార్డు ఉంది. 1985లో ఆర్మీమెడికల్ కార్ప్స్ విభాగంలో ఆమె జాయిన్ అయ్యారు. లెఫ్టినెంట్ జనరల్ నాయర్ విభిన్న అర్హతలు కూడా పొందారు



ఫ్యామిలి మెడిసిన్‌లో పిజి, ప్రసూతి, శిశు ఆరోగ్య విభాగాల్లో డిప్లొమాలు కూడా సాధించారు. ఎయిమ్స్‌లో మెడికల్ ఇన్‌ఫర్మేటిక్స్‌లో రెండేళ్లపాటు శిక్షణ కూడా పొందారు.

2-8Pg6exHMNWJQE.qxd:2-8Pg6exHMNWJQE.qxd 01/01/01 7:24 AM Page 1



# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విజయోత్సవాలు

విజయవాడ, ఆగష్టు 1, ప్రభాతవార్త : ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మందాకృష్ణమాదిగ చేసిన పోరాటం ఫలితంగా జరిగిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విజయోత్సవాలను విజయవాడలో నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలీషా మాదిగ ముఖ్య అతిథి గా జరిగిన కార్యక్రమంలో తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద డా బిఆర్ అంబేద్కర్, డా బాబూ జగజ్జీవన్‌రాం ల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అలాగే మందాకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఉత్సవాలు జరిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దేశ ప్రధాని నరేంద్ర మోదీ, మాజీ రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తమ పోరాటానికి ఇచ్చిన సహకారం మరువలేనిదని వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని ఎలీషా మాదిగ అన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథి మందా వెంకటేశ్వరరావు మాదిగ, కోటా దానియేలు మాదిగలు పాల్గొనగా లింగాల నరసింహులు మాదిగ, కాంపాటి వెంకటేశ్వరరావు మాదిగ, కొల్లూరి బసవ, ఆదూరి నాగమల్లేశ్వరరావు, కొక్కిలిగడ్డ సువర్ణరాజు, నూకపోగు ఏసు, పాల్గొన్నారు.



బిఆర్ అంబేద్కర్‌కు, మందాకృష్ణ మాదిగకు పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

# వర్షంలో కొనసాగిన చంద్రబాబు ప్రసంగం

## - గుండుమలలో ప్రజావేదిక, గ్రాండ్ సక్సెస్ అయిన సభ

అనంతపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త బ్యూరో శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మండలం గుండుమల గ్రామంలో గురువారం సాయంత్రం ఆసక్తి కర సంఘటన చోటు చేసుకుంది. ఒకవైపు జోరున వర్షం కురుస్తున్నా.,. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన ప్రసంగాన్ని కొనసాగించారు. ప్రజలు తడిసి ముద్దైనా తాను కూర్చున్న కుర్చీలనే గొడుగులుగా పెట్టుకుని ఉత్సాహబరితంగా సీఎం ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నారు. వర్షం రావడం సుభ సూచికం అంటూ సీఎం చంద్రబాబునాయుడు ఒకవైపు వైసీపీ పాలనలో ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ గడుతూ.. టీడీపీ పాలనలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని సీఎం చంద్ర బాబునాయుడు ప్రజల హర్ష ధ్వనుల మధ్యప్రకటించారు. ఎన్టీఆర్ భరోసా కార్యక్రమం కింద పింఛన్లు పంపిణీ చేసేందుకు సీఎం చంద్రబాబునాయుడు గుండుమల గ్రామానికి వచ్చారు. గ్రామంలో శ్రీశైలం పర్యటనను ముగించుకుని ప్రత్యేక హెలీ క్యాప్టర్‌లో గుండు మలకు వచ్చారు. ఈ సందర్భంగా గుండుమల గ్రామంలో మల్బరీ షెడ్‌ను సీఎం చంద్రబాబు సందర్శించారు. వృద్దులకు వృద్దాప్య పెన్షన్లు ఇంటికే వెళ్లి పంపిణీ చేశారు. సాయంత్రం 3.35 గంటలకు గుండుమల గ్రామంలో కరియమ్మ దేవాలయం పక్కన ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, ఎంపి బికె పార్థసారధి, ప్రజలను ఉద్దేశించి ప్రసం గిం చారు. ఆ తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు ప్రజా వేదికలో ప్రజలతో ముఖాముఖి నిర్వ హించారు. తదనం తరం దాదాపు 45 నిమి షాలపాటు తన ప్రసం గాన్ని అనర్గలంగా కొన సాగించారు. ఈ సమ యంలో 4:30 గంట లకు సీఎం ప్రసంగాన్ని ప్రారంభించి 5:30 గంటలకు ముగించారు. సీఎం ప్రసంగం కొనసాగినంత సేపు రెండు మూడు సార్లు భారీ వర్షం, ఇతర సమయాల్లోచిరుజల్లులు పడుతూనే ఉన్నాయి, వేదికపై ఉన్న మంత్రులు సత్యకుమార్, సవిత, ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తదితర నేతలంతా తడిచి ముద్దయ్యారు. చంద్రబాబు మాత్రం వర్షంలో సెక్యూరిటీ గార్డులు గొడుగు పట్టారు. ఇదే సమయంలో సభకు హాజరైన మాజీ మంత్రులు పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు, పల్లె రఘునాథరెడ్డి, ఎంపిలు బికె.పార్థసారధి, ఎమ్మెల్యేలు కందికుంట వెంకట ప్రసాద్, బండారు శ్రావణి శ్రీ, పల్లె సింధూర రెడ్డి తదితర నేతలు కూడా వర్షంలోనే తడిసి పోయారు. ఏదిఏమైనా వర్షంలోనే సీఎం ప్రసంగం కొనసాగడం విశేషం. ఇదిలా ఉండగా గుండుమలలో ప్రజావేదిక కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అయిందని చెప్పవచ్చు.


వర్షంలోనే కొనసాగుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం

# పండుగగా ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ల పంపిణీ

## - పారిశ్రామిక అభివృద్ధితో ప్రజల ఆర్థికస్థితి మెరుగు
## - మంత్రి పొంగూరు నారాయణ

నెల్లూరు,ఆగస్టు1 ప్రభాతవార్త-విద్య తమ కూటమి ప్రభుత్వం అధికారంలోని వచ్చినప్పటి నుండి ప్రతినెల 1వ తేదీన ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ల పంపిణీ ని ఓ పండుగలా చేపడుతున్నాయని రాష్ట్ర మున్సిపల్‌శాఖామాత్యులు పొంగూరు నారాయణ పేర్కొన్నారు. పెన్షన్ల పంపిణీ లోభాగంగా ఆయన గురువారం తెల్లవారున నగరంలోని స్థానిక పొర్లుకట్ట ప్రాంతంలోని వృద్ధ లబి ్దదారులకు పెన్షన్లను స్వయంగా అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు పెన్షన్‌ను రూ.4వేలు పెంచి పంపిణీ చేస్తునా ్నమన్నారు. పేద ప్రజల ఆర్థిక స్థితి గతులు మెరుగుపడాలంటే రాష్ట్రం ప్రారిశ్రామికంగా అభివృద్ధి చెందితేనే సాధ్యమౌతుందన్నారు. గతంల తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలోనే అత్యల్ప వర్షపాతం నమోదు అయ్యే అనంతపురం ప్రాంతంలో కియా సంస్థను స్థా ్పించి అక్కడ ప్రజలకు జీవనోపాది కల్పించటం జరిగిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో సంక్షేమంతోపాటూ సమగ్ర అభివృద్దే రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రభుత్వ మ్యాచింగ్ ఫండ్ మంజూరు చేయకపోవటంతో అనేక కేంద్ర ప్రభుత్వ పదకాల నిధులు వృదా అయ్యాయని పేరొ ్కన్నారు. ఈ విధమైన తప్పులను చేస్తూ వైకాపా ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని దుయ్యబట్టారు. అలాగే కేవలం 5రూపాయలతో పేద ప్రజల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లను ఈనెల 15నుండి ప్రారంబించనున్నామని స్పష్టంచేశారు. అనంతరం పొర్లు కట్ట ప్రాంతంలో మంత్రి పర్యటించి స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ సూర్యతేజ, మాజీ మేయర్ అబ్దుల్ అజీజ్, పాల్గొన్నారు.



# మహిళ ఖాతా నుండి రూ.2.20 లక్షలు దోచేసిన సైబర్ నేరగాళ్లు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 1, (ప్రభాతవార్త) : సైబర్ నేరగాళ్ల నుండి ఒక మహిళ సెల్‌ఫోన్‌కు వచ్చిన మెస్సేజ్‌లను ఓపెన్ చేయడంతో రూ.2.20 లక్షలను పోగొట్టుకున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. అంబాజీపేట ఎస్సై కె.చిరంజీవి కథనం ప్రకారం.. మండలంలోని మొసలపల్లి గ్రామానికి చెందిన వేదుల కిరణ్‌కుమారి సెల్‌ఫోన్‌కు గత నెల 16న తెలియని మేసేజ్‌లు వచ్చాయన్నారు. ఆ మేసేజ్‌లను ఆమె ఓపెన్ చేయడంతో 18న ఆధార్‌తో కూడిన ఓటిపిలు వచ్చాయని, అదేరోజు మధ్యాహ్నం ఒంటి గంట నుండి ఆమె ఖాతాలో ఉన్న నగదు మొత్తం దశల వారీగా కట్ అవుతున్నట్లుగా మేసేజ్లు వచ్చాయని ఎస్సై వివరించారు. వెంటనే ఆమె పుల్లేటికుర్రు యూనియన్ బ్యాంకుకు వెళ్లి విచారణ చేయగా కిరణకుమారి ఖాతా నుండి రూ.2,20,500లు మూడు దఫాలుగా రూ.1,50,000, రూ.50,000, రూ.20,500 ఖాతా నుండి బదిలీ అయినట్లు బ్యాంక్ అధికారులు తెలిపారని ఆమె ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొందని ఎస్సై తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసు ్తన్నట్లు ఎస్సై చిరంజీవి చెప్పారు.

# ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ వెంటనే ప్రారంభించాలి

## మాజీ మంత్రి చింతామోహన్

నెల్లూరు అర్బన్, ఆగస్టు 1, ప్రభాతవార్త : ఎస్సీలు 20 శాతం మంది ఉన్నారని గత ఐదు సంవత్సరాలుగా ఎస్సీ కార్పొరేషన్ నిధులు తన స్నేహితుడు కుమారుడు కాజేశారని మాజీ మంత్రి చింతామోహన్ నెల్లూరు జిల్లా కలెక్టరేట్ ఎదుట కొనియాడారు. గత ఐదు సంవత్సరాలలో కార్పొరేషన్‌కి రావాల్సిన నిధులు ఆపడం వల్ల ఆయన దళిత ద్రోహిగా మారాడని ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా అధ్వానమైన పరిస్థితిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉందని అది కేవలం ఉంది అంటే జగన్మోహన్ రెడ్డి వైసిపి ప్రభుత్వానికే దక్కిందని అని చింత మోహన్ అన్నారు. రెవెన్యూ వ్యవస్థ కూడా పాడైపోయిందని మొన్న మదనపల్లిలో రెవెన్యూ రికార్డులు తగలబెట్టేసారని దళితులకు సంబంధించిన భూములు కావడం కారణం అని, తన వైపు మూర్చు కోవడానికి చేసిన కుట్ర అని చింత మోహన్ అన్నారు. ఒకప్పుడు కలెక్టర్ ఆఫీస్ నెల్లూరు అంటే అడంగల్ ఉండేవి అవి ఏవి లేకుండా నిర్వీణ్యం చేసేసారని జగన్మోహన్ రెడ్డి వైసిపి ప్రభుత్వం అని చింత మోహన్ ఖండించారు. చంద్రబాబు నాయుడు ,మొన్న ఢిల్లీకి నాలుగు సార్లు పోయి వచ్చాడని ఏదో నిధులు తెస్తాడు కేంద్ర బడ్జెట్‌లో అనుకుంటే ఇచ్చినటువంటి కేంద్ర బడ్జెట్ 0 అని 15 వేల కోట్లు కేంద్రం ఇచ్చిందని చెప్పుకునే చంద్రబాబు అది కేవలం అప్పు అని వరల్డ్ బ్యాంక్ నుంచి ఇచ్చారని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ అంటే ఏపీ అంటారని చంద్రబాబు నాయుడుకు మాత్రం ఏ అంటే అమరావతి పి అంటే పోలవరం అని అన్నారు. పోలవరానికి సంబంధించి ఇప్పటి వరకు 30,40 వేల కోట్లు ఖర్చు పెట్టారని దానికి లెక్కలు అడిగితే ఎవ్వరు చెప్పడం లేదని పయ్యావుల కేశవులు 3 లక్షల కోట్ల అప్పు అన్నారని మరి జగన్మోహన్ రెడ్డి ఏడున్నర లక్షల కోట్లు అప్పని

చాలా అపనమ్మకాలు ప్రభుత్వం పైన ఈ లక్షల కోట్ల డబ్బులు తీసుకొని హవాలా ద్వారా బయట దేశానికి డబ్బు పంపిస్తున్నారని అనుమానం ఉందని దీన్ని కాంగ్రెస్ ఎపార్టీ తరపున ఖండిస్తున్నామని వెంటనే ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రారంభించాలని డిమాండ్ చేశారు.




# మన్నించండి కామ్రేడ్స్ మంత్రి లోకేష్ సంచలన ట్వీట్

## - రాష్ట్రంలో ఇకపై గృహనిర్బంధాలు, ముందస్తు అరెస్టులు ఉండవు

విజయవాడ.ఆగస్టు 1,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ "ఎక్స్"వేదికగా సంచలన ట్వీట్ చేసారు."మన్నించండి కామ్రేడ్స్" అంటూ ఆయన వ్యాఖ్యానించారు.గురువారం సీఎం చంద్రబాబు మడకశిర నియోజకవర్గంలో పర్యటించారు.ఈ పర్యటన సందర్భంగా ఆ ప్రాంత సీపీఎం, ఆ పార్టీ అనుబంధ సంఘాల నేతలను పోలీసులు అరెస్ట్ చేసారు.అనేక ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ సీపీఎం ,ఆ పార్టీ సంఘాలు సీఎం చంద్రబాబు పర్యటన కార్యక్రమంలో వినతి పత్రం ఇవ్వాలని భావించారు.పోలీసులు వారందరిని ముందస్తు గృహానిర్భందం అరెస్టులు చేసారు.దీనిపై స్పందించిన నారా లోకేష్ ఈ అంశంపై ట్వీట్ చేసారు.ముందస్తు అరెస్ట్‌కు తమ కూటమి ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకమని తెలిపారు. గత అయిదేళ్ళ పాటు ఉన్న పరదా ప్రభుత్వం పోయినా ఇంకా కొంత మంది పోలీసులు తీరు మారలేదన్నారు.ఇటువంటి అప్రజాస్వామిక అరెస్ట్‌లను పునరావృతం కానివ్వం అని సీపీఎం, ఆ పార్టీ అనుబంధ సంఘాలకు ట్వీట్‌లో నారా లోకేష్ స్పష్టం చేసారు. అప్రజాస్వామిక అరెస్టులను పునరావృతం కానివ్వం,ప్రభుత్వాన్ని, ప్రతిపక్షమైన ప్రశ్నించే హక్కు ప్రజాస్వామ్య బద్దంగా నిరసన తెలిపే హక్కులను కాపాడతా మన్నారు.ఇకపై ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు ముందస్తు అరెస్టులు,గృహా నిర్బందాలు లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ ముఖ్య అధికారులను కోరుతున్నట్లు నారా లోకేష్ పేర్కొన్నారు.




# గురు దక్షిణామూర్తికి ప్రత్యేక పూజలు

విజయవాడ, ఆగస్టు 1, ప్రభాతవార్త : దుర్గమ్మ ఆలయంలోని శ్రీ మల్లేశ్వర స్వామివారల ఆలయంలో వేంచేసియున్న శ్రీ దక్షిణామూర్తి స్వామివార్లకు గురువారంసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవిత్ర జలాలు, పాలు, తేనె, నెయ్యి, పంచదార, గంధం తదితర పవిత్ర పదార్థాలతో అభిషేకించిన అనంతరం శ్రీ స్వామివారికి అలంకారం చేసి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో ఇఓ కెఎస్ రామారావు దంపతులు పాల్గొన్నారు.

**- దుర్గమ్మకు ఎమ్మెల్సీ కల్పలత ఆషాడం సారె:** దుర్గమ్మకు ఆషాడం సారెను గురువారం ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి బృందం సమర్పించారు. అదేవిధంగా గురువారం నాడు మొత్తం 30 బృందాల వారు 450 మంది సభ్యులతో దుర్గమ్మకు ఆషాడం సారె అందించారు. వారికి మంగళకరమైన స్వాగతం పలికి శ్రీ దుర్గమ్మ వారి వద్దకు తీసుకెళ్ళి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం వారు ఆషాడం సారెను మహామండపంలోని 6వ అంతస్తులో దుర్గమ్మవారికి సమర్పించారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సారెతెచ్చిన వారికి వేదాశీర్వచనాలు పలికారు.


నిత్యాన్నదాన పథకానికి విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం



అందించారు. దాతలకు శ్రీఅమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన తరువాత దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# పార్లమెంట్ లాబీలో వాటర్ లీక్!

న్యూఢిల్లీ, ఆగస్టు 1: దేశరాజధాని ఢిల్లీ భారీ వర్షాలతో అతలాకుతలం అయింది. ఈ వానల కారణంగా పలుప్రాంతాలు కూడా జలమయం అయ్యాయి. మెట్రో సర్వీసులకు తీవ్ర అంతరాయం కలిగింది. పార్లమెంటు లాబీలో కూడా వర్షపునీరు లీక్ అవుతున్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. కాంగ్రెస్ పార్టీ ఎంపి మాణిక్కం ఠాగూర్ పార్లమెంటు లాబీలో వర్షపునీరు లీక్ అవుతుంటే కింద బకెట్లు ఉంచిన దృశ్యాలను తన సోషల్‌మీడియా ఎక్స్ ఖాతాలోషేర్‌చేసారు. బయట పేపర్‌లీక్, లోపల వాటర్ లీక్ అంటూ ట్యాగ్‌లైన్ జోడించారు. పార్లమెంటు లాబీలో నీటి లీకేజి జరిగింది. ఏడాది క్రితమే అందుబాటులోకి వచ్చిన కొత్తభవనంలోని సమస్యలను ఈ దృశ్యం అద్దంపడుతోందని, దీనిపై పార్ల మెంటులో వాయిదా తీర్మానం ప్రవేశపెడ తానని కాంగ్రెస్ ఎంపి ఠాగూర్ అన్నారు. సెంట్రల్ విస్టాప్రాజెక్టులో భాగంగా కొత్త పార్లమెంటు భవనాన్ని నిర్మించిన సంగతి తెలిసిందే. గత ఏడాది దీనిని ప్రారంభించారు. ఇదిలా ఉంటే ఇటీవల పోటీపరీక్షల్లో ప్రశ్నా పత్రాల లీకేజిల వ్యవహారం దేశవ్యాప్తంగా దుమారం రేపిన సంగతి తెలిసిందే. నీట్ ప్రశ్నా పత్రం లీకేజిపై సుప్రీంకోర్టులో విచారణ కూడా జరిగింది.

యుజిసినెట్ పరీక్షలో అక్రమాలు చోటుచేసుకున్నాయని గుర్తించడంతో దాన్ని రద్దుచేసిన సంగతి తెలి సిందే. వీటిని ఉద్దేశించే కాంగ్రెస్‌స్పందించింది.



## వైబ్రెంట్ జూనియర్ కళాశాలలో విద్యార్థిని ఆత్మహత్య

హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త: హన్మ కొండలోని నక్కలగుట్టలో వైబ్రెంట్ జూనియర్ కాలేజిలో ఎంపిసి ఫస్టియర్ విద్యార్థిని ఏనుముల భవాని బుదవారం అర్ధరాత్రి కాలేజిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్ప డింది. విద్యార్థి ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం గ్రామం నుంచి కాలేజి హాస్టల్‌లో విద్యనభ్యసిస్తుంది. మృత దేహాన్ని ఎంజిఎం మార్చులో ఉంచారు. పూర్తి వివ రాలు తెలియాల్సి ఉండగా విద్యార్థిని కుటుంబ సభ్యులు, బందువులు, ఎంజిఎం చేరుకొని దు:ఖసాగరంలో మునిగిపోయారు. కళాశాల వద్ద ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థిని కుటుంబానికి న్యా యం చేయాలని డిమాండ్ చేశారు.

# భూమికి భూమి ఇవ్వలేదు

## ఆందోళనకు గురై రైతు హఠాన్మరణం

గజ్వేల్, ఆగస్టు 1, ప్రభాతవార్త: గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో భూమికి భూమి ఇస్తామని ఆర్అండ్ఆర్ కాలనీ, కెనాల్ కోసం నాలుగు ఎకరాల భూమిని తీసుకొని మరో చోట భూమి ఇవ్వకపోవడంతో ఆందోళనకు గురైన రైతు హఠాత్మరణం చెందిన సంఘటన గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి ముట్రా జ్‌పల్లిలో చోటుచేసుకుంది. గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ముట్రాజ్ పల్లి గ్రామానికి చెందిన రైతు బోండ్ల పోచ య్యకు చెందిన సర్వే నెం.332లో గల నాలుగు ఎకరాల భూమిని గత ప్రభుత్వం ఆర్అండ్ఆర్ కాలనీ, కెనాల్ కోసం తీసుకుంది. రైతు పోచయ్యకు ఎకరానికి 12 గుంటల చొప్పున ఇస్తామని చెప్పి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తింపుకున్నారు. బుధవా రం మధ్యాహ్నం ఆర్‌ఐని కలిసిన రైతు పోచ య్య కలువగా ఎలాంటి ఫలితం లేకపో వడంతో ఆందోళనకు గురయ్యాడు. దీంతో పోచయ్యకు ఛాతిలో నొప్పిరావడంతో గజ్వే ల్‌లోని ప్రభుత్వాసుపత్రికి వెళ్లగా వైద్యులు పరీక్షించి ఆర్‌విఎం ఆసుపత్రికి తీసుకెళ్లమని చెప్పడంతో అక్కడికి తీసుకొని పోగా అర గంటలో మృతిచెందాడు. ప్రభుత్వ కార్యా లయాల చుట్టూ తిరిగినా పని కాక పోవడం వల్లే మానసిక ఒత్తిడికి గురై గుండె పోటుతో మరణించాడని గ్రామస్తులు తెలిపారు. పోచ య్య మృతితో అతని భార్య పిల్లలు రోడ్డున పడ్డారని, వారి భూమిని వారికి ఇప్పించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# స్కిల్ యూనివర్సిటీ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

## ప్రతి జిల్లాలో డెవలప్‌మెంట్ సెంటర్ల ఏర్పాటు
## యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం : మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త : స్కిల్ యూనివర్సిటీ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. గురువారం అసెంబ్లీలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బిల్లును ప్రవేశపెట్టగా సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ మంచి ఆశయంతోనే రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలోని అన్ని వర్గాలకు ఉపయోగపడే విధంగా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. యువతను ఉపాధి కల్పనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. యువతను గొప్ప మానవ వనరులుగా తీర్చిదిద్దుతామనీ, ఎస్సీ, ఎస్టీ యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. వ్యవసాయ ఫుడ్ ప్రాసెసింగ్ కోర్సులను ప్రవేశపెట్టేందుకు కృషి చేస్తామన్న మంత్రి శ్రీదర్ బాబు ప్రతీ జిల్లాలో కూడా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. వృత్తిపరంగా కూడా కోర్సులను ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నిరుద్యోగుల స్కిల్‌ను పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత దాదాపు 40 వేల ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు సంబంధించి బీజేపీ, ఎంఐఎం సభ్యులు చేసిన సూచనల మేరకు యంగ్ ఇండియా తెలంగాణ స్కిల్ యూనివర్సిటీగా మార్పు చేశామనీ, దీనిని పటిష్ఠంగా అమలు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. అనంతరం యంగ్ ఇండియా తెలంగాణ స్కిల్ యూనివర్సిటీ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందినట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు.



### శాసనమండలిలో ప్రవేశపెట్టిన మంత్రి శ్రీధర్‌బాబు.. నేడు సభలో చర్చ

రాష్ట్రంలోని యువతకి నైపుణ్యాల్లో శిక్షణ ఇవ్వడం కోసం ప్రత్యేకంగా ది యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శాసన మండలిలో తెలిపారు. ఇందుకు సంబంధించిన ది యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ-2024 బిల్లును మంత్రి శ్రీధర్ బాబు గురువారం సాయంత్రం శాసనమండలిలో ప్రవేశ పెట్టారు. బిల్లుపై శుక్రవారం చర్చించనున్నట్టు ప్రకటించిన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సభను శుక్రవారవారికి వాయిదా వేశారు. శాసనమండలి సమావేశాలు గురువారం ఉదయం 10 గంటలకి ప్రారంభం కాగానే ప్రత్యేక ప్రస్తావనలు, పిటిషన్లకి మండలి ఛైర్మన్ అనుమతించారు. పలువురు సభ్యులు తమ పిటిషన్లను, ప్రత్యేక ప్రస్తావనలను సభలో పెట్టారు. ఉదయం 12 గంటలకి సభను వాయిదా వేశారు. తిరిగి మధ్యాహ్నం 3.20 గంటలకి సభ ప్రారంభం కాగానే ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బిల్లును సభలో ప్రవేశ పెట్టారు. శుక్రవారం బిల్లుపై చర్చిద్దాని తెలిపిన మండలి ఛైర్మన్.. సభను శుక్రవారానికి వాయిదా వేశారు. రాష్ట్రంలో యువతని నైపుణ్యాలలో శిక్షణ ఇచ్చి.. వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉన్నత లక్ష్యంతో ప్రభుత్వం ది యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నట్టు మంత్రి ప్రకటించారు. ప్రభుత్వ- ప్రైవేటు భాగస్వామ్యంతో యూని వర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణపై సుప్రింకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఎంతో కాలంగా కోర్టులో ఉన్న ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై గురువారం సుప్రింకోర్టు కీలక తీర్పుపై కేంద్ర మంత్రి స్పందించారు. ఏడుగురు సభ్యులలో ఆరుగురు సభ్యులు వర్గీకరణకు స్పందించారు. ఈ తీర్పుపై కేంద్రమంత్రి మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగస్తున్నామన్నారు. దేశంలోని షెడ్యూల్ కులాల అభివృద్ధి, అభ్యున్నతి బిజెపితోనే సాధ్యం అని ఎంపి డికె అరుణ అన్నారు. సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తు న్నామన్నారు.

2-8P▯g7exHMNWJQE.qxd:2-8P▯g7exHMNWJQE.qxd 01/01/01 7:23 AM Page 1



# రేవంత్ కృషితో 50 యేళ్ల నాటి స్వప్నం సాకారం

## వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ భావోద్వేగం

**హైదరాబాద్ ఆగస్టు 1, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎస్సీ వర్గీకరణ కోసం ఒక బలమైన అడ్వకేట్‌ను పెట్టి నా నాయకత్వంలో ఒక ఎస్సీ ఎమ్మెల్యేల బృందంను ఏర్పాటుచేసి నిరంతరం పర్యవేక్షణ చేయడం వల్లే చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడు గురు సభ్యులు కలిగిన రాజ్యాంగ ధర్మాసనం గురువారం తీర్పు వెలువరచడం చారిత్రాత్మకమైనది అని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. దామోదర రాజనర్సింహ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ విషయంలో మాట్లాడటానికి అవకాశం స్పీకర్ ఇచ్చినా అప్పటికే సభలో బుధవారం ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బిఆర్‌ఎస్ సభ్యులు సభను అడ్డుకుంటున్నారు. దీనితో ఆయన ప్రసంగం మొదలుపెట్టడానికి చాలాసేపు ఆగాల్సి వచ్చింది. బిఆర్‌ఎస్ సభ్యులు



రాజనర్సింహ పట్ల గౌరవం ఉంది కానీ మా మహిళా సభ్యులకు జరిగిన అగౌరవానికి నిరసన తెలుపుతున్నామని అనడంతో ఆయన లౌక్యంగా సభలో తన ప్రసంగాన్ని ఇలా ప్రారంభించారు.

ప్రజాస్వామ్యంలో ఈ చట్టసభ పవిత్రమైన భవనం. బలమైన ప్రతిపక్షం ఒక ప్రజాసామ్య బలంగా ఉందనడానికి ఒక సంకేతం ఎన్ని విభేదాలు ఉన్నా భేదాలున్న మనస్పర్థలున్నా అది ప్రజాస్వామ్యంలో ఒకభాగం మాత్రమే. మనం మహిళల పట్ల సభ్యతతో మర్యాదగా ఉండాలి ఏంఉన్న మనం కూర్చొని మాట్లాడుకోవాలే. సభ సాఫీగా నడవాలే. అందులో ప్రత్యేకంగా ఈరోజు సుమారు 50 సంవత్సరాల కల అది ఎంత భావోద్వేగ అంశం అంటే ఎందరో ప్రాణాలను బలిదానం చేసుకున్నారు. ఈ వర్గీకరణ అనేది ఒక వర్గానికి వ్యతిరేకం కాదు. సమన్యాయం సమధర్మం ఇది చారిత్రాత్మ తీర్పు ఏడుగురు జడ్జీలు 6:1 తీరు అనుకూలంగా ఇచ్చారు. మేం భావోద్వేగంతో ఉన్నాం దీని వెనుక అంశం చెపుతున్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క శ్రీధర్‌బాబు ఎంతగానో కృషి చేశారు. డెలిగేడ్ లీడ్ చేసి సుప్రీంకోర్టులో వాదన వినిపిద్దాం అని వర్గీకరణకు సమతుల్యతకు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి డెలిగెషన్ అప్పజెప్పారు. దానికి నన్ను నాయకత్వం వహించేలా ముఖ్యమంత్రి చేశారు. అనంతరం కడియం శ్రీహరిని మాట్లా డాల్సిందిగా స్పీకర్ కోరడంతో బిఆర్‌ఎస్ నాయకులు పెద్ద ఎత్తున గొడవకు దిగారు. ఈ సభలో పార్టీ ఎవరిని మాట్లాడుతారో లిస్టు ఇస్తారు వారిని మాత్రమే అనుమతించాలని హరీష్‌రావు అన్నారు కానీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రతి సభ్యుడికి మాట్లాడే అవకాశం ఉంటుందని అన్నారు.

### వర్గీకరణపై వ్యతిరేకత ప్రదర్శిస్తున్న బిఆర్‌ఎస్ : కడియం శ్రీహరి

భారత రాష్ట్ర సమితి సభ్యులకు అవగాహన లేదు వర్గీకరణ పట్ల వ్యతిరేకత ప్రదర్శిస్తున్నదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. దళితజాతులకు సమన్యాయం జరిగేందుకు ఈ తీర్పు దోహదపడుతుందని ఆయన అన్నారు. వర్గీకరణ కోసం తెలుగుదేశం ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం టిఆర్‌ఎస్ ప్రభుత్వాలు శాసనసభలో ఏకగ్రీవ తీర్మాణాలు చేసి కేంద్రప్రభుత్వానికి పంపా రని ఆయన చరిత్రను గుర్తుచేసుకున్నారు. మాదిగ దండోరా ఉద్యమాలతో నేను స్వయంగా పాల్గొన్నాని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ తీసుకొని ప్రముఖ అడ్వకేట్‌ను పెట్టడం వల్ల ఈ సమస్యకు పరిష్కారం వచ్చిందని ఆయన అన్నారు. చాలా ఆనందంగా ఉంది కేంద్రప్రభుత్వానికి కూడా మా ధన్యవాదాలు అని ఆయన అన్నారు. ఇది అందరి విజయం అని ఆయన చెప్పారు.

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పు చరిత్రాత్మకం

## మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకమని, తీర్పును స్వాగతిస్తున్నట్లు మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. గురువారం ఈ సందర్భంగా ఎంపి ఈటల రాజేందర్ పేర్కొంటూ ఎస్సీ సామాజిక అణ గారినవర్గాల దశాబ్దాల పోరాటానికి న్యాయం జరిగిందన్నారు. అలుపెరగని



మల్కాజ్‌గిరి ఎపి ఈటల రాజేందర్ ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను అభినందిస్తున్న దృశ్యం

పోరాటం చేసిన మంద కృష్ణమాదిగతోపాటు ప్రతి ఒక్కరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు ప్రధాని నరేంద్రమోదీ పూర్తి మద్దతు ప్రకటించారని ఆయన అన్నారు. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీలు మాయ మాటలు చెప్పారే తప్ప వర్గీకరణ చేయలేదన్నారు. బిజెపితోనే సామా జిక న్యాయం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. రామ మందిర నిర్మాణం, కాశ్మీర్ సమస్య, 370ఆర్టికల్ రద్దు అన్నింటిని సామ రస్యంగా పరిష్కారం చేసిన ఘనత బిజెపి ప్రభుత్వానిదేనన్నారు. ఇక ఎస్సీ వర్గీకరణ కూడ సామరస్యంగా అమలవుతుందని ఎంపి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.



## అసెంబ్లీ మీడియా పాయింట్

# బిఆర్‌ఎస్ నాటకాలను ప్రజలు చూస్తున్నారు

## బిజెపి ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** అసెంబ్లీలో రెండురోజలుగా బిఆర్‌ఎస్‌పార్టీ నాటకాలను తెలంగాణ ప్రజలు చూస్తున్నారని.. తమకు అప్రప్రేషన్‌బిల్లుపై మాట్లాడకుండా చేసి బుల్డోజ్‌చేసే ప్రయత్నం చేశారని బిజెపి ఫ్లోర్‌లీడర్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి విమర్శించారు. ఈమేరకు గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ నిరసన తెలిపే హక్కు వారికి ఉంది కానీ వెల్‌లోకి వెల్లి రెండున్నర గంటలు రచ్చచేశారు. పది సంవత్సరాలు ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేసిన బిఆర్‌ఎస్ నేతలు తెలంగాణ కోసం పోరాడిన యువతను పూర్తిగా మోసం చేసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. బిఆర్‌ఎస్‌పార్టీ నేతలు ఇతర పార్టీల నేతలకు మాట్లాడేటప్పుడు అడ్డుకోకుండా ఉండాలని ఆయన సూచించారు.

### స్కిల్ వర్సిటీ ఓకే.. యూత్ డిక్లరేషన్ ఏమైంది?

#### బిజెపి ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

ప్రభుత్వం ఏర్పాటుచేయబోయే స్కిల్ యూనివర్సిటీలని బిజెపి స్వాగతిస్తుందని..కానీ భాగ్యనగర్ అమ్మవారి సాక్షిగా రేవంత్‌రెడ్డి చేసిన యూత్ డిక్లరేషన్ ఏమైందని బిజెపి ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ప్రశ్నించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ నిరుద్యగులకు నాలుగువేల భృతి, సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలు మరిచి పోయారన్నారు. రైతు రుణమాఫీపై అనేక ఆంక్షలు విధిస్తున్నారని ..ఆంక్షలు లేకుండా రుణ మాఫీ చేయాలన్నారు. అలాగే ఆరుగ్యారంటీలు, ఐదు డిక్లరేషన్లు, 420 హామీలు ఇచ్చి బడ్జెట్‌లో కేటాయింపులుచేయకుండా మమఅనిపిం చారన్నారు.

### అడ్డంకులెన్నీ సృష్టించినా ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం

#### కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం

యువత కోసం స్కిల్ యూని వర్సిటీ తెస్తే చర్చలో పాల్గొనాలని విన్నవించినా బిఆర్‌ఎస్ నేతలు స్పం దించలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.



గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ గతంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం యువత నోట్లో మట్టికొట్టిందని ..వారి పాలనలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాళాశాలలు సైతం ఏర్పాటు కాలేదన్నారు. వైస్ ఛాన్సలర్‌పోస్టులను సైతం రాజకీయ పునరావాసం కింద ఇచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ వాటన్నింటినీ సరిదిద్దే ప్రయత్నం చేస్తుందని సభలో కావాలనే మహిళలను ముందు పెట్టి రాజకీయ చేస్తున్నారన్నారు. విలువైన సూచనలు ఇవ్వకుండా పనికిరాని అంశాలను ముందు పెడుతున్నారని వీటన్నింటిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఎవరూ ఎన్ని అడ్డంకులు సృష్టిం చినా ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు.

### సిఎం దిష్టిబొమ్మ దగ్ధం చేయడాన్ని ఖండిస్తున్నాం

#### కాంగ్రెస్ విప్ ఆది శ్రీనివాస్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దగ్గం చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తుమని కాంగ్రెస్ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ దిష్టిబొమ్మలను దగ్గం చేయాలని నిర్ణయం ఎందుకు తీసుకున్నారో సమాధానం చెప్పాలన్నారు. మహిళా రైతు రుణమాఫీ చేసినందుకా అని ప్రశ్నించారు. సిఎం రేవంత్‌రెడ్డి సబితా ఇంద్రారెడ్డిని అక్కా అన్నారే తప్ప ఎలాంటి తప్పుగా మాట్లాడలేదన్నారు

# పాఠశాల విద్య నుంచే నైపుణ్య శిక్షణ అవసరం

## కృష్ణమాదిగ పోరాటం ఫలించింది.. అభినందనలు

## సబిత వివాదాన్ని స్పీకర్ చర్చలతో పరిష్కరించాలి

## సిపిఐ సభ్యుడు కూనంనేని సాంబశివరావు



**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** స్కిల్ యూనివర్సిటీ బిల్లు తీసుకొని రావ డం సంతోషకరమైనదే అయినప్పటికీ రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలలో ఉపాధి పెంపొందించేలా నాణ్యతా ప్రమాణాలతో బోధించే చర్యలు చేపట్టాలని అందులో చదువుకున్న వారికి ఉద్యోగాలు దొరకడం లేదని సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ముందు పాఠశాల, కళాశాల స్థాయిలో అక్కడ పటిష్టం చేయకుండా పైస్థాయిలో చర్యలు తీసుకొంటే ఫలితం ఉండదు. కింద స్కూల్ స్థాయి నుంచి వృత్తివిద్యా కోర్సులు పెట్టాలి. అక్కడ స్కిల్ డెవలప్‌మెంట్ చేసుకొంటూ రావాలి.. స్కిల్ యూనివర్సిటీ బిల్లు పెట్టారు. స్కిల్ యూనివర్సిటీ సంబంధించి మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాం. వందల ఇంజినీరింగ్ కాలేజీలు ఉన్నాయి. నియోజకవర్గ స్థాయిలో అక్కడి వనరులను సద్వినియోగం చేసుకుంటూ సాంకేతికను జోడించేలా చర్యలు చేపడితే నిరుద్యోగం అంతమవుతుంది. ఇక ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పును మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాం అని ఆయన తెలిపారు. ఈ ఉద్యమానికి నాయకత్వం వహించిన మంద కృష్ణమాదిగను అభినందిస్తున్నాం. గతంలో మన బర్దన్ స్పందించారు. అందుకే ఎస్సీ వర్గీకరణ చేపట్ట డానికి దోహదమైందని ఆయన వివరించారు. కూనమనేని సాంబశివరావు మాట్లాడుతుంటే బిఆర్‌ఎస్ నినాదాలతో సభ దద్దరిల్లింది. ఆయన పలుమార్లు బిఆర్‌ఎస్ అభ్యర్థులను మాట్లాడాటానికి అవకాశం ఇవ్వాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న ఒక ఘటన జరిగింది. నాకు బాధ బాధేస్తుందన్నారు. తమను అడ్డుకొనే బిఆర్‌ఎస్ అభ్యరులు, ఆ సోదరిమణుల పట్ల సానుభూతి ఉంది. దానికి సంబంధించి భిన్నాభిప్రాయం లేదు. అక్కడ మాట్లాడే ఒరవడిలో జనరల్‌గా అవమానపరిచే ఉద్దేశంతో అన్నారా లేదా అని చూడాలి. అందులో వాళ్లిద్దరికి అక్కా తమ్ముళ్ల అనుబంధం ఉంది. బంధుత్వం ఉంది. అందువల్ల దాన్ని మనం ప్రొలాంగ్ చేయకుండా ఒకచోట కూర్చొని, స్పీకర్ రూమ్‌లో పరిష్కారం చేసుకోవడం మంచిదన్నారు., ఇప్పుడు చిన్న అంశంమీద తేడా వచ్చింది నేనే మొదటి వ్యక్తి మహిళలు గౌరవించడంలో సెంటిమెంట్ దెబ్బతిన్నది పరి ష్కారం ఎలా చేయాలని చూడాలి. మీ మనసులో పెట్టుకోకుండా పరిష్కారం చేసుకోవాలి స్పీకర్ నిర్ణయం తీసుకోవాలి స్పీకర్ గారు.. మీరు సబితమ్మ అంశంలో జరిగిన విషయం పరిష్కరించడానికి మీరు సభ్యులను సమా వేశపరచాలని ఆయన సాంబశివరావు కోరారు. రాష్ట్ర ప్రజలకు కావాల్సి చట్టసభల్లో చర్చించుకొనే వాతారణం నెలకొల్పాలని ఆయన కోరారు.

# స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నాం

## బిజెపి శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంలో గత ప్రభుత్వం విఫలమైందని, అంతేకాకుండా ప్రాధాన్యత రంగాలను సైతం గుర్తించలేదని బిజెపి శాసనసభపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం శాసనసభలో యంగ్ ఇండియా, స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ బిల్లును ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల అవసరాలకు అనుగుణంగా యువతలో స్కిల్స్‌ను డెవలప్‌మెంట్ చేయ డం, ప్రవైటు రంగంలో వస్తున్న కంపెనీలకు వారికి అవసరమైన స్కిల్స్ ఉన్న యువత లభించక ఇబ్బందులు పడుతున్నారన్నారు. దేశంలో సంప్రదాయ యూని వర్సిటీల కంటే కూడా స్కిల్స్ డెవలప్‌మెంట్ యూని వర్సిటీలు రావాలన్న ఆలోచన మొదట ప్రధానమంత్రి నరేంద్రమోడి సర్కారు చేసిందన్నారు.

2014లో మోడీ ప్రభుత్వం కేంద్రంలో తొలిసారిగా ప్రత్యేకంగా మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంట్రప్యూనర్‌షిప్‌శాఖను ఏర్పాటు చేసిందన్నారు.

గత ప్రభుత్వం చేయని వాటిని సరిచేస్తూ ప్రస్తుత సర్కారు పూర్తి ప్రభుత్వ రంగం యూనివర్సిటీ కాకపోయినా, ప్రైవేటు భాగస్వామ్యంతో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఈ యూనివర్సిటీ ఆఫర్ చేస్తున్న కోర్సుల్లో ఫుడ్ ప్రాసెసింగ్ అంశం ఉందో లేదో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలన్నారు. మనది వ్యవసాయ ఆధారిత రాష్ట్రం అన్నారు.

కాంగ్రెస్ అభయహస్తం మేనిఫెస్టోలో ఆదిలాబాద్, నిర్మల్ నుంచి హైదరాబాద్ వరకు ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ హామిని అమలు చేయడంలో భాగంగా ఈ స్కిల్ యూనివర్సిటీ బ్రాంచులను కొన్ని కోర్సుల్లో అయినా జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేసే అంశాలపై ప్రభుత్వం పరిశీలించాలన్నారు. యూత్ డిక్లరేషన్‌లో కూడా యువతకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు కోసం రూ.10లక్షల వరకు వడ్డీలేని రుణ సదుపాయం కల్పిస్తామని ఇచ్చిన హామిని ఎప్పటి నుంచి అమలు చేస్తుందో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలన్నారు.

# వారిని సస్పెండ్ చేయరు.. మైక్ ఇవ్వరు, ఇది కరెక్టు కాదు

## డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ స్కిల్ యూనివర్సిటీలో ఏర్పాటు చేయాలి: ఎంఐఎం సభ్యుడు అక్బరుద్దీన్

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** అసెంబ్లీలో సబితా ఇంద్రారెడ్డిపేరు తీసుకొచ్చారు కాబట్టి ఆమెకు వివరణ ఇచ్చే అవకాశం ఇవ్వాలని ఎంఐఎం సభ్యుడు అక్బరుద్దీన్ స్పీకర్‌ను కోరారు. తెలంగాణ అసెంబ్లీలో బిఆర్‌ఎస్ మహిళా సభ్యులనుద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిచేసిన వ్యాఖ్యలపై బిఆర్‌ఎస్ ఇచ్చిన వాయిదా తీర్మానంకు నోటీసు ఇచ్చారు. స్పీకర్ తమను పట్టించుకోవడంలేదని అసెంబ్లీలో సబితా ఇంద్రారెడ్డి తను మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరారు. అక్బరుద్దీన్ మైక్ ఇవ్వాలని నిన్నటి నుంచి మైక్ ఇవ్వలేదని అన్నారు కనీసం సభను క్రమశిక్షణలోపెట్టండి లేదా నిబంధన ప్రకారం సస్పెండ్‌చేయాలి. మీరు సస్పెండ్ చేయరు మైక్ ఇవ్వరు ఇది కరెక్ట్‌కాదు అని అన్నారు. స్కిల్ యూనివర్సిటీ పెట్టడం కాదు అందులో శిక్షణపొందిన వారికి ఒక ప్లేస్‌మెంట్ చూపే యంత్రాగం కూడా ఉండాలని డిజిటల్ ఎంప్లామెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫీసు ఏర్పాటు చేయాలని అక్బరొద్దీన్ కోరారు. రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అందులో ఉండాలని సూచించారు. ఏడు, పదవతరగతి చదివిన వారికి కూడా అందులో వృత్తిశిక్షణ చేపట్టాలని సూచించారు. సాంకేతిక శిక్షణ ఇచ్చే ఇతర వ్యవస్థలను నిర్వీర్యం చేయకుండా వాటినికూడా స్కిల్ యూనివర్సిటీకి అనుబంధంగా తీసుకొని రావాలని కోరారు. ప్లంబర్, సెంట్రింగ్, ఫాల్‌సిలింగ్ వంటి అనేక రంగాలలో తెలంగాణ యువకులు లేరని ఇరత రాష్ట్రాల వాళ్ళతో భవననిర్మాణం పనులు చేయిస్తున్నామని ఆయన తెలిపారు.

# మధ్యప్రదేశ్ బిసి కమిషన్ కార్యదర్శితో తెలంగాణ బిసి కమిషన్ భేటీ

## లోకల్‌బాడీ ఎన్నికల నివేదికపై వివరణ

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో జరగనున్న లోకల్‌బాడీ ఎన్నికల నేపథ్యంలో.. మధ్యప్రదేశ్ బీసీ కమిషన్ కార్యదర్శితో తెలంగాణ బీసీ కమిషన్ ప్రత్యేకంగా భేటీ అయింది. గురువారం బీసీ కమిషన్ కార్యాలయంలో మధ్యప్రదేశ్ బీసీ కమిషన్ కార్యదర్శి డాక్టర్ సూరజ్ కోద్రేతో సుదీర్ఘ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు, సభ్యులు సీహెచ్ ఉపేంద్ర, శుభప్రద పటేల్, కె కిషోర్ గౌడ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సూరజ్ కోద్రే ప్రత్యేకంగా ఒక పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అక్కడి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేసన్లను నిర్ణయించడానికి ఎంపిక చేసుకున్న ప్రాతిపదికలు, ప్రశ్నావళి, క్షేత్రస్థాయిలో సేకరించిన వివరాలను తెలియజేశారు.

అయితే క్షేత్రస్థాయిలో ఎదురైన న్యాయపరమైన సమస్యలు అధిగమించిన తీరుతెన్నులను డాక్టర్ సూరజ్ సవివరంగా తెలంగాణ బీసీ కమిషన్‌కి వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్‌తోపాటు.. సభ్యులు అడిగిన పలు సందేహాలను ఆయన నివృత్తి చేశారు.

# మాదిగలకు ద్రోహం చేసింది కాంగ్రెస్సే

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం : ఎమ్మెల్యే హరీశ్‌రావు

## పోడియం వద్ద నినాదాలు

## చివరకు బిఆర్‌ఎస్ వాకౌట్

**హైదరాబాద్, ఆగస్టు 1,ప్రభాతవార్త:** ఎస్సీ ఎస్టీ ఉపవర్గీకరణ అంశంలో సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును బిఆర్‌ఎస్ పార్టీ పక్షాన స్వాగతిస్తున్నామని మజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరుహరీష్‌రావు అన్నారు. తెలంగాణ శాసనసభలో ఎస్సీ వర్గీకరణ అంశపై ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 29నవంబర్ 2014లో వర్గీకరణకు బిల్లుపెట్టామని గుర్తుచేశారు. ఏకగ్రీవ తీర్మానం చేయడంతో పాటు ఆ తీర్మానం కాపీని స్వయంగా కెసిఆర్ దళిత ఉప ముఖ్యమంత్రిని దళిత నాయకులను తీసుకొని వెళ్ళి ప్రధానమంత్రిని కలిసి అందజేశారని తెలిపారు. అంతేకాదు వర్గీకరణ ప్రాధన్యత ప్రధానికి కెసిఆర్ వివరించారు. ప్రధాని కూడా ఆరోజు న్యాయమైన డిమాండ్ అని స్పష్టంగా అన్నారు అని ఆయన తెలిపారు.



ఎన్నోత్యాగాలు బలిదానాలు చేసి ఎస్సీల వర్గీకరణ సాధించుకున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మాదిగలను మోసంచేస్తే గాంధీభవన్‌లో పెట్రోల్ పోసుకొని కొంత మంది ఆత్మాహుతి చేసుకున్నారని కానీ వాళ్ళను పట్టించుకోలేదని ఆయన గుర్తుచేశారు. ఆకుటుంబాలను కాంగ్రెస్‌పార్టీ ఆదుకొందని ఆయన తెలిపారు. ఆనాడు మంద కృష్ణమాదిగ నేతృత్వంలో చాలా మంది గాంధీభవన్ ముట్టడికి వచ్చారని హరీష్ చెప్పారు. స్కిల్‌యూనివర్సిటీకి కూడా ఆయన సంపూర్ణ మద్దతు తెలిపారు. మహిళాసభ్యులను అవమానించిన ఈ సభ కౌరవసభలా జరుగుతోందని ఎన్నటికైె పాండవులదే విజయమని ఆయన అంటూ ఉండగా మైక్ కట్‌చేశారు. దీనితో వెల్‌లోకి హరీశ్‌రావు దూసుకొచ్చారు ఆయన వెనుక మిగితా ఎమ్మెల్యేలు వచ్చి చప్పట్లు కొడుతూ నినాదాలు చేశారు. వారి నిరసనల మధ్య విప్అడ్లూరి లక్ష్మణ్, కవ్వంపెల్లి సత్యానారయణ, మందలసామ్యూల్, వేముల వీరేశం, లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ తెలంగాణలో ఆణగారిన వర్గాకలు సమాన అవకాశం లభించేందుకు ఈ తీర్పు ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ప్రయత్నం చేశారని ధన్యవాదాలు తెలిపారు. మహిళా ఎమ్మెల్యేలకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పోడియం చుట్టూనిలబడిన బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు సభనుంచి వాకౌట్ చేసి వెళ్ళిపోయారు.

### బడేభాయ్..చోటేభాయ్

### నినాదాలతో దద్దరిల్లిన సభ

బిజెపి శాసనసభ పక్షనేత మహేశ్వర్‌రెడ్డి సభను సజావుగా సాగించాలని బిఆర్‌ఎస్ అభ్యర్థులపై ఆగ్రహం వ్యక్తం చేయగానే బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు వెల్‌లో భడేబాయ్, చోటబాయ్ ఏక్ హోగయా అంటూ నినాదాలు ఇచ్చారు.

# దివ్యాంగులపై వ్యాఖ్యలు చేసిన ఐఎఎస్‌పై చర్యలు తీసుకోవాలి

## శాసనసమండలిలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రత్యేక ప్రస్తావన

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** శాసన మండలిలో గురువారం ప్రత్యేక ప్రస్తావనలకి అవకాశం కల్పించారు. ఉదయం 10 గంటలకి శాసనమండలి సమావేశాలు ప్రారంభం కాగానే.. ప్రత్యేక ప్రస్తావనలకి (స్పెషల్ మెన్షన్స్) అవకాశం కల్పిసున్నట్టు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు. దీంతో కాంగ్రెస్ సభ్యులతోపాటు బీఆర్‌ఎస్ సభ్యులు, ఎంఐఎం, బీజేపీ సభ్యులతోపాటు.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు పలు ప్రత్యేక ప్రస్తావనలను చేశారు. అలాగే పిటిషన్లకి కూడా అవకాశం కల్పించారు మండలి ఛైర్మన్. ఈ సందర్భంగా కాంగ్రెస్ సభ్యులు టి జీవన్‌రెడ్డి ప్రత్యేక ప్రస్తావన చేస్తూ దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసిన ఐఏఎస్ అధి కారిపై చర్యలు తీసుకోవాలని జీవన్‌రెడ్డి నప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి వ్యాధులు విజృంభిస్తున్నాయని ఆ వ్యాధుల నుంచి ప్రజలను రక్షించడానికి విస్తృతంగా వైద్యశిబిరాలను నిర్వహించాలని బీఆర్‌ఎస్ సభ్యుడు భానుప్రసాదరావు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న చిన్న చిన్న ఉద్యోగులకి ప్రతినెలా వేతనాలు సక్రమంగా అమలు జరగడం లేదని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ వాణి దేవి ప్రభుత్వాన్ని కోరుతూ ప్రత్యేక ప్రస్తావన చేశారు. రాష్ట్రంలోని మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న ఉపాధ్యా యులకు పదోన్నతులు కల్పించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమనరెడ్డి ప్రత్యేక ప్రస్తావన చేశారు. గల్ఫ్ కార్మికులను ఆదుకోనేందుకు గల్ఫ్ కార్మి కుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని బీఆర్‌ఎస్ సభ్యుడు ఎల్ రమణ ప్రత్యేక ప్రస్తావన చేశారు. ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లిన వారు వివిధ కారణాలతో మృతి చెందుతున్నారని, అటువంటి వారి కుటుంబాలను ఆదు కోవాలని బీఆర్‌ఎస్ సభ్యుడు తాతా మధు ప్రత్యేక ప్రస్తావన చేశారు. రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల కల్తీపై ప్రభుత్వం ఉక్కుపాదం తీసుకునేలా చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్ సభ్యుడు గోరేటి వెంకన్న శాసనమండలిలో ప్రత్యేక ప్రస్తావన చేశారు. హైదరాబాద్ నగరంతోపాటు, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో పెరుగుతున్న ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఎంఐఎం సభ్యుడు మీర్జా ప్రత్యేక ప్రస్తావనలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో ఇళ్లులేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి.. వారికి ఇందిరమ్మ గృహాలను నిర్మించి ఇవ్వాలని ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పిటిషన్ ఇచ్చారు. అలాగే చాలాకాలంగా ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నర్సిరెడ్డి ప్రత్యేక ప్రస్తావన చేశారు.

# ఎసిబి వలలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది

## లంచం తీసుకుంటూ పట్టుబడిన ధరణి ఆపరేటర్, జూనియర్ అసిస్టెంట్

**అమీన్‌పూర్, ఆగస్టు 1 ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ తహశీల్దార్ కార్యాల యంలో ధరణి ఆపరేటర్ చాకలి అరుణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ మన్నె సంతోష్‌లు రూ.30 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. బండ్లగూడకు చెందిన వెంకటేశం యాదవ్ వారసత్వం ఫార్వర్డ్ కోసం సంప్రదించగా



ఎసిబికి చిక్కిన ధరణి ఆపరేటర్ చాకలి అరుణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ మన్నె సంతోష్

రూ.30 వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితుడు వెంకటేశం ఏసీబీ అధికారులను సంప్రదించగా అరుణ్‌కు లంచం డబ్బులను ఇచ్చాడు. అరుణ్‌కు చెందిన టీఎస్ 15ఎఫ్‌బీ5102 గల బెలెనో కారులో నుంచి ఏసీబీ అధికారులు లంచం మొత్తం రికవరీ చేసి రసాయన పరీక్షలు చేయగా పాజిటీవ్ అని తేలింది. అరుణ్‌ఉ. జూనియర్ అసిస్టెంట్ మన్నె సంతోష్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు.

# రేపటితో ముగియనున్న దోస్త్ స్పెషల్ ఫేజ్ వెబ్‌ఆప్షన్లు

## నేటితో ముగియనున్న దరఖాస్తు గడువు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీ సెస్ తెలంగాణ(దోస్త్)-2024లో స్పెషల్ ఫేజ్‌లో వెబ్ ఆప్షన్లను ఇవ్వడానికి రేపటి(శనివారం)తో గడువు ముగియనుంది. స్పెషల్ ఫేజ్‌లో జులై 25 నుంచి ఈ రోజు(ఆగస్టు 2) వరకు దరఖాస్తులకు అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లను జులై 27 నుంచి రేపటి(శనివారం) వరకు అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 6న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన విద్యార్థులు ఈనెల 7 నుంచి 9 వరకు కాలేజీల్లో చేరడానికి సెల్ఫ్ రిపోర్ట్ చేయడానికి అవకాశం కల్పించారు. మూడో విడతలో 73,662 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేసిన విషయం తెలిసిందే.

# నేటితో ముగియనున్న ఎప్‌సెట్ ఇంజినీరింగ్ రెండోవిడత సెల్ఫ్ రిపోర్టింగ్

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** తెంగాణ ఎప్ సెట్-2024 కౌన్సెలింగ్‌లో భాగంగా రెండో విడత సీట్ల కేటాయింపును జులై 31న చేపట్టగా.. సీటు పొందిన వారు ఆయా కాలేజీల్లో చేరడానికి సెల్ఫ్ రిపోర్ట్ చేయడానికి నేటి(శుక్రవారం)తో గడువు ముగియనుంది. బుధవారం చేపట్టారు. రాష్ట్రంలో 175 ఇంజనీరింగ్ కాలేజీల్లో 86,509 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా.. వాటిలో 81,490 సీట్లను రెండో విడతలో కేటాయించారు. రాష్ట్రంలో 98,435 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరుకాగా.. వారిలో రెండో విడతలో 70,129 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. మొత్తం 81,490 మందికి సీట్ల కేటాయింపు చేశారు. రాష్ట్రంలో 18 యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలు ఉండగా వాటిలో 5907 సీట్లకు గానూ 5014 సీట్లను కేటాయించారు.

### ఐపిఎల్ వేలం కోసం..

# రిటైన్ ప్లేయర్లు రెడీ

### విడుదల చేసే ఆటగాళ్లపై దృష్టి

### ఫ్రాంచైజీ యాజమాన్యాల కసరత్తు




**ఢిల్లీ:** వచ్చే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 సీజనుకు సంబంధింది త్వరలో జరగబోయే మెగా వేలానికి ఫ్రాంచైజీలు సిద్ధమవుతున్నాయి. ఈ సీజనుకు ఫ్రాచైజీలు 6గురు ఆటగాళ్లను రిటైన్ చేసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.దీనికి సంబంధించి ఈ అంశంపై తాజాగా ఫ్రాంచైజీల యజమానులతో జరిగిన భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డ్ (బిసిసిఐ) సమావేశంలో ఒక క్లారిటీ వచ్చినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే తమ టీమ్‌ల్లో అట్టిపెట్టుకునే (రిటైన్), విడుదల చేసే ఆటగాళ్లపై దృష్టి సారించిన ఫ్రాంచైజీలు ఆ దిశగా కసరత్తు ప్రారంభించాయి. ప్రతీ ఫ్రాంచైజీ విదేశీ, స్వదేశీ, క్యాప్డ్, అన్‌క్యాప్డ్ ప్లేయర్ల పేర్లతో కూడిన జాబితాకు రూపకల్పన చేస్తున్నాయి. ఫ్రాంచైజీల వారీగా రిటైన్ చేసుకోయే ఆటగాళ్ల జాబితాలు లీక్ అయినట్లు వెల్లడవుతోంది. రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు టీమ్‌లో విరాట్ కోహ్లీ, రజత్ పాటిదార్, విల్ జాక్స్, మొహమ్మద్ సిరాజ్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మహిపాల్ లోమ్రార్, రాజస్థాన్ రాయల్స్ నుండి సంజు శాంసన్, జోస్ బట్లర్, యశస్వి జైస్వాల్, రియాన్ పరాగ్, ట్రెంట్ బౌల్డ్, రోవ్‌మన్ పావెల్, కోల్‌కతా నైట్ రైడర్స్‌లో సునీల్ నరైన్, ఆండ్రీ రసెల్, శ్రేయస్ అయ్యర్, వరుణ్ చక్రవర్తి, రింకూ సింగ్, మిచెల్ స్టార్క్, ఢిల్లీ క్యాపిటల్స్‌లో రిషబ్ పంత్, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, జేక్ ఫ్రేజర్, అన్రిచ్ నోర్జే, ట్రిస్టన్ స్టబ్స్, పంజాబ్ కింగ్స్‌లో సామ్ కర్జన్, అర్ష్‌దీప్ సింగ్, శశాంక్ సింగ్, అశుతోష్ శర్మ, జానీ రిలో రొస్సో, నాధన్ ఇల్లిస్, సన్ రైజర్స్ హైదరాబాద్‌లో భువనేశ్వర్ కుమార్, పాట్ కమిన్స్, ట్రవిస్ హెడ్, అభిషేక్ శర్మ, నితీష్ కుమార్‌రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్, చెన్నై సూపర్ కింగ్స్‌లో రుతురాజ్ గైక్వాడ్, ఎంఎస్ ధోని, శివమ్ దూబే, మతీశ పతిరణ, రచిన్ రవీంద్ర, డారిల్‌మిచెల్, లక్నో సూపర్ జెయింట్స్‌లో మయాంక్ యాదవ్, నికోలస్ పూరన్, మార్కస్ స్టోయినిస్, దీపక్ హుడా, నవీన్ ఉల్ హక్, కృనాల్ ఫాండ్యా, గుజరాత్ టైటాన్స్‌లో శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్, మొహమ్మద్ షమీ, రషీద్ ఖాన్, డేవిడ్ మిల్లర్, స్పెనసర్ జాన్సన్, ముంబై ఇండియన్స్ టీమ్‌లో హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్, జస్ప్రిత్ బుమ్రా, తిలక్ వర్మ, టిమ్ డేవిడ్, గెరాల్డ్ కోయెట్జీ రిటైన్ చేసుకునే జాబితాలో ఉన్నారు.




# క్వార్టర్ ఫైనల్లో దూసుకొచ్చిన లక్ష్యసేన్

### బ్యాడ్మింటన్‌లో ఎదురుదెబ్బ

### ఒలింపిక్స్ నుండి బాక్సర్ నిఖత్ ఔట్

### భారత్ హాకీ జైత్రయాత్రకు బ్రేక్

### ఆర్చరీలో తరుణ్ దీప్‌కు చుక్కెదురు

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో షూటింగ్‌లో కాంస్య పతకం భారత్ ఖాతాలో జమ కాగా, పురుషుల సింగిల్స్ బ్యాడ్మింటన్‌లో భారత్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరింది. అయితే గురువారం జరిగి ఈ పరిణామాల నేపథ్యంలో భారత్‌కు చెందిన పలువురు అథ్లెట్లు మాత్రం తీవ్ర నిరాశ పరిచారు. పతకాలపై ఆశలు పెట్టుకున్న అథ్లెట్లు వాటి వేట నుండి నిష్క్రమించగా, మరి కొందరు ప్రత్యర్థి చేతిలో ఓటమిపాయ్యారు. పురుషుల సింగిల్స్ బ్యాడ్మింన్‌లో భారత్‌కు చెందిన లక్ష్యసేన్ దూకుడును ప్రదర్శిస్తూ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరాడు. గురువారం పారిస్‌లో జరిగిన రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లో లక్ష్యసేన్ భారత్‌కే చెందిన హెచ్‌ఎస్ ప్రణయ్‌పై వరుస సెట్లలో 21-12చ 21-6తో విజయం సాధించాడు. ఈ మ్యాచ్‌లో లక్ష్యసేన్ ప్రణయ్‌పై పూర్తి ఆధిపత్యం చెలాయించాడు.

బ్యాడ్మింటన్‌లో ఊహించని ఓటమి

ఒలింపిక్స్‌లో పతకం ఖాయమనుకున్న విభాగంలో భారత్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి క్వార్టర్ ఫైనల్‌లో ఓడిపోయింది. ప్రపంచ మూడో ర్యాంక్ ద్వయం ఆరోన్ చియా-సో వుయ్ యిక్‌తో గురువారం నాటి మ్యాచ్‌లో విఫలమై ప్యారిస్ టోర్నీ నుండి వైదొలగారు. ఆద్యాంతం ఆసక్తి రేపిన మ్యాచ్‌లో మలేషియా జోడీ చేతిలో 21-13, 14-21చ, 16-21తో ఓడి ఇంటిబాటపట్టారు.

**పతక వేట నుండి నిఖత్ నిష్క్రమణ**

పారిస్ ఒలింపిక్స్‌లో పాతకా వేట నుండి భారత్ బాక్సర్ నిచత్ జరీన్ నిష్క్రమించింది. 50 కేజీల విభాగంలో పోటీపడ్డ నిచత్ ఆసియా స్వర్ణ పతక విజేత, చైనాకు చెందిన వూ యూ చేతిలో 5-0 తేడాతో ఓటమిపాలైంది. ప్రీ క్వార్టర్స్‌లో 5-0 తేడాతో నిచత్ బాక్సింగ్ బౌట్‌ను కోల్పోయింది. పారిస్ ఒలింపిక్స్‌లో అన్‌సీడెడ్‌గా నిచత్ పోటీలో దిగింది. తన రేంజ్‌ను అందుకోవడంలో ఆమె ఇబ్బంది పడింది. నిచత్ పంచ్‌లు వెలవెలబోయాయి. 52 కిలోల ఫ్లయ్‌వెయిట్‌లోనూ ప్రపంచ ఛాంపియన్ అయిన చైనా క్రీడాకారిణి బౌట్ మొత్తం ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. మెగా గేమ్స్‌లో మెడల్ సాధిస్తుందని భారత్ ఆశించినా, నిచత్ రెండో రౌండ్‌లోనే బలమైన ప్రత్యర్థిని ఎదుర్కోవాల్సి వచ్చింది. తొలి రౌండ్‌లో జర్మనీ బాక్సర్ మాక్సీ కరీనా కోయిజర్‌పై నిచత్ గెలుపొందింది.

**బెల్జియం చేతిలో భారత్ హాకీ టీమ్ ఓటమి**

పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ పురుషుల హాకీ జట్టు బెల్జియం నుండి చుక్కెదురైంది, పతకాల వేటలో జైత్రయాత్ర కొనసాగిస్తూ వస్తున్న హాకీ టీమ్‌కు బ్రేక్ పడింది. బెల్జియంతో హోరాహోరీగా సాగిన గురువారం నాటి మ్యాచ్‌లో హర్మన్ ప్రీత్ సింగ్ సేన ఓటమి పాలైంది. దీతో పూల్ బిలో భారత్ రెండో స్థానానికి పడిపోగా, తాజా విజయంతో బెల్జియం టాప్‌లోకి దూసుకెళ్లింది. ఈ ఆటలో టోక్యో గోల్డ్ మెడలిస్ట్ బెల్జియంకు గట్టిపోనిచ్చింది. భారత్ తరపున అభిషేక్ గోల్ 18వ నిముషంలో మెరవగా, బెల్యిం ప్లేయర్లలో తిబియా స్టాక్‌బ్రోక్‌స 33వ నిముషంలో, జాన్-జాన్ డొమెన్ 44వ నిముషలంలో చెరో గోల్ సాధించారు. ఫలితంగా 1-2తో భారత్ జట్టు బెల్జియం చేతిలో ఓటమి పాలైంది. ఇక బెల్జియం కూడా ఇప్పటికే క్వార్టర్ ఫైనల్స్‌కు చేరింది. తదుపరి మ్యాచ్‌లో భారత్ ఆస్ట్రేలియాతో తలపడనుంది. కాగా భారత్ పురుషుల హాకీ జట్టు ఇప్పటికే క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్న విషయం తెలిసిందే. అయితే బలాబలాలను పరీక్షించుకునే క్రమంలో గ్రూప్ దశలో నాలుగో మ్యాచ్‌లో భాగంగా వరల్డ్ నెంబర్ వన్ బెల్జియంతో తలపడింది నాకౌట్ దశకు ముందు ధీటైన ప్రత్యర్థిని ఎదుర్కొన్న భారత్ గెలుపొంది ఉంటే ఆత్మ విశ్వాసం ఇనుమడించి ఉండేది.

**ఆర్చర్ తరుణ్‌దీప్ పరాజయం**

పారిస్ ఒలింపిక్స్‌లో ఎన్నో ఆశలు పెట్టుకున్న ఆర్చరీలో భారత్‌కు మరోసారి నిరాశే మిగిలింది. ప్రముఖ విలుకాడు తరుణ్‌దీప్ రాయ్ వ్యక్తిగత విభాగంలోనూ ముందంజ వేయలేకపోయాడు. ఉత్కంఠ భరితంగా సాగిన 64వ రౌండ్‌లో బ్రిటన్‌కు చెందిన టామ్ హాల్ చేతిలో రాయ్ అనూహ్యంగా ఓటమి పాలయ్యాడు. తొలి సెట్‌ను 27-27తో టై చేసిన భారత్ ఆర్చర్ రెండో సెట్ కోల్పోయాడు. అనంతరం మూడో సెట్‌లో పుంజుకుని 28-25తో హాల్‌కు షాక్ ఇచ్చాడు. అయితే నిర్ణయాత్మక నాలుగో సెట్‌లో బ్రిటన్ ఆర్చర్ అసమాన ప్రతిభను కనపరిచి అత్యధిక పాయింట్లు గెలిచాడు. దాంతో హాల్ 6-4తో తరుణ్‌దీపన రాయ్‌పై గెలుపొందాడు.



# మూడో పతకం

### కాంస్యం ముద్దాడిన భారత్ షూటర్ స్వప్నిల్

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్-2024లో భారత్ ఖాతాలో మరో పతకం జమ చేరింది. దీంతో ఇప్పటి వరకూ భారత్‌కు పతకాల సంఖ్య 3కు చేరింది. గురువారం పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఈవెంట్‌లో యంగ షూటర్ స్వప్నిల్ కుసాలే సత్తా చాటి విజయం సాధించాడు. ఫైనల్‌లో 451.4 పాయింట్లతో మూడో స్థానంలో నిలచి కాంస్యాన్ని కైవసం చేసుకున్నాడు. ఆట మొదట్లో స్వప్పినల్ కాస్త నెమ్మదించినప్పటికీ, తర్వాత పుంజుకుంటున్నాడు. ఒక దశలో టాప్-2లోకి దూసుకెళ్లాడు. ఇక చివర్లో ప్రత్యర్థుల నుండి పోటీ ఎదురవడం వల్ల స్విప్నిల్ మూడో స్థానంలో దక్కించుకున్నాడు. స్వప్నిల్ కంటే ముందు 463.6 పాయింట్లతో చైనాకు చెందిన లీ యుకున్ స్వర్ణ పతకం దక్కించుకోగా, 461.3 పాయింట్లతో ఉక్రెయిన్‌కు చెందిన కులిశ్ రజతం సొంతం చేసుకున్నాడు. కాగా, 50 మీటర్ల 3 పొజిషన్స్ ఈవెంట్‌లో భారత్ పతకం నెగ్గడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ?ఇక ప్రస్తుత ఒలింపిక్స్‌లో ఇప్పటి వరకూ భారత్ సాధించిన మూడు పతకాలు కూడా షూటింగ్‌లో వచ్చినవి కావడం విశేషం. స్విప్పినల్ కంటే ముందు మనూ బాకర్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్స్ సింగిల్స్‌లో ఒక కాంస్య పతకం, మనూ బాకర్-సరబ్‌జోత్ సింగ్ జోడీగా 10 మీటర్ల రైఫిల్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో మరో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు.

# వాణిజ్యం

# స్వల్పంగా పెరిగిన వాణిజ్య సిలిండర్ ధర..

### ఎటిఎఫ్ రేటు 2శాతం పెంపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** ప్రభుత్వరంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు వాణిజ్య సిలిండర్ ధరను పెంచాయి. 19 కిలోల సిలిండర్‌పై రూ.6.5-రూ.8కు పెంచి రూ.1,652.50 చేశాయి. నాలుగు నెలల వరుస తగ్గింపు తర్వాత ఈ నిర్ణయం వెలువడడం విశేషం. చివరిసారిగా జులైలో సిలిండర్‌పై కంపెనీలు రూ.30 తగ్గించాయి. మొత్తంగా నాలుగు దఫాల్లో రూ.148 తగ్గింది. తాజా పెంపు తర్వాత 19 కిలోల వాణిజ్య వంటగ్యాస్ సిలిండర్ ధర ముంబైలో రూ.1,605, కోల్‌కతా రూ.1,764.50, చెన్నై రూ.1,817, హైదరాబాద్ రూ.1,872.50, అమరావతిలో రూ.1,841గా ఉంది. గృహావసరాలకు వినియోగించే సిలిండర్ ధరలో మాత్రం ఎలాంటి మార్పు లేదు. ఢిల్లీలో 14.2 కిలోల సిలిండర్ ధర రూ.803 వద్ద కొనసాగుతోంది. మరోవైపు పెట్రోల్, డీజిల్ ధరలు కూడా యధావిధిగా కొనసాగుతున్నాయి. ఢిల్లీలోలీటర్ పెట్రోల్ ధర రూ.94.72, డీజిల్ ధర రూ.87.62గా ఉంది. విమాన ఇంధన ధరలను (ఎటిఎఫ్) ధరలను ఆయిల్ కంపెనీలు రెండు శాతం పెంచాయి. ఢిల్లీలో ఒక్కో కిలోలీటర్ ధరను రూ.1,827.34 పెంచి రూ.97,975.72 చేశాయి. ఎటిఎఫ్ ధరలను పెంచడం ఇది వరుసగా రెండో నెల. క్రితం నెల కిలో లీటర్‌పై రూ.1,179.37కు పెరిగింది. జూన్‌లో 6.5శాతం తగ్గించడం విశేషం. ముంబైలో ప్రస్తుతం కిలోలీటర్ ఎటిఎఫ్ ధర రూ.91,650.34గా ఉంది. స్థానిక పన్నుల ఆధారంగా ఈ ధరలు రాష్ట్రాల వారీగా మారుతూ ఉంటాయి. దేశీయంగా ఉత్పత్తి చేసే చమురుపై విధించే అదాటు లాభాల పన్నును కేంద్ర ప్రభుత్వం టన్నుపై రూ.7వేల నుంచి రూ.4,600కు తగ్గించింది. డీజిల్, ఎటిఎఫ్ ఎగుమతులపై మాత్రం సున్నా పన్నును కొనసాగించింది.



# క్రెడిట్ కార్డ్ నుంచి చెప్పుల వరకు ఛార్జీల మోత




**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** కొత్త నెల, కొన్ని కొత్త నియ మాలు ఇది మీ జీవితాన్ని మార్చడమే కాకుండా ప్రతి నెల మీపై భారం పెరగడం, తగ్గ డం జరుగుతుంటుంది. బదులుగా ఇది మీ ఇంటి బడ్జెట్‌ను కూడా ప్రభావితం చేస్తుంది. ఒకవైపు నియమాల ను మార్చడం మీ పనిపై కొంత ప్రభావం చూపుతుంది. అయితే షూస్, స్లిప్పర్స్ కోసం కొత్త ప్రమాణాలు ఆగస్టు 1, 2024 నుంచి దేశంలో అమలు చేయబడుతున్నాయి. కొత్త ప్రమాణాలను బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) సిద్ధం చేసింది. ఇది ఇప్పుడు బూట్లు, చెప్పుల తయారీ నుంచి రిటైల్ అమ్మకాల వరకు ప్రతిదానిపై ప్రభావం చూపుతుంది. అదే సమ యంలో వాటిని తయారు చేయడా నికి ఉపయోగించే ముడి పదార్థాల నుంచి వాటి నాణ్యత వరకు ప్రమాణాల ను సెట్ చేయడం కూడా వాటి ధరలను ప్రభావితం చేస్తుంది. అందు వల్ల మీ బూట్లు, చెప్పులు ఖరీదైనవిగా మారనున్నాయి. అయితే ప్రభుత్వం పాతస్టాక్‌ను క్లియర్‌చేయమని కోరిం ది. ఆగస్టు ప్రారంభంలో మీరు పెద్దబ్రాండ్‌లపై విక్రయ ఆఫర్‌లను పొందవచ్చు. కొత్త నిబంధనల తర్వాత, దేశంలో మంచి నాణ్యమైన బూట్లు, చెప్పులు అందు బాటులోకి వస్తాయని భావిస్తున్నారు. ఈ కొత్త ప్రమా ణాలు చిన్న తయారీదారులకు వర్తించవు. దేశంలోని అతిపెద్ద ప్రైవేట్‌బ్యాంకు అయిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు కూడా ఆగస్టు 1 నుంచి అనేక నిబంధనలలో మార్పు లను ప్రకటించింది. ఈ నియమాలు క్రెడిట్ కార్డులకు సంబంధించినవి. ఇప్పుడు మీరు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు క్రెడిట్ కార్డు ద్వారా ఇంధనంపై రూ.15వేల కంటేఎక్కువ ఖర్చు చేస్తే, మీరు ఇప్పటికీ 1శాతం చెల్లించాలి. అంతకంటే తక్కువ చెల్లింపులకు ఛార్జీ విధించరు. ఇది మాత్రమే కాదు, మీరు నెలకు రూ.50వేల కంటే ఎక్కువ విలు వైన ఫోన్, విద్యుత్, ఇంటర్నెట్ వంటి యుటిలిటీ బిల్లులను చెల్లిస్తే ఒకశాతం అదనపుఛార్జీని చెల్లించాలి. ఈ చెల్లింపులన్నింటికీ ఒక్కో లావాదేవీకి రూ.3వేలు పరిమితి విధింపుఉంది. గూగుల్‌మ్యాప్ వినియోగిం చే వారికి దాని ఛార్జీలను తగ్గించిందిగూగుల్. అంతే ఇది అందరికి కాదని గుర్తించుకోండి. ఇందులో ఉబెర్, ర్యాపిడో వంటి రైడ్‌సేవలు, అలాగే బ్లింకిట్, స్విగ్గీ వంటి డెలివరీ సేవలు ఉంటాయి. గూగుల్ మ్యాప్‌ను వినియోగించే ఇలాంటి సంస్థలకు ఛార్జీలు తగ్గనున్నాయి. గూగుల్ మ్యాప్స్ భారతదేశంలో తన ఛార్జీలను 70శాతం తగ్గిస్తున్నట్లు ప్రకటించిం ది. నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్త మార్గదర్శకాల ప్రకారం, అన్ని ఫాస్టాగ్‌లు తమ కెవైసిని అప్‌డేట్ చేయడం తప్పనిసరి.

# 25వేల మార్క్‌కు చేరిన నిఫ్టీ

**ముంబై, ఆగస్టు 1:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సరికొత్త గరిష్టాల వద్ద ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మన సూచీలూ రాణించాయి. ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ షేర్లు సూచీలను ముందుకు నడిపించాయి. దీంతో ఇంట్రాడేలో సెన్సెక్స్ 82,129 పాయింట్ల వద్ద, నిఫ్టీ 25,078 వద్ద జీవన కాల గరిష్టాలకు చేరాయి. గరిష్టాల వద్ద అమ్మకాలతో సెన్సెక్స్ 82వేల దిగువకు చేరగా, నిఫ్టీ మాత్రం తొలిసారి 25వేల ఎగువన ముగియడం విశేషం. సెప్టెంబర్‌లో వడ్డీరేట్లు తగ్గింపు ఉంటుందని అమెరికా ఫెడ్ చీఫ్ జెరోమ్ పావెల్ చేసిన వ్యాఖ్యలు ప్రపంచ మార్కెట్లలో జోష్‌కు కారణమయ్యాయి. చివరికి సెన్సెక్స్ 126 పాయింట్లు పెరిగి 81,867 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 59.75 పాయింట్లు పుంజుకొని 25,010 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.89గా ఉంది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, నెస్లే ఇండియా, అదానీ పోర్ట్స్, మారుతి సుజుకి, రిలయన్స్ ఇండస్ట్రీస్, భారతీఎయిర్‌టెల్, జెఎస్ డబ్ల్యూ స్టీల్, అల్ట్రాటెడ్ సిమెంట్, యాక్సెస్ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, టైటాన్ కంపెనీ, టిసిఎస్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, స్టేట్ బ్యాంకు ఆఫ్‌ఇండియా,టాటామోటార్స్, హెచ్‌సిఎల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఐటిసి, సన్‌ఫార్మా, బజాజ్ ఫిన్ సర్వ్, బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, కోటాక్ మహీంద్రాబ్యాంకు, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, ఎల్‌అండ్‌టి, ఎస్‌బిఐఎస్, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టపోయాయి. భారతీయ మార్కెట్లు ఆగస్టు నెలలో 25,000 మానసిక అవరోధం కంటే బలమైన నోట్‌తో ప్రారంభమయ్యాయి. సెక్టార్లలో ఎనర్జీ టాప్ గెయినర్‌గా ఉండగా, మీడియా, రియాల్టీ అత్యధికంగా సరిదిద్దబడ్డాయి. మిడ్, స్మాల్‌క్యాప్‌లు వరుసగా 0.85శాతం, 0.98శాతం చొప్పున లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 80.68 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బంగారం ధర మరింత పెరిగి ఔన్సు 2,479 డాలర్ల స్థాయికి చేరింది.




# 'సిఎడ్జ్ టెక్నాలజీస్‌కు ఎన్పీసిఐ షాక్..

**ముంబై, ఆగస్టు 1:** సి ఎడ్జ్ టెక్నాలజీస్ అందించే అన్ని రకాల రిటైల్ చెల్లింపు సేవలను కంపెనీ రన్స్ వేర్ దాడికి గురైందని ఆరోపణలు వచ్చాయి. దీంతో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) చర్యలు తీసుకుంది. ఎన్పీసిఐ సేవలను డిస్‌కనెక్ట్ చేసింది. ముంబైకి చెందిన టెక్నాలజీ కంపెనీ ప్రధానంగా ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, సహకార బ్యాంకులకు చెల్లింపు సేవలను అందిస్తుంది. సి ఎడ్జ్ అనేది సాఫ్ట్‌వేర్ మేజర్ టిసిఎస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మధ్య జాయింట్ వెంచర్‌గా ఉంది. ఈ విషయానికి సంబంధించి ఎన్పీసిఐ ట్వీట్ చేసింది. చెల్లింపు పర్యావరణ వ్యవస్థపై పెద్ద ప్రభావాన్ని నివారిం చడానికి ఎన్‌పిసిఐ ద్వారా నిర్వహించబడే రిటైల్ చెల్లింపు వ్యవస్థలను యాక్సెస్ చేయకుండా సి ఎడ్జ్ టెక్నాలజీలను ఎన్‌పిసిఐ తాత్కాలికంగా వేరు చేసింది అని పేర్కొంది. ఈ చర్య కారణంగా సిఎడ్జ్ టెక్నాలజీస్ ద్వారా ఆధారితమైన అన్ని బ్యాంకుల కస్టమర్‌లు యుపిఐ, ఐఎంపిఎస్, ఎన్పీసిఐ అందించిన రిటైల్ చెల్లింపు సేవలను యాక్సెస్ చేయలేరు. 'మొత్తం వాల్యూమ్ ప్రభావం పరంగా ఇది ఒకశాతం కంటే తక్కువగా ఉంటుంది. అయితే పెద్ద బ్యాంకింగ్ పర్యావరణ వ్యవస్థ సురక్షితంగా ఉందని నిర్ధారించడానికి ఎన్‌పిసిఐ దాని వ్యవస్థలను వేరుచేయవలసి వచ్చింది' అని తెలిసిన సీనియర్ బ్యాంకర్ చెప్పారు. పునరుద్ధరణ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14